**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆరోగ్యపరిస్థితి కుదటపడుతుంది.ఆయనను విజయవాడ నగర శివారుల్లోని మణిపాల్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసే దిశలో వైద్యాధికారులు ఆలోచన చేస్తున్నారు.మంగళవారం ఆయన ఆరోగ్యపరిస్థితిపై సీఎం జగన్ ఆరా తీసారు.వైద్యాధికారులు ఆయనకు రోబిటిక్ అసిస్టెడ్ అపెండోసిటోమీని నిర్వహించామని సీఎం జగన్‌కు వివరించారు.ఈ శస్త్ర చికిత్స విజయవంతమైందని, క్రమంగా కొలుకుంటున్నారని ,ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు స్పష్టం చేసారు.ఇక సోమవారం ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉదర భాగంలో తీవ్ర నొప్పితో ఇబ్బంది పడ్డారు. వైద్యులు నివాసగృహం రాజ్‌భవన్‌కు స్వయంగా వచ్చి వైద్యంరీక్షలు నిర్వహించారు.ఆయనను ఆస్పత్రిలో చేరాలని సూచించి మణిపాల్ ఆస్పత్రికి తరలించారు.అక్కడ ఆయన అపెండిసైటిస్ బాధపడుతున్నట్లు గుర్తించారు.వెంటనే రోబిటిక్ అసిస్టెడ్ అపెండోసి టోమీని నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలక డగా ఉన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటిక ప్పుడు మణిపాల్ ఆస్పత్రి హెల్త్ బులిటిన్‌లు విడుదల చేస్తోంది. ఆయనను ఈ సాయంత్రంగాని,బుధవారం గాని ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. రాజ్‌భవన్‌లో శస్త్రచికిత్స అనంతర వైద్యసేవలను అందిస్తారు. ఇందుకు ప్రత్యేక వైద్యనిపుణులను ఏర్పాటు చేస్తారు.ఇక కర్నూలు,నంద్యాల తదితర ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని నేటి మధ్యాహ్నం తరువాత తిరిగి వచ్చిన సీఎం జగన్‌నేరుగా మణిపాల్ ఆస్పత్రికి వెళ్ళి,అక్కడ చికిత్స పొందుతున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను పరామర్శిం చారు.ఆయన ఆరోగ్యపరిస్థితిని వైద్యులను అడిగితెలుసుకున్నారు. ఆయనకు మెరుగైన చికిత్సను అందించాలని కోరారు.

# ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు

## తిరుమలేశుని సేవలో ముఖ్యమంత్రి జగన్



శ్రీవారి ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరిస్తున్న సిఎం జగన్

**తిరుమల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్తప్రతినిధి:** నాలుగేళ్ళలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి జరిగిందని, ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలుచేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా వుండాలని దేవుడ్ని వేడుకున్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి మొదలైన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో రెండవరోజు మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆలయ మహా ద్వారం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ ఆయనకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి,ఆలయ అర్చకులు వేదమంత్రాలు, మంగళవాయిద్యాలతో ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న ముఖ్యమంత్రి తొలుత ధ్వజ స్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేషవస్త్రం బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు నారాయణస్వామి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, ఎమ్మెల్యేలు కిలివేటి సంజీవయ్య, బియ్యపు మధుసూదనరెడ్డి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్ పాల్గొన్నారు.

**భక్తితో స్వామికి పట్టువస్త్రాలు:** తొమ్మిదిరోజుల పాటు జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభంరోజు సోమవారం రాత్రి ముఖ్యమంత్రి హోదాలో ఐదవసారి వెంకన్నకు పట్టు వస్త్రాలు భక్తితో సమర్పించారు. అంతకుముందు ఆయన బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దకుచేరుకుని తలపై పట్టువస్త్రాలు పెట్టుకుని ఆలయంలోనికి తీసుకెళ్ళారు.22వతేదీ జరిగే గరుడసేవరోజు మలయప్పస్వామికి ఈ పట్టువస్త్రాలు ధరింపజేస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామివారికి వరుసగా ఐదవసారి పట్టువస్త్రాలు సమర్పించడం అదృష్టంగా సిఎం విశ్వాసం వ్యక్తం చేశారు. పట్టు వస్త్రాలు సమర్పణలో సిఎంతో బాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు ,పోలీసుడిఐజి రాజశేఖరబాబు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.సాంప్రదాయదుస్తులు ధరించి ఆద్యంతం ముఖ్యమంత్రి స్వామివారి ఆలయంలో భక్తిభావంతో గడిపారు.

# ఆచారాలు, సంప్రదాయాలను అపహాస్యం చేస్తున్న సిఎం

## మహాద్వార దర్శన నిబంధనలకు తిలోదకాలు

## టిటిడి జెఇఒ భక్తులకు వివరణ ఇవ్వాల్సిందే

## మీడియా సమావేశంలో టిడిపి నేతలు అశోక్‌బాబు, బుచ్చిరామ్ ప్రసాద్ నిలదీత



**అమరావతి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం స్థానంలో ఉండి చేయకూడని పనులు చేయటం, అనాదిగా వస్తున్న ఆచారాలు, సాంప్రదాయాలను అపహాస్యం చేయటం జగన్‌రెడ్డికే చెల్లిందని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు ధ్వజమెత్తారు.. తిరుమల బ్రహ్మోత్సవాలు ఎపుడు జరిగినా ఆయన సంప్రదాయాలకు అనుగుణంగా నడుచుకోలేదని, సతీసమేతంగా స్వామివారికి ఏనాడూ పట్టు వస్త్రాలు సమర్పించలేదని,క్రైస్తవ మతాన్ని అనుసరించే కుటుంబంలో ఒకరైన జగన్‌రెడ్డికేవలం ఓట్ల కోసమే గతంలో తాను హిందువునని నమ్మించే యత్నంచేశారని అన్నారు. సోమవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.తిరుమల ఆలయంలో సిఎం తనతోపాటు మహాద్వార దర్శనానికి ఎవరినీ తీసుకెళ్ళాలనే నిబంధనను కూడ సిఎం విస్మరించారన్నారు. సిఎంతోపాటు అధికార పార్టీ ఎమ్మెల్యే కొడాలి నాని మహాద్వారం నుంచి స్వామివారి దర్శనానికి వెళ్లటం, దాన్ని టిటిడి అధికారులు నిరోధించకపోవటం ముమ్మాటికీ శాస్త్ర నిబంధనలకు విరుద్ధమే అవుతుందన్నారు. మహాద్వారం నుంచి స్వామివారం దర్శనానికి వెళ్లిన కొడాలి నానిని చూశాక, మంత్రులు అధికార పార్టీ ఎమ్మెల్యేలు కిందిస్థాయి నేతలు భవిష్యత్‌లో అదే పద్ధతి అనుసరించరని టిటిడి చెప్పగలదా అని ప్రశ్నించారు.. సిఎం బాటలోనే కొడాలి నాని టిటిడి సాంప్రదాయాలను తుంగలో తొకనకటాన్ని ఎవరూ హర్షించరని అని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అయినంత మాత్రాన సెక్యూరిటీ అధికారి కొడాలి నానిని మహాద్వార దర్శనానికిఎలా అనుమతిస్తారో టిటిడిఅధికారులు సమాధానం చెప్పాలన్నారు. జరిగిన ఘటనలపై టిటిడి, ప్రభుత్వం, దేవాదాయ శాఖ మంత్రి స్పందించాల్సిందే అని అన్నారు.

**అక్షితలను చేతులతో దులిపేసి నేలపాలు చేసిన సిఎంను ఏమనాలి?: బుచ్చిరామ్‌ప్రసాద్:** సిఎం అయ్యాక దాదాపు 13 సార్లు వెంకటేశ్వరుని దర్శనానికి వెళ్లిన జగన్‌రెడ్డి ఏనాడూ సతీసమేంగా వెళ్లలేదన్నారు. దానివెనుకనున్న కారణం ఏంటోఆయనే చెప్పాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చిరామ్ ప్రసాద్ అన్నారు. జగన్‌రెడ్డికి హిందూమతంపై, టిటిడిపై ఏమాత్రం నమ్మకం, విశ్వాసం లేవని అనటానికి ఆయన చర్యలే నిదర్శనమని అన్నారు. తాజాగా జగన్ స్వామి దర్శనానికి వెళ్లిన సమయంలోస్వామి సన్నిధానంలో ఏ హిందువూ ప్రవర్తించనంత విధంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. స్వామి దర్శన సమయంలోఅర్చకులుభక్తులను ఆశీర్వదిస్తూ తలపై వేసేఅక్షితలు పరమ పవిత్రమని, అక్షింతలు అంటే క్షతము లేనవని అర్థమన్నారు. ఎంతో పవిత్రంగా భావించే అక్షింతలను తన తలపై నుంచి జగన్‌రెడ్డి స్వామివారి సన్నిధానంలోనే చేతులతోదులుపుకోవటం వాటిని నేలపాలు చేయటాన్ని ఏమనాలి అని అన్నారు. జగన్ చేసింది తప్పుకాదు మహాపరాధం,క్షమించ రాని అతిపెద్ద తప్పిందం అని అన్నారు. హిందూమతంపై , ఆచా రాలు, సంప్రదాయాలపై తనలో నమ్మకం లేనపుడు జగన్‌రెడ్డి ఎందుకు తిరుమల వెళ్తున్నారని ప్రశ్నించారు. తిరుమల క్షేత్ర పవి త్రత, టిటిడి పనితీరుపై తాము ఎన్నిసార్లు ప్రభుత్వంతో మొరపెట్టుకున్నా జగన్‌రెడ్డిలో చలనం ఉండటం లేదని అన్నారు.

# తిరుమలలో ఎమ్మెల్యే నాని టిటిడి నిబంధనలు

## యధేచ్ఛగా మహాద్వారంలో ఆలయంలోనికి ప్రవేశం

**తిరుమల,సెప్టెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రెండవరోజు ఉదయం తిరుమల పర్యటనలో భాగంగా ఉదయం దేవదేవుని దర్శనానికి ఆలయం వద్దకు వచ్చారు. ఆయనతో బాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా స్వామివారి దర్శనానికి రాగా ముఖ్యమంత్రి మాత్రం మహాద్వారం ప్రవేశం ఉంది.

ఇదే సమయంలో కొడాలినాని కూడా సిఎంతో బాటు మహద్వారం ప్రవేశం చేశారు. ఈ ఘటనను అటు టిటిడి ఇటు భక్తులు తప్పుపడుతున్నారు.కాగా రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, గవర్నర్ వంటి రాజ్యాంగహోదా ఉన్న ప్రముఖులు తప్ప మంత్రులు, ఎమ్మె ల్యేలు ఎవరైనా వైకుంఠం-1 క్యూకాంప్లెక్స్ మార్గంలోనే ఆలయం లోనికి చేరుకోవాల్సి ఉంటుంది.

# అక్టోబర్ రెండవ వారంలో దేశవ్యాప్తంగా టిటిడి క్యాలెండర్లు,



**తిరుమల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** హిందూ భక్తులు ఎంతో విశ్వాసంతో నమ్మికొలిచే వేంకటేశ్వరస్వామి ప్రతిమలతో రంగురంగుల పేజీలతో ముద్రించిన 2024 సంవత్సరానికి సంబంధించి 12 పేజీలు క్యాలండర్లు, డైరీలను బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరిం చారు. ప్రతి ఏడాది టిటిడి రానున్న నూతన సంవత్సరం క్యాలండర్లు. డైరీలను ముద్రించి బ్రహ్మోత్సవాల ఆరంభంరోజే ఆవిష్కరిస్తారు. ఈ ఏడాది సోమవారం రాత్రి తిరు మలేశుని బ్రహ్మోత్సవాలలో భాగంగా తొలిరోజు సోమ వారం రాత్రి పట్టువస్త్రాలు సమర్పించిన జగన్ అనంతరం 2024 నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలను ఆవిష్కరించడం ఆన వాయితీ. ఈ నేపథ్యంలో సిఎం చేతుల మీదుగా టిటిడి అధికారులు 2024 సంవత్సరం కాల్యండర్లు, డైరీలను ఆవిష్కరింపజేశారు. 12పేజీల పెద్ద క్యాలండర్ (13.50లక్షలు ముద్రణ), పెద్ద డైరీ(8.25లక్షలు), చిన్నడైరీ -1.50లక్షలు, టేబుల్‌టాప్ క్యాలండర్ -1.25 లక్షలు, శ్రీవారి పెద్దక్యాలండర్ 3.50లక్షలు, పద్మావతి వేంకటేశ్వర స్వామివారిపెద్ద క్యాలెండర్ 10వేలు,శ్రీవారు పద్మావతి అమ్మవారి క్యాలండర్‌లు లక్షలు వున్నాయి. సిఎం జగన్ ఆవిష్కరించిన తరువాత 22వతేదీ నుండి తిరుమల, తిరుపతిలోని అన్ని టిటిడి పుస్తకవిక్రయశాలలో ఉన్నాయి.ఇంకా దేశవ్యాప్తంగా అక్టోబర్ రెం డవ వారంనుండి భక్తులకు అందు బాటులో ఉంచనుంది

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు



# చిన్నశేషునిపై శ్రీనివాసుడు చిద్విలాసం

**తిరుమల,సెప్టెంబర్19 ప్రభాతవార్తప్రతినిధి:**ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడుగా కలియుగంలో వేంకటేశ్వర స్వామిగా ఆవిర్భవించి ఏటా తొమ్మిదిరోజులు సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరిపించుకోవడం పరిపాటిగా వస్తోంది. తిరుమలలో కన్నులపండువగా ఆరంభమైన శ్రీనివాసుడి వార్షిక బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు మంగళవారం ఉదయంమలయప్పస్వామి ద్వారక కృష్ణుడు అలంకారంలో భక్తుల నుంచి కర్పూర హారతులందుకున్నాడు. కుడిచేతిలో పిల్లనగ్రోవి,తలపై నెమలిఫించం ధరించి భక్తులకు దర్శనమిచ్చాడు. ఉదయం 8గంటలకు వాహనమండపంవద్ద ఐదుతలల చిన్నశేషవాహనంపై వేంచేపుచేసిన మలయప్ప మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించాడు.వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన కళా బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. శేషవాహనాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్ఫలితాలు తొలగి భక్తులకు కుండలినీయోగ సిద్ధించి సుఖశాంతులతో ఆనందజీవులవుతారని విశ్వాసం. ఈవాహనసేవలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణా కర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి,వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులువేణుగోపాలదీక్షితులు,సివిఎస్ఒ నరసింహకిశోర్ పాల్గొన్నారు.



# మలయప్పఉత్సవర్లకు చందనం, పిస్తా మాలలతో తొలి స్నపనం

**తిరుమల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరునికి మొదలైన వార్షిక బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు మంగళవారం మధ్యాహ్నం రంగనాయకుల మండపంలో ఆలయ అర్చకులు తొలి స్నపన తిరుమంజనం జరిపించారు. వేదమంత్రాల నడుమ...పాలు,పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరిజలంతో కలగలిపిన సుగంధద్రవ్యాలతో స్నపనం నిర్వహించారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాల ఆరంభంలోనే తోలుత స్వామివారిని స్పృశించే అవకాశం చందనం, పిస్తా, ఏలకుల మాలలకు దక్కింది. ఏలకులు, వట్టి వేరు, పసుపు కొమ్ములు, రోజ్ పెటల్స్, తులసి దండలు స్వామి అమ్మ వార్లకు అలంకరించారు. రంగు రంగుల ఆర్కిడ్ పూలు, తామర పూలతో వేదికను సుందరంగా తీర్చి దిద్దారు. టిటిడి వేదపారాయణ దారులు పారాయణం చేస్తుండగా ఆలయ అర్చకులు స్నపన తిరు మంజనం జరిపించారు. పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంప తులు, జెఇఒ సదా భార్గవి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణు గోపాల దీక్షితులు పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ

నిట్ నెం.25/DB/EE/R&B/SKL/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 16.09.2023

రహదారులు మరియు భవనముల శాఖ, శ్రీకాకుళం డివిజన్ కార్యాలయం పరిధిలో గల శ్రీకాకుళం, ఉప కార్యాలయముల పరిధిలో "కలెక్టర్ ఆఫీసు పరిధిలో రోడ్డు" సుమారు రూ.3.50 లక్షల విలువ గల పనికి అర్హత గల సివిల్ కాంట్రాక్టర్ల నుండి టెండర్లు tender.apeprocurement.gov.in ద్వారా కోరడమైనది. ఫోన్: 08942-240681.

సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, డివిజన్ కార్యాలయము, శ్రీకాకుళం.

DIPR.No. 10960/CL/Advt/1/1/2022-23 తేదీ: 19.09.2023

నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ ఆఫీస్ : # 3-6-666 బర్వాలె ఛాంబర్స్, స్ట్రీట్ నం. 10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం.
Web:www.nationalfertilizers.com ఫోన్: 040-29701389.

ఆంధ్రప్రదేశ్‌లో టోకు/చిల్లర విక్రయ వ్యాపారుల నియామకం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ ప్రదేశాలలో తమ ఉత్పత్తులైన యూరియా, DAP, MOP, కాంప్లెక్స్ ఎరువులు, కంపోస్ట్, విత్తనాలు, మరియు కీటక నాశకాలు/క్రిమి సంహారక మందులు వగైరాల విక్రయం నిమిత్తం టోకు/చిల్లర విక్రయ వ్యాపారుల నియామకానికి NFL దరఖాస్తు ఫారం ఆహ్వానిస్తోంది. డీలర్ల ఖాళీల వివరాలు, ఏరియా కార్యాలయం మరియు సంప్రదించవలసిన సంబంధిత వ్యక్తుల వివరాలు NFL వెబ్‌సైట్‌లో పేర్కొనబడినవి.

హైదరాబాద్ జోనల్ కార్యాలయం వద్ద పూర్తిగా నింపిన డీలర్ దరఖాస్తు ఫారాలను అంగీకరించడానికి చివరి తేది: 18.10.2023 సా.5.00గం. వరకు.

సవరణ (ఏవైనా) NFL వెబ్‌సైట్ పైన మాత్రమే జారీ చేయబడును. NFL కు ఏ దరఖాస్తునయినా అంగీకారం/తిరస్కారం లేదా అన్ని దరఖాస్తు ఫారాలకు సంబంధించి అన్ని హక్కులు రిజర్వ్ అయివున్నవి. జోనల్ మేనేజర్

CSB Bank
Trusted Heritage Smart Future

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 26th September 2023 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 17-09-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | RAJAM | B PURNIMA | 4523609 | 4 | 312820.65 | 71 |
| 2 | RAJAM | MUPPIDI ESWARA RAO | 4499943 | 1 | 31386.81 | 7 |
| 3 | RAJAM | SANAPATI APPALA NAIDU | 7381679 | 1 | 163899.91 | 36.83 |
| 4 | SRIKAKULAM | MYLAPALLI MURALIDHAR RAO | 4438435 | 1 | 91751.23 | 21 |
| 5 | SRIKAKULAM | VAJIPARTHI VENKATARAMANA | 4565932 | 1 | 17925.53 | 4.97 |
| 6 | TEKKALI | PAILA VENKATESH | 4568273 | 4 | 565257.57 | 128.7 |
| 7 | VIZIANAGARAM | ARASADA RAJANI KUMARI | 4398284 | 2 | 299255.03 | 74 |
| 8 | VIZIANAGARAM | BUGATHA SRIKAR | 4566020 | 1 | 215373.8 | 51.1 |
| 9 | VIZIANAGARAM | KALLEPALLI RUPA DEVI | 4568655 | 1 | 181860.49 | 45.6 |
| 10 | VIZIANAGARAM | NAMMI SURAYANARAYANA MURTHY | 7355584 | 1 | 25490.45 | 6 |
| 11 | SALUR | BUJJAMMA BUDDEPU | 7428803 | 1 | 26223.44 | 5.9 |
| 12 | SALUR | DASARI SAI SURESH | 4485850 | 1 | 46713.15 | 10.6 |
| 13 | SALUR | GULIPILLI LAVANYA | 4561837 | 1 | 22339.75 | 5.5 |
| 14 | SALUR | KANDALA THANDAVA KRISHNA | 7512667 | 1 | 82155.69 | 18.6 |
| 15 | SALUR | KASINABOINA GANGARAO | 4564800 | 1 | 155292.64 | 34.8 |
| 16 | SALUR | KRISHNA KUMARI ROKHA | 4472562 | 1 | 12921.2 | 3 |
| 17 | SALUR | MANGALASETTI ESWARARAO | 4565414 | 1 | 104762.64 | 24.9 |
| 18 | SALUR | MEDISETTI RAMANA | 4486966 | 2 | 46840.88 | 10.5 |
| 19 | SALUR | MUSIDIPALLI KRISHNA | 4561704 | 1 | 101753.19 | 23.6 |
| 20 | SALUR | NATCHIREDDI APPALA NAIDU | 4569071 | 1 | 216849.5 | 48.9 |
| 21 | SALUR | PATHIVADA SANTOSHI LAKSHMI | 4565678 | 1 | 10683.69 | 2.5 |
| 22 | SALUR | PEDDADA ANIL KUMAR | 4564563 | 1 | 57244.94 | 12.8 |
| 23 | SALUR | POTTANGI VENKATESH | 4567383 | 1 | 47614.16 | 10.8 |
| 24 | SALUR | RAJANA SYAMALA | 4468702 | 1 | 23607.44 | 5.3 |
| 25 | SALUR | RAVVA MANIKANTA | 4562538 | 1 | 214766.64 | 48.1 |
| 26 | SALUR | ROUTHU KRISHNA RAO | 4350818 | 1 | 110718.63 | 29.5 |
| 27 | SALUR | SAPPA SHANKARA RAO | 4371697 | 1 | 146804.6 | 33.5 |
| 28 | SALUR | SEEDARAPU ANUSHA | 4523633 | 1 | 67273.82 | 16.5 |
| 29 | SALUR | SILLA SAI | 4564566 | 2 | 190760.83 | 43 |
| 30 | SALUR | SINGAMSETTI DAMODHAR RAO | 4529967 | 1 | 29565.44 | 6.6 |
| 31 | SALUR | VUMMIREDDI GAYATHRI | 4567784 | 1 | 51092.75 | 11.6 |
| 32 | S KOTA | CHELIBANI SANKAR VASU | 4565783 | 1 | 120968.14 | 28.2 |
| 33 | S KOTA | JANA HARANADH | 4416597 | 1 | 51863.05 | 11.8 |
| 34 | S KOTA | PALIKA SURYANARAYANA | 4567103 | 2 | 268588.33 | 63.7 |
| 35 | S KOTA | PALIKA SURYAVATHI | 4567149 | 1 | 30245.52 | 7.4 |
| 36 | S KOTA | POTNURU RAMBABU | 4489361 | 1 | 60163.73 | 14.52 |
| 37 | S KOTA | SIMMA HARESH | 4569331 | 1 | 57414.85 | 13.5 |
| 38 | S KOTA | SIRIKI CHINABABU | 4563630 | 1 | 152717.4 | 33.6 |
| 39 | KOTHAVALASA | EROTHU THARAKA GOWRI SIVAJI | 4443985 | 1 | 19863.18 | 5.2 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

SRIKAKULAM | 20 September2023

20-9Pg4F :Layout 1 1/1/02 6:19 AM Page 1



వార్త

ఒక్క శత్రువు కూడా లేనివాడికి, ఒక్క మిత్రుడు కూడా ఉండడు.

-డేవిడ్ హ్యూమ్

-ఆల్‌ఫ్రెడ్ టెనిసన్

# చరిత్రలోకి 75 యేళ్ల పార్లమెంటు

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 75ఏళ్ల ప్రస్థానంలో నడిచిన పాతపార్లమెంటు భవనం ఇపుడు తెరమరుగవుతోంది.

ఎన్నో కీలక ఘట్టాలు, కీలకమైన చర్చలు, అత్యంత ముఖ్యమైన చట్టాలను సాధించుకున్న ఈ పార్లమెంటు భవనం ఇపుడు రాజ్యాంగ సదన్‌గా మారుతోంది. సభ్యుల భావో ద్వేగాలకు, ఎన్నో చరిత్రాత్మక ఘట్టాలకు ఈభవనం వేది కగా నిలిచింది. 75 ఏళ్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో ఆనాడుఅద్భుత ఇంజనీరింగ్ నైపుణ్యంతో రూపొందిన ఈ భవనం స్థానంలోనే ఇపుడు కొత్త పార్లమెంటు భవనం వచ్చింది. పవిత్ర గణేశచతుర్థి సందర్భంగా ప్రారంభం అయిన ఈ కొత్తభవనంలో మొట్టమొదటి బిల్లుగా మహిళా బిల్లు చర్చకు వచ్చింది. అమృత్‌కాల్ సమయంలో పార్లమెంటరీ వ్యవస్థ ప్రస్థానం సమీక్షించు కోడానికే ఈ ప్రత్యేక సమావేశాలు కూడా ఏర్పాట య్యాయి. ప్రపంచంలో అత్యంత యువశక్తి ఉన్న ఆసి యాదేశాల్లో భారత్ ముందువరుసలో ఉంది. 2011 జనాభా లెక్కలప్రకారం 66శాతం జనాభా 35 ఏళ్లలోపు వారే కావడం విశేషం. లోక్‌సభలో ఈ యువతరం శాతం చూస్తే పూర్తిగా నిరాశేకలుగుతుంది. మొత్తం 545 మంది సభ్యులున్న ప్రస్తుత లోక్‌సభలో 35 ఏళ్లలోపు ఉన్నవారి సంఖ్య కేవలం 21మంది మాత్రమే. అక్షరా స్యత అంతంతమాత్రంగానే ఉన్న పేదరికం విలయ తాండవం చేస్తున్న సమయంలో ఏర్పడిన 1952 తొలి లోక్‌సభలో యువసభ్యుల సంఖ్య 82. ఆ రికార్డు ఇప్పటికీ అదే కొనసాగుతోంది. అంటే రానురాను చట్ట సభల్లో యువతకు ప్రాధాన్యం తగ్గుతున్నదన్నది అవ గతం అవుతోంది. ప్రపంచదేశాల్లోనే భారత్ యువజ నాభా ఉన్న దేశంగా ఆవిర్భవించినా చట్టసభల్లో యువత ప్రాతినిద్యం గణనీయంగా పడిపోయింది. తొలి లోక్‌సభ లో ఎంపిల సగటు వయస్సు 46.5 అయితే ప్రస్తుత లోక్‌సభలో సగటు వయసు 55 ఏళ్లు అంటే వయసు రీత్యాకూడా భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. అప్పటితో పోలిస్తే పనిదినాలు కూడా తగ్గిపోయాయి. మొట్టమొదటి లోక్‌సభలో పనిదినాలు కనీసం 100 రోజులకు తగ్గ కుండా ఉన్నాయి. 1952 నుంచి 1965 వరకూ కూడా ప్రభుత్వ ఆర్డినెన్సులు రెండంకెల సంఖ్యను దాటిపో లేదు. అయితే రెండుదశాబ్దాలుగా మాత్రం ఈ ఆర్డినెన్సు లు సంఖ్య రెట్టింపు అవుతోంది. 1980 నుంచి చూస్తే మరింతగా పెరిగాయి సంకీర్ణ ప్రభుత్వాల శకంగా మారిన 1990లలో ఈసంఖ్య మరింత పెరిగింది. 2002నుంచి 2012మధ్య కొంతమేర తగ్గినప్పటికీ ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత సభా నిర్వహణలో అంతరాయం కారణం గా ఆర్డినెన్సులు పెరిగిపోయాయి. తొలినాళ్లలో ఉభయ సభల్లో ప్రశ్నోత్తరాలకు అత్యంతప్రాధాన్యం ఉండేది. దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలు అంశాలపై సభ్యు లు ప్రభుత్వాలను నిలదీసి ప్రశ్నించేవారు. కొన్ని అంశా ల్లో ప్రభుత్వాన్ని అప్రమత్తంచేసేవారు. అటువంటిది రానురాను ప్రశ్నోతరాలు, జీరో అవర్లు కూడా తగ్గిపోతు న్నాయి. ప్రశ్నోత్తరాలపై లోక్‌సభలో వెచ్చిస్తున్న పూర్తి సమయం కూడా తగ్గుతోంది. తొలిలోక్‌సభలో 15శాతం సమయం కేటాయించింది. అంటే 551 గంటల 51నిమి షాలు కేటాయించిందన్నమాట. అదే 14వ లోక్‌సభ నాటికి ఆ సమయం కాస్తా 11.4శాతానికి పడిపోయింది. పార్లమెంటరీ చరిత్రలో డిప్యూటి స్పీకర్ లేని చరిత్ర కూడా నమోదయింది. లోక్‌సభలో స్పీకర్‌ను ఎన్నుకున్న తర్వాత డిప్యూటీ స్పీకర్‌ను కూడా ఎంపికచేసి నియమిం చడం రివాజు. అయితే ప్రస్తుత 17వ లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీగానే ఉంది. ఎవ్వరినీ ఉప సభాపతిగా ఎన్నుకోకపోవడం పార్లమెంటరీ ప్రజాస్వా మ్యవ్యవస్థకు మచ్చతెచ్చేదిగా ఉంది. కొంతలో కొంత సంతోషించాల్సిన సమయం ఏమంటే మహిళలప్రాతి నిధ్యం పెరుగుతున్నది. తొలిసభలో 22 మంది అంటే 4.41శాతం మంది మహిళా ఎంపిలుంటే ప్రస్తుత సభలో వారి సంఖ్య 78కి పెరిగింది. అంటే 14.36శాతంగా ఉంది. ఈ రిజర్వేషన్ బిల్లు అమలుకు వస్తే ఉభయ సభల్లో 33శాతం మహిళా రిజర్వేషన్లు అమలు అవు తాయి. లోక్‌సభ ఎన్నికల చరిత్రలో ఇంత పెద్దసంఖ్యలో మహిళలు ఏ సభలోనూ లేరు. మహిళలకు ఇవ్వాలని రాజకీయపార్టీలు డిమాండ్ చేస్తున్న 33శాతం రిజర్వే షన్లు అమలుకు వస్తే మరింతగా పెరిగే అవకాశం ఉంది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాతనే కొత్త రిజర్వేషన్ బిల్లు అమలుకు వస్తుందనిముందే తెలిసింది. అంటే 2029 నుంచి మహిళా ప్రాతినిధ్యం చట్టసభల్లో పెరుగు తున్నదన్నమాట. మహిళల శాతంపెరుగుతున్నా ఎన్నిక ల్లో పోటీ చేసే మహిళాప్రతినిధుల సగటు కూడా పెరు గుతోంది. తొలి లోక్‌సభలో 45 మంది ఎన్నికల బరిలో నిలిస్తే 2019లోజరిగిన ఎన్నికల్లో ఏకంగా 726 మంది పోటీపడ్డారు. పాతపార్లమెంటుభవనంలో ఎన్డీయే ప్రభు త్వం అమలుకు వచ్చిన తర్వాత అత్యంత కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి అధికరణం రద్దు, రెండుకేంద్రపాలిత ప్రాంతా లుగా విభజించడం, ట్రిపుల్ తలాక్ రద్దు బిల్లు, ఉమ్మడి పౌరస్మృతి సవరణ బిల్లు, ఇటీవలి కాలంలో జరిగిన ఢిల్లీ ప్రభుత్వ అధికారుల నియామకాలు, బదలీల బిల్లు అం దుకు సంబంధించిన ఆర్డినెన్స్ వంటివి కీలకంగా నిలిచా యనడంలో ఎలాంటి సందేహంలేదు. అదేవిధంగా అయోధ్య రామాలయవివాదం, బాబ్రీమసీదు విధ్వంసం వంటి అంశాలు కూడా ఎడతెరిపిలేని చర్చకు వచ్చాయనే చెప్పాలి. ఎన్నో కీలక బిల్లులు, మరెన్నో అత్యంతప్రాధా న్యమైన ఆర్డినెన్సులు అమలుకు వచ్చిన ఉభయసభల్లో సభ్యుల హాజరు మాత్రం పలచగానే ఉందని చెప్పక తప్పదు. 75 ఏళ్లపార్లమెంటరీ వ్యవస్థకు తీపిగుర్తుగా నిలిచిన ప్రస్తుత పార్లమెంటుభవనం కాలగర్భంలో కలిసి పోకుండా ఉండేందుకుగాను రాజ్యాంగసదన్‌గా స్మరిం చుకునేందుకు పెద్దలు చేసిన నిర్ణయం బహుదా ప్రశంస నీయం అని చెప్పాల్సిందే.

ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులో నుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

ప్రపంచం మొత్తం మన నుండి తొలగినప్పుడు, మన ప్రపంచంలోకి అడుగు పెట్టినవాడే నిజమైన మిత్రుడు.



నేతాజీ

## ప్రజావాక్కు



### పోస్టులను క్రమబద్ధీకరించాలి

తెలంగాణ ప్రభుత్వంకాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసేం దుకు 26ఫిబ్రవరి 2016న జిఓ నెంబర్ 16ను తీసుకొచ్చింది. దీనికి అనుగుణంగా అసెంబ్లీలో 1,1600మంది రెగ్యులరైజేష న్‌కు అసెంబ్లీ ఆమోదించింది. కానీ 30ఏప్రిల్ 2023న తెలం గాణ రాష్ట్రసచివాలయ ప్రారంభోత్సవం సందర్భంగా 5,500 మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేస్తూ జిఓ నెంబర్ 38ని విడుదల చేస్తూ ఇంటర్మీడియేట్‌లో పనిచేస్తున్న 3,550 మం దికిగాను 3,093 మందిని మాత్రమే క్రమబద్ధీకరించడానికి అనుమతినిచ్చింది. గత 23ఏళ్లుగా ప్రభుత్వ కళాశాలలో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ, వా రికి ఉపాధి కల్పించే కోర్సులు బోధించేప్రభుత్వ కళాశాలలను కాపాడుతున్న తమకు, పోస్టులులేవనే కారణంతో రెగ్యులరై జేషన్ మొదటి లిస్టులో కలపకుండా వదిలేయడం జరిగిందని వారు ఆవేదన చెందుతున్నారు.ఉద్యోగాలు రెగ్యులర్ కాకపోవ డం వలన సమాజంలో తోటి అధ్యాపకుల నుంచి ఎన్నోరకాల అవమానాలు ఎదుర్కొంటున్నారు.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### ప్రభుత్వ బడుల్లో అల్పాహారం

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుభవార్త తెలిపింది. దసరా కానుకగా అక్టోబరు 24 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు చదువుతున విద్యార్థులకు ముఖ్యమంత్రిఅల్పాహార పథ కం అందించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం హర్షణీయం. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పోషకాహారం అందించడంతోపాటు వారికి చదువుపట్ల ఏకాగ్రతను పెంచే దిశగా ఈపథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయి. ఈ పథకం ప్రారంభమైతే విద్యార్థులు ఉదయాన్నే పాఠశాలకు వచ్చిఅల్పాహారంచేసి,చక్కగా చదువుకొని పాఠశాలలోనే మధ్యా హ్నభోజనంచేసి సాయంత్రం ఇంటికి వెళ్లవచ్చు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నిధులు విడుదల చేయాలి

జిల్లా పరిషత్‌లకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలి. గతంలో ఒక వెలుగు వెలిగిన జిల్లా పరిషత్‌లు ప్రస్తుతం నిధుల లేమి తో కొట్టమిట్టాడుతున్నాయి. కొత్తగాఏర్పడిన జిల్లా పరిషత్‌లకు నిధుల కొరత, ఫర్నీచర్ కొరతతో ఇబ్బందిపడుతున్నాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నూతన జిల్లా పరిషత్‌లకు అధిక నిధులతోపాటు సిబ్బందిని కూడా కేటాయించాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### సాగర్ ఆయకట్టు కింద క్రాప్ హాలిడే

ఈ వర్షాకాలంలో కృష్ణానది ఎగువ నుండి వరద నీరు రాకపో వడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు లేకపోవడం డెడ్ స్టోరేజికి చేరుకోవడంతో రైతుల ఆశలు నిరాశకావడం, ఐదు జిల్లాల్లో దాదాపు పదిలక్షల ఎకరాల భూముల్లో పంటలు లేక పోవడంతో రైతులు తమపంటలకు సెలవు ప్రకటించడం ప్రభు త్వం కూడా ఆందోళన చెందవచ్చు రైతులతోసహా. ఎందుకంటే సాగర్ ఆయకట్టుకింద ఎక్కువగా వరిసాగు చేస్తారు. పంటలకు సెలవు ప్రకటించడంతో రాష్ట్రంలో వరి తగ్గి బియ్యానికి ధరలు పెరగవచ్చు.అంతేకాకుండా రైతులకు ఆదాయంపోతుంది. కూలీ లకు పని దొరకదు. రైస్ మిల్లులకు పని ఉండదు. రైతుల చేతు ల్లో డబ్బు లేకపోవడంతో అప్పులు తీర్చలేరు. కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. ఇన్ని సమస్యలతో అన్ని వర్గాలు నష్టపోతాయి. అందుచేత ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ పంటలు ప్రోత్స హించాలి. విరివిగా బోరు బావులకు రైతులకు ఆర్థిక సహాయం అందించి 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

### సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

రాష్ట్రప్రభుత్వం ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించా ల్సిన చేనేత సహకార సంఘాల ఎన్నికలను పూర్తిగా మరచి పోయింది. దీంతో చేనేత సంఘాలకు పాలకవర్గాలు ఉన్నాయా లేదా అనే సందేహం వ్యక్తమవుతోంది.ప్రభుత్వ ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘాలు,మత్స్యసహకార సంఘాలు, ఇతర సంఘాలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించి ఒక చేనేత విష యంలోనే నిర్లక్ష్యంప్రదర్శిస్తోంది.2013లో ఎన్నికలు నిర్వహిం చింది.అయితే 2018సంవత్సరంలో కాల పరిమితి పూర్తయినా అప్పటి నుంచి ఇప్పటి వరకు పర్సన్ ఇంఛార్జీలనే నియమించి కార్యకలాపాలు చేస్తోంది. ఇప్పటికే చేనేత కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు.ప్రభుత్వం చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల సదుపాయాలన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

-కూరపాటి శ్రావణ్, జనగామజిల్లా

### మహిళా బిల్లుకు మోక్షం కల్పించాలి

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో మహిళా బిల్లుతోపాటుగా ఎస్సీ వర్గీకరణ అంశాలపై చర్చ జరగాలి. ఇట్టి అంశాలపై సంవత్సరాలుగా పోరాటాలు జరుగుతున్నాయి. ఈ చట్టాలు అమలు అయితే చాలా మందికి మేలు జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయంలో ఏకతాటిపై తీర్మానం చేయాలి. బిల్లుకు మోక్షం కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జమిలి ఎన్నికలు ఆచరణకు సాధ్యమేనా?

**ఎక్కువసార్లు ప్రజలు ఎన్నికలలో పాల్గొనడం కూడా ఒకందుకు మంచిది. రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగని మనస్తత్వం క్రమేపీ ప్రజలు అలవర్చుకొంటే ఎన్నికలకు మించిన ఆయుధం మరొకటి లేదు. జమిలి ఎన్నిక లను గురించి రాజకీయ నాయకులు తర్జనభర్జనలు పడుతున్నప్ప టికినీ ఆ ఎన్నికలు ఆచరణ సాధ్యం కావేమోనన్న దృక్పథం బలపడుతున్నది. అసెంబ్లీ వేరు, లోక్‌సభ వేరు అనేది సైద్ధాంతిక పరంగా ఫెడరలిజాన్ని నిలిపే కట్టడం! దానిని అవసరానికి తగ్గట్లు వాడుకొనే అవకాశం బహు తక్కువ. జమిలి ఎన్నికలు సూత్రప్రాయంగా అంగీకరించినా ఆచరణలో ఏర్పడే ప్రతిబంధ కాలతో ఏ ఎన్నికలు ఆ ఎన్నికలే అన్న స్థితిని అంగీకరించక తప్పదు. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యమా అన్న ప్రశ్న అందుకే నిరంతరం వెంటాడుతూనే ఉంటుంది.**



రావులపాటి సీతారాంరావు

రాజ్యాంగం ప్రకారం మనది సమాఖ్య ప్రభుత్వం (ఫెడ రల్ గవర్నమెంట్). ఏకీకృత ప్రభు త్వం (యూనిటరీ గవర్నమెంట్) కాదు! అందువల్ల సమాఖ్య ప్రభు త్వంలో కొన్ని ప్రతిబంధకాలు ఎంత వద్దనుకున్నా అడ్డు తగులుతూనే ఉంటాయి. భారతదేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ అలాంటిదే! సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాల్సిన సమయంలో లోక్‌సభ ఎన్ని కలతోపాటు అన్ని రాష్ట్రాలలోని అసెంబ్లీల ఎన్నికలు జరగడం 1960 సంవత్సరం వరకు ఆనవాయితీగా ఉండేది.కానీ ఆ సంవ త్సరం చివర్లో ఒకేసారి ఎన్నికల ప్రక్రియకు అవాంతరం ఏర్ప డింది. కారణం 356 ఆర్టికల్‌ను కేంద్ర ప్రభుత్వం వాడటం వల్ల! ఈ ఆర్టికల్ ప్రకారం రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభు త్వాలను సస్పెండ్ లేక డిస్మిస్ చేసే అధికారం ఇచ్చింది. అంతే కాదు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో విశ్వాసం కోల్పోయిన ప్రభు త్వాలు అధికారం వదలుకోక తప్పదు. అప్పుడు తప్పనిసరిగా ప్రజలలోకి వెళ్లి (ఎన్నికల ద్వారా) అధికారం సంపాదించుకోక తప్పదు. అందువల్ల ఎంత వద్దనుకున్నా కొన్ని రాష్ట్రాలలో ఎన్ని కలు లోక్‌సభ ఎన్నికలతో కలిసి నిర్వహించే వెసులుబాటు లేని తప్పని పరిస్థితి. సార్వత్రిక ఎన్నికలు అన్ని రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికలతోపాటు కేంద్రంలోని లోక్‌సభ ఎన్నికలు జరిగే ప్రక్రియగా ప్రస్తుతం భావించలేం. ఏ ఎన్నికల దారి ఆ ఎన్నికలదే. ఆనిజాన్ని మన దేశంలోని రాజకీయ నాయకులు ఒప్పుకోక తప్పదు. జమిలి ఎన్నికల ప్రస్తావన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సమావేశాల్లో జరుగుతుందని అందరూ అనుకుంటున్న ఈ తరు ణంలో ఈ జమిలి ఎన్నికల లాభనష్టాలను బేరీజు చేసుకోవాల్సిన అవసరం ఆసన్నమయింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగితే రెండు లాభాలు స్పష్టంగా గోచరిస్తున్నాయి.ఒకటి ఎన్ని కల ఖర్చు తగ్గుతుంది. ఎన్నికల సంరంభం రెండుసార్లు ప్రజలు అనుభవించాల్సిన అవసరం లేదు. రెండు రాజకీయ పార్టీలు అసెంబ్లీ ఎన్నికల నుంచి లోక్‌సభ, లోక్‌సభ ఎన్నికల నుంచి అసెంబ్లీ శాశ్వతంగా ఎన్నికల కోసం ప్రచారాల్లో మునిగితేలాల్సిన అవసరం లేదు. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికల నిర్వహణే అన్న ఆలోచన ఉండదు. అంతేకాదు అయిదు సంవత్సరాలు ప్రభుత్వా లు అభివృద్ధి దిశగా ప్రయత్నాలు చేసే సమయం పుష్కలంగా దొరుకుతుంది. జమిలి ఎన్నికలు కుదరవు అనుకొనే వారి ఆలోచనలు మరోవిధంగా ఉన్నాయి. ఎన్నికల ఖర్చును దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామ్య ప్రక్రియను తాకట్టుపెట్టి, కిరాణ దుకాణ దారు మాదిరి లాభనష్టాలు బేరీజు వేసుకోవాల్సిన అవసరంలేదు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాల పేరిట ఖర్చు చేసే క్రమంలో జమిలి ఎన్నికల ఖర్చు ఏపాటిది! అయినా అసెంబ్లీ ఏ కారణం చేతనైనా అర్థాంతరంగా రద్దయినప్పుడు అసెంబ్లీ ఎన్నికలే జరుగుతాయి కానీ ఆ రాష్ట్రానికి సంబంధించిన లోక్‌సభ సభ్యుల ఎన్నికలు జరగవు కదా! రాష్ట్రాల ఎన్నికలు ఎప్పుడు ఏవిధంగా జరుపుకో వాలన్నా కనీస స్వేచ్ఛ ఈ ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలకు దక్కక పోవడం ఫెడరల్ విలువలకే సవాలు లాంటిది! నిజానికి కేంద్రా నికి సంబంధించిన మంత్రులూ, జాతీయ రాజకీయ నాయకులు



రాష్ట్ర ఎన్నికల తతంగంలో పాల్గొంటూ వారి విలువైన సమయా న్ని, ఆర్థిక వనరులను కోల్పోవడం అవసరమా? రాష్ట్రాలలోని రాష్ట్ర నాయకులే అక్కడ జరిగే ఎన్నికల్లో పాలుపంచుకుంటే జాతీయ నాయకులు అనవసరపు శ్రమ నుంచి విముక్తులవుతారు. ఆ విషయం కేంద్రంలోని జాతీయ నాయకులు, జాతీయ పార్టీలు ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదో అర్థంకావడం లేదని జమిలి ఎన్నికలను ఒప్పుకోనివారి వాదం! కానీ కేంద్రీకృత రాజ కీయ సమీకరణాలతో రాజకీయ పార్టీలతో నడిచే మన వ్యవస్థలో ఈ విధమైన విడగొట్టే విధానం సరికాదేమో! మనది ఫెడరల్ ప్రభుత్వం అయినా ప్రధానమంత్రి దేశ రాజకీయాలలో ప్రధాన సూత్రధారి! ఒక విధంగా ప్రసిడెన్షియల్ విధానానికి దగ్గరగా మన ప్రధానమంత్రి వ్యవహారశైలి కాలక్రమేణా రూపుదిద్దుకుంది! అందు చేత భారతదేశ ఎన్నికలు ప్రధాన మంత్రి రాష్ట్రాలలో ముఖ్యపాత్ర నిర్వహించకుండా, భవిష్యత్తులో కూడా జరిగే అవకాశం కనపడ టం లేదు. జమిలి ఎన్నికలు కాదనేవారు మరోముఖ్యమైన విమర్శ చేస్తున్నారు. దాదాపు 1.4 బిలియన్ ప్రజలు ఉన్న మనదేశంలో రాష్ట్రాలలో కాని, కేంద్ర పరిధిలోని కానీ, ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం కష్టం. అంచెలంచెలుగా నిర్వహించక తప్పదు. ఒక్కసారి జమిలి ఎన్నికలు జరుపకలిగినా ప్రతిసారీ అలా నిర్వ హించగలగటం కష్టం. ఫెడరలిజం ప్రజాస్వామ్యం ఒప్పుకున్న తర్వాత జమిలి ఎన్నికల నిర్వహణ అంత తేలికయినా వ్యవహారం కాదు. సమాఖ్య ప్రభుత్వంగా రూపొందించుకొనడానికి అనేక కార ణాలు ఉన్నాయి. భిన్నత్వంలో ఏకత్వం సహజ సిద్ధమైన భారత దేశ రాజకీయ, సాంస్కృతిక,సాంఘిక, సమాజపరమైన విధానా లకు అద్దంపడుతుండటం చేతనే జమిలి ఎన్నికలు కొంచెం కష్టతర మైన ప్రక్రియగా మారింది. ప్రజాస్వామ్యపరంగా రాష్ట్రాలలోని కొన్ని అంశాలు జాతీయ వ్యవస్థలోని అంశాలలో ఇమడలేవేమో అన్న అనుమానం రాజ్యాంగం నిర్మించిన వారికి ఉండటం చేతనే ఎన్నికల ప్రక్రియలో ఈ వెసులుబాటు కలిగించినట్లయింది. ఒక విధంగా మన రాజ్యాంగం 'చెక్స్ అండ్ బాలెన్సెస్' ఉండే తరహాలో బహుళత్వాన్ని మన ఫెడరల్ ప్రభుత్వ విధానంలో అమర్చిందేమో నన్న భావన కూడా విజ్ఞులకు కలగక మానదు! పార్లమెంటులో లోక్‌సభ, రాజ్యసభ, అసెంబ్లీలో అసెంబ్లీ– కౌన్సిల్ ఏర్పరచడంతో ఎప్పటికప్పుడు అధికారాలను సమన్వయం చేసే ఏర్పాటుతోబాటు మితిమీరిన అధికారాన్ని కేంద్రీకృతం చేయడాన్ని కూడా అరికట్టగలి గింది.మన రాజ్యాంగం రికాల్–ప్లెబిసైట్ లాంటి అంశాలనుపొందు పర్చలేదు.ఎన్నికలు ఒక్కటే ప్రజలకు ఏర్పాటు చేసిన ప్రజాస్వామ్య వ్యవస్థ! ఓటింగ్ ప్రక్రియ ద్వారానే వారి ప్రతినిధులను తమను రిప్రజెంట్ చేసేందుకు పంపుతున్నారు. లోక్‌సభను రాజ్యసభ ఒకవిధంగా ఎప్పటికప్పుడు చెక్‌చేసే విధానాన్ని రాజ్యాంగం ఇచ్చిం ది. రాష్ట్రాలలోనూ, కేంద్ర పరిధిలోనూ క్రమపద్ధతిలో అవసరం మేర ఎన్నికలు జరుగుతండటం చేత 'రికాల్' అవసరం లేదన్న అభిప్రాయం కలుగుతున్నది. ఎక్కువసార్లు ప్రజలు ఎన్నికలలో పాల్గొనడం కూడా ఒకందుకు మంచిది. రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగని మనస్తత్వం క్రమేపీ ప్రజలు అలవర్చుకొంటే ఎన్నికలకు మించిన ఆయుధం మరొకటి లేదు. జమిలి ఎన్నిక లను గురించి రాజకీయ నాయకులు తర్జనభర్జనలు పడుతున్నప్ప టికినీ ఆ ఎన్నికలు ఆచరణ సాధ్యం కావేమోనన్న దృక్పథం బలపడుతున్నది. అసెంబ్లీ వేరు, లోక్‌సభ వేరు అనేది సైద్ధాంతిక పరంగా ఫెడరలిజాన్ని నిలిపే కట్టడం! దానిని అవసరానికి తగ్గట్లు వాడుకొనే అవకాశం బహు తక్కువ. జమిలి ఎన్నికలు సూత్రప్రాయంగా అంగీకరించినా ఆచరణలో ఏర్పడే ప్రతిబంధ కాలతో ఏ ఎన్నికలు ఆ ఎన్నికలే అన్న స్థితిని అంగీకరించక తప్పదు. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యమా అన్న ప్రశ్న అందుకే నిరంతరం వెంటాడుతూనే ఉంటుంది. ●

# జి20 దేశాలలో భారత్ స్థానం!

డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

జి-20 దేశాలు ప్రపంచంలో 85 శాతం జిడిపిని 75 శాతం అంతర్జాతీయ వాణిజ్యాన్ని 66.67శాతం జనా భాను కలిగి ఉన్నాయి. భారత్ ప్రపంచం ఆర్థిక వ్యవస్థలో 7.2 శాతాన్ని కలిగి జనాభాలో 17.76 శాతాన్ని అనగా జనాభా రీత్యా నెంబర్ వన్ స్థానంలో ఉంది. అయితే ఒకప్పుడు 1700 సంవత్సరంలో 27.36 శాతం జనాభాతో 24.43 జిడిపినీ కలిగి ఉన్న దేశం మనది. అయితే వలస పాలనలో 1950 నాటికి ఈ జిడిపి 4.17శాతానికి పడిపోయింది. జనాభా కూడా ప్రపంచంలో 14.11 శాతానికి తగ్గిపోయింది. ఈ రీత్యా భారత్ సాధించిన అభివృద్ధి అంతంత మాత్రమే.జి20 దేశాలైన భారత్, ఆస్ట్రేలియా, చైనా, ఇండోనేషియా, జపాన్, సౌత్‌కొరియా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, రష్యా, టర్కీ యునైటెడ్ కింగ్డమ్, యూరోపియన్ యూనియన్, అర్జెంటీనా, బ్రెజిల్ మెక్సికో, కెనడా, యునైటెడ్ స్టేట్స్ సౌత్ ఆఫ్రికా, సౌదీ అరేబియా దేశాలతో పోలిస్తే భారత్ గత దశాబ్దాలుగా అధ్యయనం చేస్తే మానవ వనరుల అభివృద్ధిపరంగా,ఆయుష్ ప్రమాణం పరంగా, మోర్టాలిటీ పరంగా మొదలగు సామాజిక అభివృద్ధి అంశాలపరం గా అత్యంత దయనీయ పరిస్థితుల్లో వెనుకబడిపోతున్నది. ప్రపంచ బ్యాంకు గణాంక వివరాల ప్రకారం భారతదేశం జిడిపి రీత్యా చివరిస్థానంలో ఉంది. 1990-2021 మధ్యకాలంలో మానవ అభివృద్ధి చివరిస్థానం చేరుకున్నది. అనగా విద్య,వైద్య, జీవన ప్రమాణాల రీత్యా జి-20 దేశాలలో చివరి దేశం మనది. ముఖ్యంగా ఉద్యోగకల్పన రీత్యా శ్రామిక శక్తికి పరికల్పనలో కూడా అత్యంత తక్కువగా చివరి రెండో స్థానమైన 19వ స్థానం లో ఉంది. అనగా 15 సంవత్సరాలపైబడిన వారు శ్రామికులు గా చేస్తున్న వారి శాతం 1990లో 54.2 శాతం కాగా భారత్ అప్పుడు 18వస్థానంలో ఉండేది. 2021-22 నాటికి 19వ స్థానానికి పడిపోయింది. అంటే శ్రామికుల పనికల్పన శాతం 49.5 శాతం మాత్రమే. అంటే సగానికి సగం శ్రామిక శక్తి నిరుద్యోగంలో ఉన్నది.అంతేకాకుండా మహిళా సాధికారిక రీత్యా 1998లో 15గా ఉండగా 2022లో 18 స్థానానికి పోయింది. మహిళా రిజర్వేషన్ బిల్లును మనవారు ఎప్పటి నుంచో చేపట్టా లని అనుకుంటూనే ఉన్నారు. మహిళలు పార్లమెంటులో సభ్యు లుగా ఉండే సంఖ్యను బట్టి మన ర్యాంకు 2022 నాటికి 18వ స్థానంలో ఉంది. ఆకలితో అలమటిస్తున్న వారి రీత్యా కూడా మనదేశం అత్యంత వెనుకబడి ఉంది. ఆహార ధాన్యాలు ఉత్ప త్తిలో గణనీయంగా 7 మిలియన్ టన్నుల నుంచి 330 మిలి యన్ టన్నులకు పెరిగినప్పటికీ ప్రజాపంపిణీ ద్వారా ఆహార ధాన్యాల సరఫరా ప్రపంచంలోని ఎక్కువగా మనదేశంలో ఉన్నప్పటికీ పోషక ఆహార లోపంలో ఎక్కువగా ప్రజలు ఉన్న దేశం మనది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2022 ప్రకారం 121 దేశాలలో 107వ దేశం మనది. స్టేట్ ఆఫ్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ ఇన్ ద వరల్డ్ రిపోర్టు 2022 ప్రకారం ఆకలి నిలయంగా మనదేశం 224.3 మిలియన్ ప్రజలు పోషకఆహార లోపంతో అల్లాడుతున్నారు. 50 శాతం స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారు. 74 శాతం ప్రజలు మనదేశంలో ఆరోగ్యవం తమైన పోషక ఆహారం తీసుకోవడం లేదని ఇటీవల ఐక్యరాజ్య సమితి ఏజెన్సీ నివేదిక తెలియచేసింది. మనవాళ్లు మాత్రం భారత్ మెరిసిపోతుందని పేదరికం గణనీయంగా తగ్గిపోతున్న దని చెప్పుకుంటున్నారు. సబ్సిడీలు ఉచితాలు దేశంలో పేదరి కంతో పోరాడుతున్నాయని మర్చిపోయారు. ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులలో, ఉత్పత్తులతో ప్రజలు ఉద్యోగం కల్పించి ఆదా యాలు పెంపొందించి పేదరికం తగ్గిన దాఖలాలు లేవు. ఐక్య రాజ్యసమితి ప్రకారం రోజుకి సగటున 130 రూపాయలు ఖర్చుపెట్టగలిగితే వారుపేదలు కారు. మరి ఆ పేదరికపు లెక్క లు మన దగ్గర లేవు.తలసరి ఆదాయం రీత్యా చూస్తే మనదేశం 2020లో 197 దేశాలలో 142వస్థానంలో ఉందంటే ఆశ్చర్యం వేయక మానదు. 20-24 సంవత్సరాల వయసు వారిలో 63 శాతం నిరుద్యోగులు ఉన్నారని సెంటర్‌ఫర్ మానిటరింగ్ ఇండస్ ఎకానమీ తెలియచేస్తున్నది. నేడు మన ప్రధాని జి20 శిఖరాగ్ర సమావేశంలో దేశాలలో జిడిపి పెరిగితే సరిపోదు అందరితో కలిసి అభివృద్ధి జరగాలని సబ్కాసాత్ సబ్కా వికాస్ మంత్రం ప్రపంచ దేశాలకు రోల్‌మోడల్‌గా ఉండాలని ఆకాంక్షి స్తున్నారు. కావున జి-20 దేశాలలో భారత్ అగ్రస్థానానికి ఏమై నా దగ్గరిలో ఉందా అంటే లేదనే చెప్పాలి. జిడిపి రీత్యా భారత్ జి-20 దేశాలలో ఐదు శాతం కన్నా తక్కువగా ఉన్నది. తలసరి ఆదాయం మానవాభివృద్ధి సూచి,కార్మిక జనాభా ఉపాధి అవకా శాల రీత్యా ఆకలి సూచీ రీత్యా మిగతా సభ్యదేశాల కన్నా చాలా వెనుకబడి ఉంది. దేశంలో పై వాటిని సాధించగలిగితే జి-20 దేశాలలో మనదేశం ప్రముఖ దేశంగా ఉండగలదు. దేశంలో చేయవలసిన కర్తవ్యాలను మరచి గ్లోబల్ స్వప్నాలతో వెల్ఫేర్ ఆఫ్ ద వరల్డ్ అని వసుధైవ కుటుంబం అని గొప్పలు చెప్పుకుంటూపోతే సరిపోదు. మనదేశంలో అభివృద్ధి కార్యక్రమా లు ప్రజా సంక్షేమ రీత్యా ఉంటే అప్పుడు మనదేశం ప్రపంచా నికి రోల్‌మోడల్‌గా ఉంటుంది. అగ్రరాజ్యాలు అసూయపడే విధంగా 4100 కోట్ల రూపాయలకుపైగా జి-20 సమావేశాల నిర్వహణ కోసం భారత ప్రభుత్వం ఖర్చు చేసింది. ●

# ఏజెన్సీ గిరిజన విద్యకు గ్రహణం

పెనుక ప్రభాకర్

అనేక వేల సంవత్సరాల నుండి అడవులనే నివాసంగా ఏర్పరుచుకొని జీవనం సాగిస్తున్న వారిని సాధార ణంగా గిరిజనులు లేదా ఆదివాసులు అంటారు. అయితే రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి ప్రకటించిన జాతులను 342(1) కింద షెడ్యూల్ ట్రైబ్‌గా పరిగణిస్తారు. వీరికి ప్రత్యేక సంస్కృతి భాషలు, సాంప్రదాయాలు ఉంటాయి. వీరి జీవన విధానం జీవనాధారం అటవీ ప్రాంతాల్లోని భూ సంపద, వృక్ష సంపద, నీటి సంపదలపై ఆధారపడి ఉంటుంది. ఇతర వర్గ ప్రజలతో పోలిస్తే అనేక రంగాలలో వెనుకబడి ఉన్న కారణంగా ప్రభుత్వం వీరికి కొన్ని ప్రత్యేక రాజ్యాంగ సదుపాయాలు కల్పించినది. గిరి జనులు అధికంగా నివసిస్తూ అభివృద్ధికి నోచుకోని, ఆర్థిక స్థాయిలో అంతరాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి రాష్ట్రపతికి ఆమోదం కోసం ప్రభుత్వం పంపుతుంది. అలా గుర్తించిన ప్రాం తాలను పాలన కోసం ప్రత్యేకంగా రాజ్యాంగం ఐదవ షెడ్యూల్‌లో నియమాలు పొందుపరిచారు. షెడ్యూల్డ్ ప్రాంతాలను ఏజెన్సీ ప్రాంతాలుగా కూడా పిలుస్తారు. షెడ్యూల్డ్ ప్రాంతాలలో గల భూములపై బదలాయింపుల ద్వారా గిరిజనేతరులకు హక్కులు సంక్రమించవు. గిరిజనులకు మాత్రమే భూములపై ప్రత్యేక హక్కులు ఉంటాయి. ఆ హక్కులను రక్షించడానికి ప్రత్యేక చట్టాలు నిబంధనలు ఉన్నాయి. స్వాతంత్ర్యం అనంతరం 1959లో భూమి క్రమబద్ధీకరణ నిబంధనలు ప్రభుత్వం రూపొందించిన తర్వాత వాటిని సవరిస్తూ 1970లో భూ నిబంధనలు ప్రభుత్వం తీసుకు వచ్చింది. వీటి ద్వారా గిరిజనులు గిరిజనేతరుల మధ్యభూ బద లాయింపులు నిషేధించబడ్డాయి. అలాగే గిరిజనేతరుల మధ్య కూడా భూబదలాయింపులు నిషేధించబడ్డాయి. 1996లో భారత ప్రభుత్వం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో స్థానిక పాలన ఉద్దేశించి ప్రత్యే కంగా పంచాయతీలు ప్రత్యేక నిబంధనల విస్తరణ చట్టం పేసా కూడా చేసింది. దీని ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం 1998లో షెడ్యూల్ ప్రాంతాల కోసం ప్రత్యేకంగా రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి కొత్త చట్టాన్ని తెచ్చింది. దీని ద్వారా గ్రామ సభలకు గ్రామపంచాయతీలకు మండల ప్రజాపరిషత్‌లకు స్థానిక పాలనలో ప్రత్యేక అధికారాలు, బాధ్యతలు కల్పించబడ్డాయి. భారత రాజ్యాంగ ఆర్టికల్ 29(1) ప్రకారంగా భారతదేశ భూభాగంలో నివసిస్తున్న పౌరుల్లో ఏదైనా విభాగంలో దాని సొంత భాష లిపి లేదా సంస్కృతిని కలిగి ఉన్న భాగాన్ని రక్షించే హక్కును కలిగి ఉంటుంది. 1954 నుంచి ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాలు ప్రజాపరిషత్ పాఠశాలలు పరిమితంగా అక్కడక్కడ ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలల్లో గిరిజన విద్య పరిమాణం శూన్యం. కనుక రాష్ట్రంలో గిరిజన అక్షరాస్యత 49.51 శాతం కనుక రాష్ట్రంలో ఇది దేశంలోని అతి తక్కువగా ఉందని 2011



లెక్కలు చెబుతున్నాయి. 1974-1975లో మొదలైన గిరిజన ఉపప్రణాళిక 20ఏళ్ల తర్వాత కూడా గిరిజన అభివృద్ధిలో మార్పు రాలేదని గిరిజన విద్యపై చిత్తశుద్ధి లేకపోవడమేనని 1974 తర్వాత గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా గిరిజన సంక్షేమ శాఖ వారు అక్కడక్కడ పాఠశాలలు స్థాపించారు. దీనిని ఆధారం గా చేసుకొని నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 1986 సంవత్సరంలో షెడ్యూల్ ఏరియాలో షెడ్యూల్ ట్రైబ్‌లతో భాష సంస్కృతిని రక్షిం చడానికి ఆ ప్రాంతంలో భాషా ప్రావీణ్యత కలిగిన షెడ్యూల్ ట్రైబల్ అభ్యర్థులకు ఉపాధ్యాయ పోస్టులు కల్పించి అక్షరాస్యత శాతాన్ని పెంచుటకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేయాలని తెలి యచేసింది. ఆర్టికల్ 350ఏ ప్రకారంగా ప్రాథమిక దశలో మాతృ భాషలో బోధనకు సౌకర్యాలు కల్పించాలని పిల్లలకు భాషాపర మైన మైనార్టీ వర్గాలకు చెందిన విద్య,ప్రాథమిక దశలో మాతృ భాషలో బోధన కోసం తగిన సౌకర్యాలు అందించడం కోసం భారత రాజ్యాంగం ఆర్టికల్ 244(1) ఐదవ షెడ్యూల్ పేరా 5(1) ప్రకారంగా దీనికి అనుగుణంగా గవర్నర్ కేంద్ర ప్రభుత్వం ట్రైబల్ అడ్వైజర్ కమిటీ తీర్మానం ద్వారా ఒక నోటిఫికేషన్ జారీ చేసి జీవో ఎంఎస్ నెంబర్ 275 ద్వారా నియమాలు చేపట్టారు. 1998 ఐపాడ్ నిధులతో ప్రతి గిరిజన గూడానికి గిరిజన విద్యా వికాస కేంద్రాలు జివివికే మంజూరు చేసింది, ఏజెన్సీ జీవో అను సరించి పాఠశాలకు రెండు కిలోమీటర్ల దూరంలో స్థానిక గిరిజను లతో భర్తీ చేసి వారికి తగిన శిక్షణ ప్రభుత్వమే ఇచ్చింది. అప్పుడు గిరిజనేతరులు ఈ జిఓను సుప్రీంకోర్టులో సవాలు చేయగా కోర్టు జీవో నెంబర్ 275ను 1998లో మరోమారు రద్దు చేసింది. చివ రకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని విధివిధానాలు సవరణ చేసుకొని చట్టపరమైన అడ్డంకులు రాకుండా టిఎసిని సంప్రదించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన జీవో ఎంఎస్ నెంబర్ 3ను 10 జన వరి 2000 సంవత్సరంలో జారీ చేసింది. ఐదవ షెడ్యూల్‌లోని 342(1) అధికరణ ప్రకారం 1950 జనవరి 26 నుంచి అటవీ ప్రాంతంలో స్థిరనివాసం ఉన్న గిరిజనులు మాత్రమే అర్హులు అవు తారని కాబట్టి జీవో నెంబరు 3 అనుసరించి కొన్ని పోస్టులు మంజూరు చేసింది. ఆ తర్వాత జీవో నెంబర్ 3ని కూడా గిరిజనే తరులు ట్రిబ్యునల్‌లో సవాల్ చేయగా 19 సెప్టెంబర్ 2000 రోజున జీవో ఎంఎస్ నెంబర్ 3రద్దు కాబడింది. అప్పటి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు హైకోర్టులో పిటిషన్ వేయగా తిరిగి జీవో నెంబర్ 3ని 23 నవంబర్ 2001 నుంచి పునరుద్ధ రించారు. ఆ తర్వాత 2008, 2012, 2013 డిఎస్సీలలో వంద శాతం గిరిజనులకు నియామకాలు పదోన్నతులు దక్కాయి. 21 ఏళ్ల తర్వాత జీవో నెంబర్ 3పై సుప్రీంకోర్టు ఇచ్చిన అనుకూల తీర్పు వల్ల 29 రకాల ఏజెన్సీ ఉత్తర్వులపై ప్రభావం పడింది. ఇందుకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రభుత్వాలు చొరవ తీసుకొని సుప్రీంకోర్టులో రివ్యూపిటిషన్ వేసి నాలుగు ఏళ్లు అవుతున్నా ఏ తీర్పు రాకపోవడంతో రాష్ట్రాల గిరిజనులు తీవ్రంగా నష్టపోతు న్నారు. ఈ విధంగా ప్రాంతీయ గిరిజనుల భాషలో విద్యార్థులకు అందాల్సిన విద్యకు ఇక నుంచి గ్రహణం పట్టినట్లు అవుతుంది. ఇప్పటికైనా ఆయా ప్రభుత్వాలు చొరవ తీసుకొని ఏజెన్సీ జీవోలను కాపాడవలసిన అవసరం ఉన్నది. ●

20-09Pg5:Layout 1 1/1/02 6:19 AM Page 1



# నిఫా కేసులు తగ్గుదల, ఆంక్షల సడలింపు

**తిరువనంతపురం, సెప్టెంబరు 19:** కేరళలో నిఫా వైరస్‌కేసులు అదుపులోకి రావడంతో కొయ్‌కోడ్ జిల్లాలోని పలు పంచాయతీల్లో ఆంక్షలు సడలించారు. ఈ మేరకు జిల్లా విపత్తు నిర్వహణ శాఖ ప్రకటించింది. సెప్టెంబరు 16 నుంచి రాష్ట్రంలో కొత్త కేసులు నమోదు కాలేదు. హై రిస్క్ కాంటాక్ట్ లిస్టులో ఉన్న 218 మంది నమూనాలను పరీక్షించగా, నెగెటివ్ లక్షణాలు కనిపించాయని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. దీంతో జిల్లాలోని 53 వార్డులు, పంచాయతీల్లో ఆంక్షలను సడలించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇక నుంచి కంటైన్మెంట్ జోన్ల పరిధిలో ఉన్న దుకాణాలను రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంచవచ్చు. మధ్యాహ్నం 2 గంటల వరకు బ్యాంకు సేవలు అందుబాటులో ఉంటాయి. నిఫా పూర్తిగా నియంత్రణ కాకపోవడంతో కచ్చితంగా మాస్క్, సానిటైజర్లను వినియోగించాలని సూచించింది. దీంతోపాటు సామాజిక దూరం పాటించాలని ఆంక్షల్లో పేర్కొంది. కొత్త నిబంధనలు వచ్చేంత వరకు ఈ ఆంక్షలు అమలవుతాయని తెలిపింది. టెస్ట్ ఫలితాల కోసం ఎదురు చూస్తున్నవారు, నిఫా సోకిన వారు కఠినమైన ఆంక్షలను పాటించాలని పేర్కొంది. ఆరోగ్యశాఖ సూచన మేరకు క్వారంటైన్‌లో ఉండాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ ఆంక్షలు అమలవుతున్న వార్డుల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. అంతేకాకుండా విద్యార్థుల ఆన్‌లైన్ తరగతులు నిర్వహణపై చర్చించేందుకు విద్యాశాఖ మంత్రి శివన్‌కుట్టి సంబంధిత అధికారులతో సమావేశం కానున్నారు.

# భూకక్ష్యను వీడి సూర్యుడి వైపు దూసుకెళుతున్న ఆదిత్య ఎల్1




**మరో 110 రోజులకు ఎల్1 కక్ష్యలోకి**
**ఇస్రో 5వ ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ సక్సెస్**

**శ్రీహరి కోట (తడ), సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** సూర్య పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మొట్టమొదటిసారి ప్రయోగించిన ఆదిత్య ఎల్1 మిషన్ కీలక దశకు చేరుకుంది. మంగళవారం తెల్లవారుజామున 2 గంటలకు భూకక్ష్యను వీడి లాగ్రాంజ్-1 దిశ వైపు ఆదిత్య ఎల్1 మళ్లింది. భూకేంద్రాల నుంచి ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఇంతకుముందు నాలుగుసార్లు ఆదిత్య ఎల్1 కక్ష్యను పెంచుకుంటూ పోయారు. ప్రస్తుతం జరిగిన 5వ కీలక ఆపరేషన్ విజయవంతం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. చంద్రయాన్-3 ప్రయోగంలాగే ఆదిత్య ఎల్1 కూడా దిగ్విజయం సాధిస్తుందని నమ్ముతున్నారు. లాగ్రాంజ్-1 పాయింట్‌కు ఆదిత్య ఎల్1 చేరుకున్న తర్వాత సూర్యుడిపై అసలు సిసలు పరిశోధనలు జరుగుతాయి. భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో చేరి ఆదిత్య ఎల్1 తన పరిశోధనలు చేయనుంది. ఇప్పటికే ఆదిత్య ఎల్1 కీలకమైన శాస్త్రీయ డేటా సేకరించడం మొదలుపెట్టినట్లు ఇస్రో ఇదివరకే ప్రకటించింది. ఈ మిషన్‌లోని స్టెప్స్ పరికరానికి అమర్చిన సెన్సార్లు భూమికి 50 వేల కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉండే సుప్రా థర్మల్ ఎనర్జిటిక్ ఐయాన్స్ ఎలక్ట్రాన్స్‌ను కొలవడాన్ని మొదలుపెట్టాయి. భూమి చుట్టూ ఉండే కణాల ప్రవర్తనను విశ్లేషించడానికి ఈ సెన్సార్లు చేసే పరిశోధనలు ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. యూనిట్లలోని ఒకదాని ద్వారా సేకరించిన డేటా శక్తివంతమైన కణాల పర్యావరణంలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తుందని చెబుతున్నారు. ఇదిలావుంటే ఆదిత్య ఎల్1లో మొత్తం ఏడు పేలోడ్లను అమర్చి ఉన్నారు. ఇవి సూర్యుడి పొరలైన ఫొటోస్పియర్, క్రోమో స్పియర్‌తో పాటు వెలుపల ఉండే కరోనాన్ని కూడా అధ్యయనం చేయనున్నాయి. సౌర జ్వాలలు, సౌర రేణువులతో పాటు అక్కడి వాతావరణం గురించి ఇవి శోధించనున్నాయి. మొత్తంమీద ఆదిత్య ఎల్1 విజయవంతంగా తన పయనాన్ని కొనసాగిస్తుండటంతో సూర్యుడిపై పరిశోధనలు చేసే సామర్థ్యం భారత్‌కు కూడా ఉందని మరోసారి స్పష్టం కానుంది. కాగా, ఆదిత్య ఎల్1ను శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ నెల 2న ప్రయోగించారు. అప్పటి నుంచి బెంగళూరులోని ఇస్ట్రాక్, ఇతర భూకేంద్రాల నుంచి దాన్ని నియంత్రిస్తూ గమ్యస్థానం వైపు మళ్లిస్తున్నారు.



# శివుడి గుడిలో నమాజ్ చేసిన ముస్లిం మహిళలు

లక్నో, సెప్టెంబరు 19: దేశ రాజధాని ఢిల్లీకి చెందిన 20 యేళ్ల ముస్లిం యువతి తన సవతి తల్లితో కలిసి ఆలయాన్ని సందర్శించి అక్కడే సీక్రేట్‌గా నమాజ్ చేసిన తర్వాత ఆమెను ఉత్తరప్రదేశ్‌లో అరెస్టు చేశారు. బరేలీలోని భూటా పోలీస్ స్టేషన్‌లో నేరపూరిత కుట్ర, మత మనోభావాలను దెబ్బతీయడం ఆరోపణలపై ఆమెను అరెస్టు చేశారు. యువతి, ఆమె సవతి తల్లితో పాటు స్థానికులను అరెస్టు చేసి జైలుకు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఢిల్లీలో సోదరుడితో కలిసి ఉంటున్న యువతి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల బరేలీలో ఉన్న తన తండ్రిని చూసేందుకు వచ్చింది. ఔషధాలతో ఆమె వ్యాధిని నయం చేయలేకపోయింది. తర్వాత సవతి తల్లి స్థానిక దేవాలయాన్ని సందర్శించమని యువతికి సలహా ఇచ్చింది. సవతి తల్లితో కలిసి ఆ యువతి అక్కడకి వెళ్లగా గుడిలోపల ఆమె నమాజ్ చేస్తోందని గుర్తించి కొందరు విడియో చిత్రీకరించారు. గుడిలో యువతి నమాజ్ చేస్తున్న సమయంలో తీసిన విడియో సోషల్ మీడియాలో వైర్‌గా మారింది. దీనిపై ఓ రైట్‌వింగ్ గ్రూప్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో యువతితో సహా ఆమె సవతి తల్లి, స్థానికులపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది. వివిధ సమూహాల మధ్య శత్రుత్వం పెంచేలా గుడిలో నమాజ్ చేశారని కొందరు ఆరోపించారు. ఇప్పటికే ఆ విడియో వైరల్ కావడంతో వివాదం ముదిరిపోయింది. మహిళలు ఆలయంలో నిలబడి ఇస్లామిక్ భంగిమలో ప్రార్థనలు చేయడాన్ని విడియోలో స్పష్టంగా చూడవచ్చు అని స్థానికులు అంటున్నారు. అలాగే రెండవ విడియో క్లిప్‌లో మహిళ తన చుట్టూ ఉన్న కొంతమందితో కలిసి శివుడి విగ్రహం ముందు నమస్కరిస్తున్నట్లు చూడవచ్చు. ఈ సంఘటనకు సంబంధించి బరేలి రూరల్ ఎఎస్పీ ముఖేష్ చంద్ర మిశ్రా మీడియాతో మాట్లాడుతూ శనివారం భూటా పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసర్‌పూర్ గ్రామంలోని పురాతన శివాలయంలో ఇద్దరు మహిళలు నమాజ్ చేస్తూ కనిపించారు. ఈ మేరకు ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని వివరించారు. ఫిర్యాదుదారు రెండవ విడియోను మాకు అందించలేదు. మరిన్ని విడియోలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేసి విచారణలో వాటిని పరిశీలిస్తామని ముఖేష్ చంద్ర మిశ్రా తెలిపారు. ఈ సంఘటనపై స్పందించిన మహిళ సోదరుడు నా సోదరికి ఆరోగ్యం బాగాలేదని, మా సవతి తల్లి ఆమెను చికిత్సకోసం బరేలీకి తీసుకువెళ్లిందని చెప్పాడు. ఆమెకు వ్యాధి నయం చేయడానికి ఇది ఒక్కటే మార్గమని ఆలయంలో పూజలు చేశామని, నా సోదరి నేరస్థురాలు కాదని, ఆమెను జైలుకు పంపకూడదని, ఆమె అనారోగ్యంతో బాధపడుతోందని పోలీసులకు మనవి చేశారు. అయితే ఈ విషయంలో లోతుగా విచారణ జరుగుతోందని పోలీసు అధికారులు తెలిపారు.

# దౌత్యవేత్తలపై వేటుకు దారితీసిన ఖలిస్థాన్ నేత హత్య వివాదం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** కెనడాలోని ఖలిస్థానీ ఉగ్రవాది హత్యలో భారత ప్రభుత్వ ప్రమేయం ఉందని సంచలన వ్యాఖ్యలుచేసిన కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో వెనువెంటనే అక్కడి భారత రాయబారిపై వేటువేసారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండించిన భారత్ కూడా అందుకుధీటుగా భారత్‌లోనిసీనియర్ కెనడా దౌత్యవేత్తను బహిష్కరించింది. జస్టిన్ ట్రూడో అతకుముందు గత జూన్‌నెలలో ఖలిస్థానీ ఉగ్రవాది హత్యలో భారత ప్రమేయం ఉందని చెపుతూ అక్కడి దౌత్యవేత్తను ఐదురోజుల్లోగా దేశం వీడి వెళ్లాలని అదేశించింది. హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య ప్రభుత్వ ఏజెంట్లు చేసిందేనని గతంలో కెనడా ప్రధాని విమర్శలుచేసారు. అయితే భారత ప్రభుత్వం వీటన్నింటినీ కొట్టిపారేసింది. అయితే కెనడా మాత్రం అక్కడి భారత రాయబార కార్యాలయంలోని సీనియర్ దౌత్యవేత్తను దేశం వీడివెళ్లాలని ఆదేశించింది. ఆ దౌత్యవేత్త పేరునుప్రకటించిన కెనడా ప్రభుత్వం దేశ విదేశాంగమంత్రి గుర్తించిన దౌత్యవేత్తగా ఉన్న వ్యక్తి భారత్‌లో రీసెర్చ్ అనాలిసిస్ వింగ్ చీఫ్‌గా పనిచేసినట్లు తేలడంతో ఆయన్ను బహిష్కరించారు. ఇందుకు ప్రతిగా టిట్‌ఫర్ టాట్ చర్యగా కెనడా దౌత్యవేత్తను దేశం వీడి వెళ్లాలని, భారత అంతర్గత వ్యవహారాల్లో వీరి ప్రమేయం పెరుగుతోందని, భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు విదేశాంగశాఖ హెచ్చరించింది. కెనడా పౌరుడిని మాదేశ గడ్డపై హత్యచేసేందుకు విదేశీ శక్తులప్రమేయం అనుమతించ బోమని మాదేశ సార్వభౌమత్వానికి భంగం కలిగించే ఏచర్య నయినా అనుమతించేది లేదని ప్రధాని ట్రూడో పార్లమెంటు అత్యవసర సమావేశంలో ప్రకటించారు. అయితే భారత ప్రభుత్వం మాత్రం కెనడాప్రధాని ఆరోపణలను పూర్తిగా ఖండించింది. ఖలిస్తానీ ఉగ్రవాదులు, హింసావాదుల ప్రాబల్యం నుంచి పక్క దారిపట్టించేందుకే ఇటువంటి ఆరోపణలుచేస్తున్నట్లు భారత్ ఖండించింది. ఖలిస్తానీ టైగర్ ఫోర్స్ అధిపతి, కెనడాలోని సిక్స్‌ఫర్ జస్టిస్ విభాగానికి అధిపతిగా కూడా ఉన్నాడు. గుర్తుతెలియని దుండగులు ఆతడిని సర్రే గురుద్వారా సమీపంలో హత్యచేసారు. నిజ్జర్ పంజాబ్‌లోని జలంధర్ ప్రాంతానికి చెందినవాడు కాగా 1997లోనే కెనడాకు వెళ్లిపోయారు. గత జులైలోనే భారత ఉగ్రనిరోధక సంస్థ ఆతనిపై పదిలక్షల రివార్డునుప్రకటించింది. పంజాబ్‌లోని జలంధర్‌లో ఒక హిందూ మతబోధకుడిని హత్యచేసినందుకుగాను ఆయనకోసం గాలిస్తోంది. కెనడాలోని భారత్ కమిషనలలో పనిచేస్తున్న సిబ్బందిపై దాడులను కూడా ఎన్ఐఎ దర్యాప్తు చేస్తోంది.

# లష్కరే కమాండర్‌ను మట్టుపెట్టిన సైన్యం 7 రోజుల సుదీర్ఘ ఎన్‌కౌంటర్‌కు ముగింపు

**శ్రీనగర్, సెప్టెంబరు 19:** జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో భద్రతా బలగాలు, ఉగ్రమూకలకు మధ్య ఏడురోజులుగా జరుగుతున్న ఎన్‌కౌంటర్ కొలిక్కి వచ్చింది. లష్కరే తొయిబా కమాండర్ ఉజైర్‌ఖాన్‌ను హతమార్చడంతో ఈ ఎన్‌కౌంటర్ ముగిసింది. అతడిని మట్టుపెట్టిన విషయాన్ని ఎడిజిపి పోలీస్ విజయ్‌కుమార్ ధృవీకరించారు. ఇప్పటికీ గాలింపు కొనసాగుతోందని, ప్రజలు అటువైపుగా వెళ్లవద్దని కోరారు. కాల్పులు ముగిసిన తర్వాత భద్రతా సిబ్బంది రెండు మృతదేహాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ రెండు మృతదేహాల్లో ఒకటి ఉజైర్ ఖాన్‌ది అని తెలిపారు. అనంతనాగ్ జిల్లాలోని కొకెర్‌నాగ్ ప్రాంతంలో దాక్కున్న ముష్కరులను ఏరివేసేందుకు భద్రతాసిబ్బంది వేట మొదలుపెట్టారు. ఓ రహస్య ప్రాంతంలో వారు నక్కి ఉన్నట్లు సమాచారం అందింది. దీంతో కర్నల్ మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని బృందం అక్కడకు వెళ్లి దాడి మొదలుపెట్టింది. ఈ క్రమంలో ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. తూటాలు తగలడంతో కర్నల్ మన్‌ప్రీత్‌సింగ్‌తో పాటు మేజర్ ఆశిష్ ధొనక్, జమ్మూకశ్మీర్ పోలీసు విభాగానికి చెందిన డిఎస్పీ హుమయూన్ భట్‌లు అమరులయ్యారు. అదే ఘటనలో ఓ జవాన్ ఆచూకీ గల్లంతయింది. సెప్టెంబర్ 18 ఆ జవాను భౌతికకాయాన్ని పోలీసులు గుర్తించారు. అతడు పంజాబ్‌కు చెందిన సిపాయి ప్రదీప్‌కుమర్ అని అధికారులు తెలిపారు. గత దశాబ్దకాలంలో సుదీర్ఘంగా జరిగిన ఎన్‌కౌంటర్ ఇదేనని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఉజైర్ అనంతనాగ్ ప్రాంతానికి చెందిన వ్యక్తి. అతడు 26 జులై 2022 నుంచి ఆచూకీ లేదని తెలుస్తోంది. లష్కరే కమాండర్‌గా ఉన్న అతడి కథ ఈ రోజుతో ముగిసిపోయింది.



# ఉక్రెయిన్‌కు మేం ఆయుధాలు అమ్మడంలేదు: పాకిస్థాన్

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 19:** పాకిస్థాన్ ఐఎంఎఫ్ ప్యాకేజీ పొందేందుకు ఏకంగా ఉక్రెయిన్‌కు ఆయుధాలను సరఫరా చేస్తోందనే నివేదికలు వెలువడుతున్నాయి. అయితే ఈ నివేదికలను పాక్ విదేశాంగ శాఖ కార్యాలయం తోసిపుచ్చింది. ఈ మేరకు కార్యాలయ ప్రతినిధి ముంతాజ్ జారా బలోచ్ మాట్లాడుతూ, అటువంటి ఆరోపణలు పూర్తిగా ఆధార రహితమని, అభూత కల్పనలని ఖండించారు. ఓ నివేదిక అమెరికా సాయంతో ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజీ పొందేందుకు పాకిస్థాన్ రహస్యంగా ఉక్రెయిన్‌కు ఆయుధాలు విక్రయిస్తోందని పేర్కొంది. అమెరికా ఒత్తిడితోనే పాకిస్థాన్ ఈ సంక్షోభంలో తలదూర్చిందని వెల్లడించింది. దాదాపు యేడాది నుంచి క్రెమ్లిన్, వైట్‌హౌస్ మధ్య సమతౌల్యం పాటించేందుకు యత్నిస్తున్న సమయంలో ఈ నివేదిక బయటకు రావడం ఇస్లామాబాద్‌కు తలనొప్పిగా మారింది. 'కష్టతరమైన ఆర్థిక సంస్కరణల కోసం ఐఎంఎఫ్‌తో చర్చలు విజయవంతంగా జరిగాయి. దీనికి వేరే కోణాలు ఆపాదించడం తగదు. రెండు దేశాల మధ్య సంక్షోభం విషయంలో పాకిస్థాన్ తటస్థ వైఖరిని బలంగా పాటిస్తోంది. ఎవరికీ ఆయుధాలు, మందుగుండు అందించడంలేదు. కఠినమైన ఎండ్ యూజర్ సమాచారం లభించాకే పాక్ ఆయుదాలు సరఫరా చేస్తుంది' అని డాన్ పత్రిక వద్ద ముంతాజ్ వివరణ ఇచ్చారు. ఈ యేడాది జులైలో ఉక్రెయిన్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి దిమిత్రి కులేబ పాక్‌లో పర్యటించిన సమయంలో కూడా ఇటువంటి ప్రచారమే జరిగింది. కానీ అప్పట్లో ఆయన వాటిని తోసిపుచ్చారు. తమ మధ్య ఆయుధ పంపిణీ ఒప్పందం లేదని వివరణ ఇచ్చారు.



# కెనడా విషయంలో ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** కెనడా విషయంలో భారత ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు తెలిపింది. కాంగ్రెస్ నేత జైరాం రమేష్ తన ఎక్స్ అకౌంట్లో ఈ విషయాన్నీ స్పష్టం చేస్తూ దేశ ప్రయోజనాలే ముఖ్యమని, ముఖ్యంగా ఉగ్రవాదంపై భారతదేశం ఎప్పుడూ రాజీపడదని రాశారు. భారతదేశం తీవ్రవాదిగా ముద్రవేసిన ఖలిస్థాన్ మద్దతుదారుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ విషయంలో కెనడా వైఖరిపై భారత్ దీటుగా స్పందించింది. కెనడాలోని భారత దౌత్యాధికారిని బహిష్కరించిన నేపథ్యంలో భారత్‌లోని కెనడా హైకమిషనర్‌ని కూడా బహిష్కరించి ఐదు రోజుల్లో దేశాన్ని విడిచి వెళ్లాల్సిందిగా ఆదేశాలు జారీచేసింది. కానీ కెనడా ప్రధాని తన రాజకీయ ప్రయోజనాల కోసం భారత్‌పై నిందలు వేస్తున్నారని వాస్తవానికి కెనడా ప్రభుత్వం ఖలిస్థాన్ ఉగ్రవాదాన్ని అణచడంలో విఫలమైందని ఫలితంగా ఖలిస్తానీ మద్దతుదారులు కెనడాలో ఉంటూనే భారత్‌లో హింసాకాండలకు పాల్పడుతున్నారని భారత ప్రభుత్వ వర్గాలు ఆరోపించాయి. ఈ విషయంలో భారత ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ నేత జైరాం రమేష్ ట్వీట్ చేశారు. 'ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనదేశం చేస్తున్న పోరాటంలో ఎలాంటి రాజీఉండకూడదని,య ఈ విషయాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ విశ్వసిస్తోందని, ముఖ్యంగా ఉగ్రవాదం భారతదేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతకు ముప్పు కలిగిస్తుంది కాబట్టి దేశ ప్రయోజనాలకే ఎప్పుడూ ప్రాధాన్యతనివ్వాలి' అని రాశారు. ఈ యేడాది జూన్‌లో కెనడాలోని సర్రే ప్రాంతంలో గురుద్వారా ముఖద్వారాం వద్ద ఖలిస్థానీ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు గురయ్యాడు. బ్రిటిష్ కొలంబియా ప్రావిన్సు ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు కొంతమంది నిజ్జర్‌ను విచక్షణారహితంగా కాల్చి చంపారు. ఈ హత్య తర్వాత ఖలిస్థాన్ వేర్పాటువాదులు భారతదేశంపై విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తున్నారు. ఖలిస్థాన్ ఏర్పాటువాదంపైనా,

భారత వ్యతిరేక కార్యకలాపాలపైనా చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వం అనేకమార్లు కెనడా ప్రభుత్వాన్ని కోరినా ప్రయోజనం లేకపోయింది. చివరకు జి20 సదస్సు సమయంలో కూడా కెనడా ప్రధానికి భారత ప్రధాని ఈ విషయంపై మందలించారు.

దాని పర్యవసానమే భారత దౌత్యాధికారి బహిష్కరణ. భారత ప్రభుత్వం కూడా దీటుగా స్పందించడంతో కెనడా ఇరకాటంలో పడింది.

# అనర్హత పిటిషన్లపై జాప్యం చేసే ఉద్దేశం లేదు :మహారాష్ట్ర స్పీకర్ నర్వేకర్

**ముంబయి, సెప్టెంబరు 19:** మహారాష్ట్ర షిండేవర్గం ఎమ్మెల్యేలపై థాకరే వర్గం దాఖలుచేసిన ఫిరాయింపుల ఫిర్యాదుపై చర్యలు తీసుకునేందుకు ఆ పిటిషన్లను పరిశీలించేందుకు సుప్రీం గడువు ఇవ్వడంతో స్పీకర్ రాహుల్ నర్వేకర్ వీటిపై స్పందించారు. మహారాష్ట్ర ఫిర్యాదుల అనర్హత పిటిషన్లను జాప్యంచేసే ఉద్దేశ్యం లేదని, అయితే ఎవ్వరికీ అన్యాయం జరక్కుండగా పరిశీలనచేయడమే తన విధి అని పేర్కొన్నారు. ఈ అనర్హత పిటిషన్లపై తన విచారణ పరిశీలనచేసేందుకు వారంరోజుల్లోపు సుప్రీంకు వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షాఇండే ఆయన వర్గం ఎమ్మెల్యేలపై థాకరే వర్గీయులు అనర్హత పిటిషన్లు దాఖలుచేసిన సంగతి తెలిసిందే. అయితేసుప్రీం వ్యాఖ్యలపట్ల తనకు అంతగా అవగాహన లేదని, అయితే జాప్యం చేయాలన్న ఉద్దేశ్యం తనకు లేదని, అలాగే హడావిడిగా నిర్ణయాన్ని ప్రకటించి ఎవరికైనా అన్యాయం చేయడం తనకు నచ్చదని అన్నారు. నిర్ణీత గడువులోపు పిటిషన్లపై తన అభిప్రాయం చెప్పాలని సుప్రీం చేసిన వ్యాఖ్యలపై స్పీకర్ స్పందిస్తూ సాధ్యమైనంత త్వరగానే ఈ పిటిషన్లపై నిర్ణయం తీసుకుంటామని, అయితే అందుకు రాజ్యాంగపరంగా ఉన్న నియమనిబంధనలకు లోబడి ఉంటుందని స్పీకర్ అన్నారు. తనకు సుప్రీం కోర్టు ఉత్తర్వుల కాపీ అందలేదని, కోర్టులో ఏంజరిగిందన్నది తనకు సమాచారం రాలేదని, ఉత్తర్వుల్లోని వివరాలు కూడా తనకు తెలియదని, కోర్టు ఉత్తర్వులు అందిన తర్వాత మాత్రమే తాను స్పందించగలనని నర్వేకర్ అన్నారు. స్పీకర్ హోదాలో తాను చేయదగినదంతా చేస్తానని చెపుతూ ఎన్ని పిటిషన్లు అందాయన్న అంశాన్ని దాటవేసారు.



# లంచం పంపకాలపై గొడవ నడిరోడ్డుపై కొట్టుకున్న బీహార్ పోలీసులు

**బీహార్, సెప్టెంబరు 19:** జనాల వద్ద నుంచి వసూలు చేసిన లంచం పంపకాల విషయంలో ఇద్దరు పోలీసుల మధ్య వివాదం చోటు చేసుకుంది. బీహార్‌లోని నలంద జిల్లాలో ఈ ఘటన జరిగింది. మాటామాటా పెరగడంతో హైవేపైనే తమ వాహనాన్ని ఆపి ఇద్దరూ కిందకు దిగారు. ఆపై రోడ్డుపైనే ఒకరినొకరు కొట్టుకున్నారు. చొక్కాలు పట్టుకుని మరీ పోలీసులు కొట్టుకుంటుండడంతో హైవేపైన వెళుతున్న వాహనదారులు కూడా ఆగి చోద్యం చూశారు. చుట్టూ గుమిగూడిన వాళ్లు వారిస్తున్నా పోలీసులు వినిపించుకోలేదు. ఒకరేమో వాహనంలోని లాఠీని తీసుకొచ్చి కొట్టేందుకు ప్రయత్నించగా, మరో పోలీసు ఆ పక్కనే ఉన్న చెట్టు కొమ్మను విరిచి దాడికి ప్రయత్నించాడు. ఇదంతా అక్కడున్న వారు తమ మొబైల్స్‌లో చిత్రించి సోషల్ మీడియాలో పెట్టడంతో అదికాస్తా వైరల్‌గా మారింది. పోలీసుల ప్రవర్తనపై నెటిజర్లు మండిపడుతూ కామెంట్లు పెడుతున్నారు. సోషల్ మీడియా ద్వారా విషయం బయటకు రావడంతో బీహార్ పోలీస్ ఉన్నతాధికారులు స్పందించారు. రోడ్డు మీద కొట్టుకున్న ఆ పోలీసులు ఇద్దరిపైనా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే వారిద్దరినీ పోలీస్ సెంటర్‌కు పలిపించామని, విచారణ జరిపి ఇద్దరిపైనా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అయితే ఆ పోలీసులు ఇద్దరినీ వెంటనే సస్పెండ్ చేయాలని కొంతమంది నెటిజన్లు డిమాండ్ చేస్తుండగా, మరికొందరు మాత్రం వారిద్దరినీ శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించాలని అంటున్నారు. మరో యూజర్ మాత్రం బీహార్ పోలీసులకు ఇలాంటి వారి వల్లే చెడ్డపేరు వస్తోందని విమర్శించాడు.



# అదృశ్యమైన ఫైటర్ జెట్ విమాన శకలాలు గుర్తింపు

**వాషింగ్టన్, సెప్టెంబరు 19:** అమెరికాలోని సౌత్ కరోలినాలో సోమవారం కూలిపోయిన ఎఫ్-35బి ఫైటర్ జెట్ నుంచి శిథిలాలను కనుగొన్నట్లు యుఎస్ మిలిటరీ తెలిపింది. ఎఫ్-35బి లైట్నింగ్ ఈ ఫైటర్ జెట్ వందల కోట్ల విలువ ఉంటుందని అధికారులు తెలిపారు. ఆదివారం సౌత్ కరోలినాలోని బ్యూఫోర్ట్ ఎయిర్‌స్టేషన్ నుంచి బయల్దేరిన ఫైటర్ జెట్ సడెన్‌గా కనిపించకుండా పోయింది. తప్పి పోయిన ఈ మల్టీ మిలియన్ డాలర్ల విమానాన్ని కనుగొనడంలో సాయం చేయాలని అమెరికా మిలిటరీ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దీంతో అధికారులపై విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు విలియమ్స్ బర్గ్ కౌంటీలోని స్టకీకి సమీపంలోని అడవులపై ఫైటర్ జెట్ వెళ్లినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ సైట్‌లు పేర్కొన్నాయి. అధికారులు గాలింపు చేపట్టగా, విమానం శకలాలను గుర్తించారు. అయితే ఫైటర్ జెట్ కూలిపోవడానికి ముందే అందులోని పైలట్ పారాషూట్ కిందికి దూకినట్లు అధికారులు తెలిపారు.

అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగానే ఫైటర్ జెట్ శకలాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. కరాగా ఈ ఫైటర్ జెట్ విమానం చాలా ఆధునాతన టెక్నాలజీతో రూపొందించారు. ఇందులో అధునాతన ఫీచర్లు. రాడార్ గుర్తించకుండా ఉండే వ్యవస్థలు ఉన్నా యి. ఫైటర్ జెట్ తప్పిపోవడంపై విమర్శలు వచ్చాయి.

# ఆస్ట్రేలియా ఆసుపత్రి నుంచి 5 వేల కోట్ల పరిహారం కోరిన ఎన్నారై, కోర్టులో చుక్కెదురు

**మెల్‌బోర్న్, సెప్టెంబరు 19:** భార్య సిజేరియన్ ఆపరేషన్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు తనను ప్రోత్సహించి మానసిక వ్యాధి బారిన పడేలా చేసిన ఆస్ట్రేలియా ఆసుపత్రిపై ఓ ఎన్నారై కేసు వేశారు. తనకు పరిహారం కింద రూ.5వేల కోట్లు చెల్లించాలంటూ రాయల్ విమెన్స్ ఆసుపత్రిని అనిల్ కొప్పుల డిమాండ్ చేశారు. అయితే న్యాయస్థానం ఆయన పిటిషన్‌ను తాజాగా కొట్టేసింది. 2018లో ఆ ఆసుపత్రిలో అనిల్ భార్యకు సిజేరియన్ ఆపరేషన్ జరిగింది. ఈ సందర్భంగా రక్త మాంసాలు, అంతర్గత అవయవాలు వీక్షించిన తాను సైకోసిస్ బారిన పడ్డానని అనిల్ చెప్పు కొచ్చారు. ఆ తరువాత కాపురం కూలిపోయిందని ఆరోపించారు. ఆసుపత్రి తన విధి నిర్వహణలో విఫలమైందని తన మానసిక ఆరోగ్యం దెబ్బతినేలా చేసిందన ఆరోపిస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అనిల్‌కొప్పుల ఆరోపణలను విక్టోరియా రాష్ట్ర సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఆయన వ్యవస్థను దుర్వినియోగం పరిచాడని అభిప్రాయపడింది. ఆసుపత్రి చర్య కారణంగా పిటిషనర్‌కు వాస్తవిక నష్టం ఏదీ వాటిల్లలేదని పేర్కొంది. పిటిషనర్ ఆర్థికంగా నష్టపోలేదని చట్టప్రకారం అతడి మానసిక గాయం తీవ్రమైనదిగా పరిగణించలేమంటూ అతడి పిటిషన్‌ను కొట్టేసింది. భార్యల ప్రసవాలను భర్తలు ప్రత్యక్షంగా వీక్షించడం పాశ్చాత్య సంస్కృతిలో ఒక భాగం. సిజేరియన్ లేదా సాధారణ డెలివరీలను భర్తలు దగ్గరుండి చూసేందుకు అక్కడి ఆసుపత్రులు అనుమతిస్తాయి. భార్య బిడ్డకు జన్మనివ్వడం ప్రత్యక్షంగా చూశాక చాలా ప్రభావితమయ్యామని అక్కడి వారుచెబుతుంటారు.



# మహిళా రిజర్వేషన్ బిల్లుపై గతంలోనే మోడీకి రాహుల్ లేఖ: జైరాం రమేష్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఈ బిల్లు చరిత్రను ట్విటర్ వేదికగా పంచుకున్నారు. అంతేకాకుండా గతంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈ అంశంపై ప్రధాని నరేంద్రమోడీకి రాసిన లేఖను కూడా ఆయన షేర్ చేశారు. 2018లో రాసిన ఈ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంతకీ ఆ లేఖలో ఏముందంటే మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ ఆమోదించాల్సిన సమయం వచ్చింది. ఈ విషయంలో ప్రధానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుంది. ఆనాడు బిజెపి మద్దతుతో ఎగువసభలో బిల్లుకు ఆమోదం లభించింది. అప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్న అరుణ్‌జట్లీ దీనిని ఒక చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. మహిళలకు సాధికారత కల్పించే ఈ అంశంపై మనం కలిసి నిలబడదాం. రాజకీయాలకు అతీతంగా ముందుకుసాగుదాం. ఈ ముఖ్యమైన సందేశాన్ని యావత్ దేశానికి చాటి చెబుదాం అని రాహుల్ లేఖలో పేర్కొన్నారు. మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలనేది కాంగ్రెస్ చిరకాల డిమాండ్. కేంద్ర కేబినెట్ నిర్ణయాన్ని పార్టీ స్వాగతిస్తోంది. ఇందుకు సంబంధించి మిగిలిన వివరాల కోసం ఎదురు చూస్తున్నాం. రహస్యంగా కాకుండా అఃలపక్ష సమావేశంలో దీనిపై చర్చలు జరిపి ఏకాభిప్రాయం సాధించి ఉంటే బాగుండేది అని జైరాం రమేష్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. బిల్లుకు ఆమోదం లభించడంపై కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఇది మాది అని సమాధానమిస్తూ పార్లమెంట్‌లోకి వెళ్లిపోయారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటిది కాదు. ఈ బిల్లును 1996లో హెచ్‌డి దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం తొలుత లోక్‌సభలో ప్రవేశపెట్టింది. తర్వాత వాజ్‌పేయి, మన్మోహన్‌సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ప్రవేశపెట్టినప్పటికీ ఈ బిల్లు అమోదానికి నోచుకోలేదు. చివరకు ఈ బిల్లు 2010లో రాజ్యసభ ఆమోదం పొందినా లోక్‌సభలో మాత్రం పెండింగులోనే ఉండిపోయిన విషయం తెలిసిందే.

# పెరూలో ఘోర రోడ్డు ప్రమాదం - 24 మంది మృతి

**లీమా, సెప్టెంబరు 19:** దక్షిణ అమెరికా దేశం పెరూలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. పెరూలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో దాదాపు 24 మంది మృతి చెందగా మరో 35 మంది వరకు తీవ్రంగా గాయపడ్డారు. కాగా ప్రయాణికులతో వెళుతున్న ఓ బస్సు కొండపై నుంచి లోయలోకి దూసుకెళ్లిన కారణంగా ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే, ఆండెస్ పర్వతాల మీదుగా హుయాన్యాయో నుంచి హువాంటా వెళ్తుండగా, అదుపు తప్పిన బస్సు ఒక్కసారిగా 200 మీటర్ల లోతులో ఉన్న లోయలో పడింది. ఈ ప్రమాదం ఘటనలో దాదాపు 24 మంది మృతి చెందగా, మరో 35 మంది వరకు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు ఆ దేశ ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇక ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసు, ఆరోగ్య శాఖ సిబ్బంది ఘటనా స్థలికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా, గత నెలలో కూడా ఇదే ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆనాటి ప్రమాదంలో 13 మంది చనిపోయారు. పెరూలో సరైన రోడ్డు సదుపాయాలు లేక ప్రమాదాలు జరగడం సర్వసాధారణమైంది. ఇక్కడ రాత్రిపూట, పర్వతాల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# మద్యం అక్రమ తయారీ,రవాణాదారులను కఠినంగా శిక్షిస్తాం: సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి

## - గంజాయి.ఇతర మాదక ద్రవ్యాలకు విద్యార్థులు ప్రభావితం కాకుండా చర్యలు

## - విద్యాసంస్థల సమీపంలో నిఘా కీలకంగా ఉండాలి

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** గంజాయి,ఇతర మత్తు పదార్థాల విక్రయాలపై పూర్తి దృష్టి పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేసారు.గంజాయి,మాదక ద్రవా ్యలపై వచ్చే సమాచారాన్ని సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేసినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఆయా క్రిమినల్ ఘటనల్లో మత్తుపదార్థాలు వాడిన నిందితులను గుర్తిస్తే,వారి ఎవ్వరు వాటిని అందజేసారనే అంశంపై పరిశోధన జరగాలన్నారు.ఇటువంటి కేసుల్లో అలసత్వం వహిస్తే పరిస్థితి సంక్లిష్ఠంగా మారుతుంది కాబట్టి, నియంత్రణ దిశలో తీవ్ర చర్యలు చేపట్టాలని స్పష్టం చేసారు. రాష్ట్రంలో దశలవారిగా మద్యనిషేదాన్ని అమలు చేస్తామన్న వాగ్దానానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని .అక్రమ మద్యం,మాదక ద్రవ్యాలు విషయంలో ఆయా అధికారయంత్రాంగ సమన్వయంతో ఉండాలన్నారు.వీటి సంబంధించి వచ్చే ఫిర్యాదులపై ఎక్సైజ్, పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.గ్రామ సచివాలయ పరిధిలోని అధికారయంత్రాంగం, మహిళా పోలీసులు ఈ విషయంలో నిత్యపర్యవేక్షణ కలిగి ఉండాలన్నారు.విద్యాసంస్థల వద్ద నిరంతర నిఘా ఉండాలన్నారు.అంతేకాకుండా నిర్దేశిత నిబంధనలను అనుసరించి విద్యాసంస్థలకు దూరంగా పొగాకు ఉత్పత్తుల అమ్మకం దుకాణాలుండాలన్నారు.విద్యాసంస్థల వద్ద మాదకద్రవ్యాలు తీసుకుంటే కలిగి నష్టాన్ని వివరిస్తూ పోస్టర్లు.హోర్డింగ్‌లు



ఉండాలన్నారు.అక్రమ మద్యం అమ్మకాలున్నట్లు సమాచరం వున్న ప్రాంతాల్లో నిఘా అవసరం ఉందన్నారు.మన రాష్ట్రంలో ప్రభుత్వం మద్యం దుకాణాలు నిర్వహిస్తున్న క్రమంలోఓ గతంలో కన్నా మద్యం అమ్మకాలు గణనీయంగా తగ్గాయన్నారు.గతంలో ఎన్నడులేని రీతిలో మద్యం అక్రమరవాణాదారులపై కఠినమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.నాటు సారా తయారీదారులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నామన్నారు.నాటుసారా అమ్మకం దారులు తిరిగి ఆ వైపు దృష్టిపెట్టకుండా, ప్రత్యామ్నయ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.మద్యాన్ని దశల వారిగా నియంత్రించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలను చేపట్టిందన్నారు.గంజాయి సాగు,రవాణాపై ఉక్కుపాదం మోపుతామన్నారు.మద్య నియంత్రణలో భాగంగానే ధరలు పెంచామన్నారు.మూడింట ఒక వంతు దుకాణాలను మూసివేయించామన్నారు.బెలు ్ట దుకాణాలను పూర్తి మూసి వేయించా మన్నారు. గ్రామాల్లో అక్రమ మద ్యం,నాటు సారా అమ్మకాలను నియంత్రించే దిశలో మహిళా పోలీసులు కృషి చేస్తున్నారన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని అనుసరించి అధికారంలోకి రాగానే మద్య నిషేదాన్ని అమలు చేస్తున్నామన్నారు. మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారు.మద్యం ధరలు పెంచినందునే అనేక మంది తాగుడుకు దూరమయ్యారన్నారు.మద్యనిషేదాన్ని అమలు చేసే క్రమం తీసుకున్న చర్యల్లో భాగంగా మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూములను తీసివేసామన్నారు.దీని వలన లిక్కరు,బీరు అమ్మకాలు తగ్గాయన్నారు..ఇటువంటి సందర్భంలో అక్రమంగా రవాణా అవుతున్న మద్యాన్ని.మద్యం తయారీని అడ్డుకోవాలన్నారు.బాధ్యులపై కఠినమైన చర్యలను తీసుకోవాలన్నారు.ఇసుక విషయంలో అత్యంత పారదర్శకంగా అమ్మకాలు జరగాలన్నారు.ఇసుకనుఅధిక ధరలకు విక్రయిస్తే తీసుకునే చర్యలు కఠినంగా ఉండాలన్నారు,వర్షాలు తగ్గుముఖం పట్టగానే మరిన్నీ ఇసుక రీచ్‌లు,డీపోలు సంఖ్యను పెంచాలన్నారు.ఎస్ఈబీ కాల్‌సెంటర్ నంబరుపై బాగా ప్రచారం చేయాలన్నారు. అధిక రేట్లకు ఎవరైనా ఇసుకను విక్రయిస్తే వెంటనే వినియోగదారులు ఎస్ఈబీ కాల్‌సెంటరుకు కాల్ చేసే విధంగా ప్రచారం జరగాల్సి వుందన్నారు.ఈ నెంబరుకు వచ్చే కాల్స్‌పై అధికారులు తక్షణం స్పందించాన్నారు.ఇసుక రీచ్‌లు వున్న ప్రతి జిల్లా ్లలోను ఈ నెంబరు గురించి ప్రచారం జరగాలన్నారు.జిల్లా కలెక్టర్లు,ఎన్‌ఫోర్సు మెంట్ అధికారులు నిరంతరం ఈ రీచ్‌లపై దృష్టి పెట్టాలనా ్నరు,ఇందు కోసం ప్రత్యేకంగా నిర్దేశించిన ఎస్ఈబీ అధికారులు చురుగ్గా,అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.జిల్లాలో ఇసుకధరలకు సంబంధించి ఎప్పటికప్పుడు అడ్వర్టైజ్‌మెంట్లు ఇవ్వాలన్నారు..ఇసుక అక్రమ రవాణా విషయంలో ఎంతమాత్రం సహించేది లేదన్నారు.రాష్ట్రంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఏ కాలేజీలోనైనా డ్రగ్స్‌కు సంబంధించిన ఉదాంతాలు కన్పిస్తే.అక్కడ ప్రత్యేక దృష్టిపెట్ట ్టలన్నారు.

## ఎంఎన్‌జె కేన్సర ఆస్పత్రిలో రోబోటిక్ సర్జికల్ సిస్టం ప్రారంభం

**హైదరాబాద్(మెహిదీపట్నం), సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునాత



రోబోటిక్ సర్జికల్ సిస్టంను ప్రారంభిస్తున్న వైద్య శాఖ మంత్రి హరీశ్‌రావు

సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. ఎం.ఎన్.జె కేన్సర్ ఆసు పత్రుల్లో రూ.32 కోట్ల 50 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఆధునాతన రోబోటిక్ సర్జికల్‌సిస్టంతో పాటు లాప్రో స్కోపిక్ ఎక్విప్‌మెంట్ ప్రారంభోత్స వానికి మంత్రి హరీశ్‌రావుతోపాటు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు, టిఎస్ఎంఎస్ ఐడిసి చైర్మన్ శ్రీనివాస్, నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుసేన్ మెరాజ్‌లు ముఖ్యఅతి థులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రిలో కేవలం 3 ఓటిలు మాత్రమే ఉండేవని అవి కూడా దాదాపుగా 60 సంవత్సరాల క్రితం నిరిమంచినవని గుర్తు చేశారు. వాటిని కొత్తగా నిర్మించాలనే ఆలోచన గత ప్రభుత్వాలకు రాకపోవడం దుర దృష్టకర మన్నారు. తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఎంఎన్‌జె ఆసుపత్రి స్వరూపం మారిందనానరు.

## పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోన్న జిహెచ్‌ఎంసి

### సిడబ్ల్యుసి సమావేశాల సందర్భంగా కట్టిన ఫ్లెక్సీలకు చలానాపై విహెచ్ మండిపాటు

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** సిడబ్ల్యుసి సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ నేతలు కట్టిన ఫెక్సీలకు జిహెచ్‌ఎంసి నోటీసులు ఇవ్వడం దుర్మార్గం అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రాష్ట్రానికి వస్తే మా నాయకులు స్వాగతం చెప్పడం తప్పా అంటూ ప్రశ్నించారు. ఇది పూర్తి రాజకీయ కక్ష సాధింపు చర్య అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఫెక్సీలు కట్టడం లేదా అన్నారు. జిహెచ్‌ఎంసి పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. మాకు ఇచ్చిన ఛలానాలను వాపస్ తీసుకోవాలన్నారు. లేకపోతే జిహెచ్‌ఎంసి ముందు ధర్నా చేస్తామన్నారు. దీనిపై హైకోర్టు వెళ్తామన్నారు. మాకు అన్యాయంగా ఛలానాలు వేశారన్నారు. విజయభేరి సభ కోసం బ్యానర్లు కట్టుకుంటే రూ.5000, రూ.10వేల జరిమానాలు విధించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు రూ.2.95లక్షల జరిమానాలు వేశారన్నారు. మున్సిపాలిటీలలో డబ్బులు లేవా అన్నారు. నాంపల్లి దర్గా దగ్గర కూర్చునుఇ అడగండి, మేము డబ్బులు వేస్తామన్నారు. మంత్రులు జన్మదినోత్సవాలు, బిఆర్ఎస్ సభలకు పెద్ద పెద్ద కటౌట్‌లు కడితే ఎందుకు ఫైన్ వేయరన్నారు. నిజాం సరెండర్ అయిన రోజు ప్రజల మీద జరినామాలు వేసుడు ఏందన్నారు. వారం రోజుల్లో రద్దు చేయాలని, లేకపోతే కార్పోరేషన్ ముందు ధర్నా చేస్తామన్నారు. జైలుకు అయినా వెళ్తాం, ఛలనా కట్టేది లేదన్నారు. చలనా అడగడానికి వస్తే తిరబడాలన్నారు.

## మహిళా బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** చట్ట సభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు తెలుపాలని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. మహిళా అభ్యున్నతికి మోడి ప్రభుత్వ ఎన్నో పథకాలు తీసుకుని వచ్చిందన్నారు. బిల్లును వ్యతిరేకించిన వారికి రానున్న రోజుల్లో రాజకీయంగా పుట్టగతులు ఉండవన్నారు. బిఆర్ఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే నరేంద్రమోడి తెచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా ఓటు వేయాలన్నారు. బిఆర్ఎసన పార్టీ చెప్పే దానికి చేసే దానికి పొంతన ఉండదన్నారు. మహిళా రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసే బిఆర్ఎస్ మహిళల కోసం ఎన్ని సీట్లు కేటాయించిందో ప్రజలకు తెలుసునన్నారు. కెసిఆర్ మొదటి కేబినెట్‌లో కనీసం ఒక్క మహిళా మంత్రి కూడా లేరన్నారు. మీరు మహిళా బిల్లు మా పోరాటం వల్లే అని చెప్పుకోవడం హాస్యాస్పదం అన్నారు. గతంలో యుపిఏ హయాంలో బిల్లును ప్రవేశపెట్టినప్పుడు దాని మిత్రపక్షాలే ఈ బిల్లును అడ్డుకున్నారయన్నారు. రాజ్యసభలో ఏఐసిసి అధినేత మల్లిఖర్చున ఖర్గే మాటలు కాంగ్రెస్ చిత్తశుద్ధి ఏమిటో నిరూపిస్తుందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లు తప్పకుండా ఆమోదం పొందుతుందన్న ధీమాను వ్యక్తం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న గుర్దీప్‌సింగ్ సఫల్

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### సిడబ్ల్యుసి సభ్యుడు గుర్దీప్‌సింగ్ సఫల్

**సంగారెడ్డి బ్యూరో సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణరాష్ట్ర ప్రజల ఆశయాలు,ఆకాంక్షలు, వారి స్వప్నాలను సాధ్యం చేయడం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్య మవుతుందని కాంగ్రెస్ వర్కింగ్ కమీటి సభ్యులు గుర్థీప్‌సింగ్ సఫల్ అన్నారు. సోమవారం సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఎఐసిసి సభ్యులు జె.కుసుమ కుమార్‌లతో కలిసి ఆయన మాట్లాడారు.విజయభేరి సందర్భంగా ఇచ్చిన 6గ్యారంటి కార్డుల హామీలను తెలంగాణ రాష్ట్రంలో ఆమలుచేసి చూపుతామని అన్నారు. ఇప్పటికే, చత్తిస్‌ఘడ్, కర్ణాటక,రాజాస్తాన్ రాష్ట్రాలలో పార్టీఇచ్చిన హామీలను ఆమలు చేశామని గుర్తుశారు.గృహలక్ష్మి పథకంతో మహిళలకు నెలకు 2500వందలు నగదు,రాష్ట్రరోడ్డు రవాణసంస్థ బస్సులలో రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణ సౌకర్యం,అర్హులైన పేదలకు ఇంటిస్థలం,ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇంటి నిర్మాణం కోరకు 5లక్షలు ఆర్థీక సహాయం,యువవికాసం పథకం ద్వారా పేదపిల్లల విదేశి చదువులకు 5లక్షల విద్యా భరోసాకార్డు,రైతు భరోసా పథకంతో రైతులకు పంటసహాయం ద్వారా 15వేల,కౌలురైతులకు 12వేల ఆర్థీక సహాయం,10లక్షల ఉచిత వైద్యసౌకర్యం,పెన్షన్ 4వేలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.గృహజ్యోతి పథకం ద్వారా 200యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలోని ప్రతిమండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాలలు ఏర్పాటు చేస్తామని అన్నారు.వరి మద్దతుధరపై 500 రుపాయాలు బోనస్ ఇస్తామని అన్నారు.మతవిద్వేషాలతో మతరాజకీయాలతో బిజెపి, రాజకీయ లబ్ధి పొందుతుందని విమర్శించారు. బిఆర్ఎస్,బిజెపి, ఎంఐఎంలు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాకుండా, లోపాయికారి ఒప్పందాలతో పనిచేస్తూన్నాయని ఆరోపించారు.బిఆర్ఎస్ హయంలో కెసిఆర్ కుటుంభం లాభపడిందని,బిజెపి పాలనలో ప్రధాని మిత్రులు ప్రయోజనం పోందారని అరోపించారు. తెలంగాణ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో 8వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ గ్యారంటి కార్డుల హామీని వందరోజుల్లో ఆమలుచేస్తామని గుర్తుచేశారు. పథకాల ఆమలుతీరును గణాంకాలతో సహ ప్రజలకు వివరిస్తామని అన్నారు.

## మహిళా రిజర్వేషన్ అమలులో ప్రధానికి చిత్తశుద్ధి లేదు

### కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** మహిళా రిజర్వేషన్ అమలు విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడికి చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మహిళా ఓటర్ల శాతమే ఎక్కువ ఉందని, అందుకే మహిళా లోకాన్ని మభ్యపెట్టేందుకు మోడి జిమ్మిక్కు చేస్తున్నారన్నారు.
మహిళా లోక మోడిని ఎప్పటికీ క్షమించదన్నారు. మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన వాళ్ల మీద చర్యలు తీసుకోలేదని మోడీ డబుల్ ఇంజన్ సర్కార్ మహిళా లోకాన్ని ఉద్ధరిస్తది అనుకోవడం మూర్ఖత్వమే అవుతుందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పాసైనా అమలు చేసేందుకు జనాభా గణన అవసరం అన్నారు. ఈ విషయం తెలిసి కూడా జనాభా గణన చేపట్టకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు అనే పేరుతో కొత్త నాటకానికి మోడి తెరలేపారన్నారు.
2030లో చేపట్టే జనగణన ఆధారంగా మహిళా రిజర్వేషన్ అమలు చేసే ఉద్దేశ్యం ఉన్నప్పుడు ముందుగా జనగణన చేపట్టి ఉండాల్సిందన్నారు.
మోడీ మాయమాటలను ఎవరూ నమ్మరని, రాబోయే ఎన్నికల్లో మహిళాలోకం ఆగ్రహానికి మోడీ గురికాకతప్పదన్నారు.

## కేంద్రంలో మోడీ, తెలంగాణలో కెసిఆర్‌ది అవినీతి పాలన

### కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలతో బిజెపి, బిఆర్‌ఎస్‌కు వణుకు

### పంజాబ్ పిసిసి అధ్యక్షుడు అమరేందర్‌సింగ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కాళేశ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతల పథకంలో సిఎం కెసిఆర్ పెద్ద మొత్తంలో డబ్బులు దోచుకున్నారని పంజాబ్ పీసీసీ అధ్యక్షుడు అమరేందర్‌సింగ్ ఆరోపించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం టీపీసీసీ అధికార ప్రతినిధి పూజల హరికృష్ణ, పీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం, టీపీసీ చేనేత విభాగం చైర్మన్ గూడూరి శ్రీనివాస్(ఎస్టీడి) తదితరులతో కలిసి 28వ వార్డు ముర్షద్‌గడ్డలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, తెలంగాణలో సిఎం కెసిఆర్ అవినీతి పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఏర్పాటు చేసిన విషయం మరిచిపోవద్దన్నారు.
కాంగ్రెస్ విజయభేరీ సభలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలతో బిజెపి, బిఆర్ఎస్‌లో వణుకు ప్రారంభమైందన్నారు.



మీడియా మాట్లాడుతున్న పంజాబ్ పిసిసి అధ్యక్షుడు అమరేందర్‌సింగ్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడింది తప్ప ప్రజలకు ఒరిగిందేమిలేదన్నారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, చంద్రశేఖర్‌రెడ్డి, బొమ్మల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**ప్రధాని మోడీ ప్రసంగంలో వక్రీకరణ: మాజీ మంత్రి పొన్నాల**

భారతదేశ నిర్మాణంలో కాంగ్రెస్ పాత్ర కీలకం అని, కానీ ప్రధానమంత్రి నరేంద్రమోడి తన ప్రసంగంలో పూర్తి వక్రీకరణ కనపడుతుందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి సెక్రటరీ కోట్ల శ్రీనివాస్ కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య తరువాత మరొకొత్త భవన్‌లోకి పార్లమెంటులోకి వెళ్లే సమయాన్ని ఒక చారిత్రక ఘట్టంగా చూశామన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా మోడి ప్రభుత్వ ఎంతో ప్రగతిని సాధించిందని చెప్పుకోవడం సరికాదన్నారు. ఏ అంశంపైనా అయినా నేను చర్చకు సిద్ధమన్నారు. 2014లో 6.77 వృద్ధి రేటు ఉంటే ప్రస్తుతం 5.3శాతం ఉందన్నారు. దేశంలో చంద్రయాన్ కంటే ముందు ప్రయోగాలకు ముందు మంగళ్‌యాన్ ప్రయోగం ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు.

## మహిళా బిల్లుపై కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ద్వంద్వ విధానాలు సరికాదు

### ● బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ద్వంద్వ విధానాలను మానుకోవాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ సూచించారు. ఈ మేరకు మంగళవారం ఒకన ప్రకటన విడుదల చేశారు. పార్టీలు రాబోయే ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కేటాయించి, ఆయా పార్టీలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం పట్ల సంతోషంగా ఉందన్నారు. నఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్రమోడికి దన్యవాదాలు తెలిపారు. మహిళా బిల్లు విషయంలో బిజెపికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. మహిళకు రిజర్వేషన్లు కల్పించాలనే ఆలోచన దాదాపు ఐదు దశాబ్దాల నాటిదన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరి కారణంగా మూడు దశాబ్దాలుగా బిల్లు ఆమోదానికి నోచుకోకపోవడం దారుణం అన్నారు. నరేంద్రమోడి ఆధ్వర్యంలో ఎన్‌డిఏ కూటమికి పార్లమెంటులో పూర్తిస్తాయిలో మెజారిటీ ఉన్నందున మహిళా బిల్లు ఆమోదం పొందడం ఖాయం అన్నారు. కాంగ్రెస్‌తో సహా విపక్షాలన్నీ వ్యతిరేకించినా బిల్లును అడ్డుకోవడం అసాధ్యం అన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును వ్యతిరేకించి ఎంఐఎం పార్టీ మహిళా ద్రోహి పార్టీ చరిత్రలో మిగిలిపోతుందన్నారు.

## ఆరు హామీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్

### అలవికాని వాగ్దానాలతో అధికారం దక్కించుకోవాలని కుట్రలు

### బిజెపి, ప్రధాని మోడీపై రాహుల్‌గాంధీ విషప్రచారం: బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

### పిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళా నేతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో సహా ఇతర నాయకులు తెలంగాణాకు ఆరు గ్యారెంటీలు అంటూ ప్రకటించడం తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేయడంలో భాగమేనంటూ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. అలవికాని హామీలతో మోసం చేసి అధికారం దక్కించుకోవాలనే కుట్ర చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో భారత ఖ్యాతి విశ్వవ్యాప్తమవుతుంటే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి, జిహెచ్ఎంసి మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి, అధికార ప్రతినిధులు విఠల్, రాకేష్‌రెడ్డి, సంతప్ప, కార్యవర్గసభ్యులు రాజవర్ధన్‌రెడ్డి, సునీతారెడ్డిలతో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ బిజెపి వైషమ్యాలు సృష్టిస్తోందంటూ రాహుల్‌గాంధీ విమర్శలు చేశారన్నారు. మోడిపై విష ప్రచారం చేశారు.
జి-20 సమావేశాలతో ప్రపంచవ్యాప్తంగా భారతఖ్యాతిని చాటిని తీరును జీర్ణిఇంచుకోలేకనే కాంగ్రెస్ విషం చిమ్ముతోందన్నారు. దేశాన్ని అభివృద్ధివైపు నడిపిస్తూ, విశ్వగురువుగా నిలపాలనే మోడి కృషిని తట్టుకోలేపోతుందన్నారు. మతచిచ్చు, వైషమ్యాలు సృష్టించేది కాంగ్రెస్ పార్టీ అన్నారు.
సనాతన ధర్మానిది, నాలుగువేల సంవత్సరాల చరిత్ర అన్నార. అలాంటి సనాతన ధర్మాన్ని నాశనం చేయాలనే కుట్ర చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ అభివృద్ధికి ఆటంకాలు సృష్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. యుపిఏ పాలనలో ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల జాబితాలో భారత్ 11వ స్థానంలో ఇప్పుడు ఐదవ స్థానంలోకి ఎదగిదంటే కారణం నరేంద్రమోడి కృషి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార యావ తప్ప, దేశంపై ప్రేమ ఎంత ఎంత మాత్ర లేదన్నారు. తెలంగాణాకు ఆరుగ్యారెంటీలు అంటున్నారు. అవి అమలుకు నోచుకుని హామీలే అన్నారు. కర్ణాటకలో రూ.4000 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ర్పశ్నించారు. మీరు ఇచ్చిన హామీని ఎందుకు నిలబెట్టుకోలేదన్నారు. రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, చత్తీస్‌ఘడ్ లాంటి రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదన్నారు. గాంధీ పేరు పెట్టుకుని ఇన్నాళ్లు దేశాన్ని ఏలినా పేదరికాన్ని నిర్మూలించలేదన్నారు.
ముందుగా కాంగ్రెస్ మూడు గ్యారెంటీలు ఇవ్వాలన్నారు. తెలంగాణలో



కాంగ్రెస్ పార్టీ నుంచి పార్టీ మారరని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే స్కాములు ఉండవని, తెలంగాణ చరిత్రను తప్పుదారి పట్టియ్యమని ఈ గ్యారెంటీలు ఇచ్చిన తరువాత మాట్లాడాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం అణచివేసింది. ప్రజలను మోసం చేసిందన్నారు. ఎమ్మెల్సీ కవిత రాస్తేను కేంద్రం మహిళా బిల్లు పెట్టినట్లు చెబుతుందని, కవిత వ్యవహారం చూస్తే నవ్వు వస్తుందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం తోడు దొంగలు అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తే రాష్ట్రానికి తగిన న్యాయం జరుగుతుందన్నారు. ఈ సారి బిజెపి అధికారం ఇవ్వాలన్నారు. దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు చూసి బిజెపిని గెలిపించాలన్నారు.

# ఎంఎన్‌జె కేన్సర్ ఆస్పత్రిలో రోబోటిక్ సర్జికల్ సిస్టం ప్రారంభం

హైదరాబాద్(మెహిదీపట్నం), సెప్టెంబరు 19, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునాత



రోబోటిక్ సర్జికల్ సిస్టంను ప్రారంభిస్తున్న వైద్య శాఖ మంత్రి హారీశ్‌రావు

సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. ఎం.ఎన్.జె కేన్సర్ ఆసు పత్రుల్లో రూ.32 కోట్ల 50 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఆధునాతన రోబోటిక్ సర్జికల్‌సిస్టంతో పాటు లాప్రో స్కోపిక్ ఎక్విప్‌మెంట్ ప్రారంభోత్స వానికి మంత్రి హారీశ్‌రావుతోపాటు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు, టిఎస్‌ఎంఎస్ ఐడిసి చైర్మన్ శ్రీనివాస్, నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుసేన్ మెరాజ్‌లు ముఖ్యఅతి థులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హారీష్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రిలో కేవలం 3 ఓటిలు మాత్రమే ఉండేవని అవి కూడా దాదాపుగా 60 సంవత్సరాల క్రితం నిరిమంచినవని గుర్తు చేశారు. వాటిని కొత్తగా నిర్మించాలనే ఆలోచన గత ప్రభుత్వాలకు రాకపోవడం దుర దృష్టకర మన్నారు. తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఎంఎన్‌జె ఆసుపత్రి స్వరూపం మారిందనానరు.

## పక్షపాత ధోరణితో వ్యవహారిస్తోన్న జిహెచ్‌ఎంసి

### సిడబ్ల్యుసి సమావేశాల సందర్భంగా కట్టిన ఫ్లెక్సీలకు చలానాపై విహెచ్ మండిపాటు

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** సిడబ్ల్యుసి సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ నేతలు కట్టిన ఫెక్సీలకు జిహెచ్‌ఎంసి నోటీసులు ఇవ్వడం దుర్మార్గం అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రాష్ట్రానికి వస్తే మా నాయకులు స్వాగతం చెప్పడం తప్పా అంటూ ప్రశ్నించారు. ఇది పూర్తి రాజకీయ కక్ష సాధింపు చర్య అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఫెక్సీలు కట్టడం లేదా అన్నారు. జిహెచ్‌ఎంసి పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. మాకు ఇచ్చిన ఛలానాలను వాపస్ తీసుకోవాలన్నారు. లేకపోతే జిహెచ్‌ఎంసి ముందు ధర్నా చేస్తామన్నారు. దీనిపై హైకోర్టు వెళ్తామన్నారు. మాకు అన్యాయంగా ఛలానాలు వేశారన్నారు. విజయభేరి సభ కోసం బ్యానర్లు కట్టుకుంటే రూ.5000, రూ.10వేల జరిమానాలు విధించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు రూ.2.95లక్షల జరిమానాలు వేశారన్నారు. మున్సిపాలిటీలలో డబ్బులు లేవా అన్నారు. నాంపల్లి దర్గా దగ్గర కూర్చునుఇ అడగండి, మేము డబ్బులు వేస్తామన్నారు. మంత్రులు జన్మదినోత్సవాలు, బిఆర్ఎస్ సభలకు పెద్ద పెద్ద కటౌట్‌లు కడితే ఎందుకు ఫైన్ వేయరన్నారు. నిజాం సరెండర్ అయిన రోజు ప్రజల మీద జరినామాలు వేసుడు ఏందన్నారు. వారం రోజుల్లో రద్దు చేయాలని, లేకపోతే కార్పోరేషన్ ముందు ధర్నా చేస్తామన్నారు. జైలుకు అయినా వెళ్తాం, ఛలనా కట్టేది లేదన్నారు. చలనా అడగడానికి వస్తే తిరబడాలన్నారు.

## మహిళా బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** చట్ట సభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు తెలుపాలని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. మహిళా అభ్యున్నతికి మోడి ప్రభుత్వ ఎన్నో పథకాలు తీసుకుని వచ్చిందన్నారు. బిల్లును వ్యతిరేకించిన వారికి రానున్న రోజుల్లో రాజకీయంగా పుట్టగతులు ఉండవన్నారు. బిఆర్ఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే నరేంద్రమోడి తెచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా ఓటు వేయాలన్నారు. బిఆర్ఎసన పార్టీ చెప్పే దానికి చేసే దానికి పొంతన ఉండదన్నారు. మహిళా రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసే బిఆర్ఎస్ మహిళల కోసం ఎన్ని సీట్లు కేటాయించిందో ప్రజలకు తెలుసునన్నారు. కెసిఆర్ మొదటి కేబినెట్‌లో కనీసం ఒక్క మహిళా మంత్రి కూడా లేరన్నారు. మీరు మహిళా బిల్లు మా పోరాటం వల్లే అని చెప్పుకోవడం హాస్యాస్పదం అన్నారు. గతంలో యుపిఏ హయాంలో బిల్లును ప్రవేశపెట్టినప్పుడు దాని మిత్రపక్షాలే ఈ బిల్లును అడ్డుకున్నారయన్నారు. రాజ్యసభలో ఏఐసిసి అధినేత మల్లిఖర్జున ఖర్గే మాటలు కాంగ్రెస్ చిత్తశుద్ధి ఏమిటో నిరూపిస్తుందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లు తప్పకుండా ఆమోదం పొందుతుందన్న ధీమాను వ్యక్తం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న గుర్దీప్‌సింగ్ సఫల్

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### సిడబ్ల్యుసి సభ్యుడు గుర్దీప్‌సింగ్ సఫల్

**సంగారెడ్డి బ్యూరో సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణరాష్ట్ర ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు, వారి స్వప్నాలను సాధ్యం చేయడం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్య మవుతుందని కాంగ్రెస్ వర్కింగ్ కమీటి సభ్యులు గుర్థీప్‌సింగ్ సఫల్ అన్నారు. సోమవారం సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఎఐసిసి సభ్యులు జె.కుసుమ కుమార్‌లతో కలిసి ఆయన మాట్లాడారు.విజయభేరి సందర్బంగా ఇచ్చిన 6గ్యారంటి కార్డుల హామీలను తెలంగాణ రాష్ట్రంలో ఆమలుచేసి చూపుతామని అన్నారు. ఇప్పటికే, చత్తీస్‌ఘడ్, కర్ణాటక,రాజాస్తాన్ రాష్ట్రాలలో పార్టీఇచ్చిన హామీలను ఆమలు చేశామని గుర్తుశారు.గృహలక్ష్మి పథకంతో మహిళలకు నెలకు 2500వందలు నగదు,రాష్ట్రరోడ్డు రవాణసంస్థ బస్సులలో రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణ సౌకర్యం,అర్హులైన పేదలకు ఇంటిస్థలం,ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇంటి నిర్మాణం కోరకు 5లక్షలు ఆర్థిక సహాయం,యువవికాసం పథకం ద్వారా పేదపిల్లల విదేశి చదువులకు 5లక్షల విధ్యా భరోసాకార్డు,రైతు భరోసా పథకంతో రైతులకు పంటసహాయం ద్వారా 15వేల,కౌలురైతులకు 12వేల ఆర్థిక సహాయం,10లక్షల ఉచిత వైద్యసౌకర్యం,పెన్షన్ 4వేలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.గృహజ్యోతి పథకం ద్వారా 200యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలోని ప్రతిమండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాలలు ఏర్పాటు చేస్తామని అన్నారు.వరి మద్దతుధరపై 500 రుపాయాలు బోనస్ ఇస్తామని అన్నారు.మతవిద్వేషాలతో మతరాజకీయాలతో బిజెపి, రాజకీయ లబ్ధి పొందుతుందని విమర్శించారు. బిఆర్ఎస్,బిజెపి, ఎంఐఎంలు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాకుండా, లోపాయికారి ఒప్పందాలతో పనిచేస్తున్నాయని ఆరోపించారు.బిఆర్ఎస్ హయంలో కెసిఆర్ కుటుంభం లాభపడిందని,బిజెపి పాలనలో ప్రధాని మిత్రులు ప్రయోజనం పోందారని అరోపించారు. తెలంగాణ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో 8వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ గ్యారంటి కార్డుల హామీని వందరోజుల్లో ఆమలుచేస్తామని గుర్తుచేశారు. పథకాల ఆమలుతీరును గణాంకాలతో సహ ప్రజలకు వివరిస్తామని అన్నారు.

# మద్యం అక్రమ తయారీ,రవాణాదారులను కఠినంగా శిక్షిస్తాం: సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి

## - గంజాయి.ఇతర మాదక ద్రవ్యాలకు విద్యార్థులు ప్రభావితం కాకుండా చర్యలు

## - విద్యాసంస్థల సమీపంలో నిఘా కీలకంగా ఉండాలి

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** గంజాయి,ఇతర మత్తు పదార్దాల విక్రయాలపై పూర్తి దృష్టి పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేసారు.గంజాయి,మాదక ద్రవా ్యలపై వచ్చే సమాచారాన్ని సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేసినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఆయా క్రిమినల్ ఘటనల్లో మత్తుపదార్దాలు వాడిన నిందితులను గుర్తిస్తే,వారి ఎవ్వరు వాటిని అందజేసారనే అంశంపై పరిశోధన జరగాలన్నారు.ఇటువంటి కేసుల్లో అలసత్వం వహిస్తే పరిస్థితి సంక్లిష్ఠంగా మారుతుంది కాబట్టి, నియంత్రణ దిశలో తీవ్ర చర్యలు చేపట్టాలని స్పష్టం చేసారు. రాష్ట్రంలో దశలవారిగా మద్యనిషేదాన్ని అమలు చేస్తామన్న వాగ్దానానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని .అక్రమ మద్యం,మాదక ద్రవ్యాలు విషయంలో ఆయా అధికారయంత్రాంగ సమన్వయంతో ఉండాలన్నారు.వీటి సంబంధించి వచ్చే ఫిర్యాదులపై ఎక్సైజ్, పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.గ్రామ సచివాలయ పరిధిలోని అధికారయంత్రాంగం, మహిళా పోలీసులు ఈ విషయంలో నిత్యపర్యవేక్షణ కలిగి ఉండాలన్నారు.విద్యాసంస్థల వద్ద నిరంతర నిఘా ఉండాలన్నారు.అంతేకాకుండా నిర్దేశిత నిబంధనలను అనుసరించి విద్యాసంస్థలకు దూరంగా పొగాకు ఉత్పత్తుల అమ్మకం దుకాణాలుండాలన్నారు.విద్యాసంస్థల వద్ద మాదకద్రవ్యాలు తీసుకుంటే కలిగి నష్టాన్ని వివరిస్తూ పోస్టర్లు.హోర్డింగ్‌లు ఉండాలన్నారు.అక్రమ మద్యం అమ్మకాలున్నట్లు సమాచరం వున్న ప్రాంతాల్లో నిఘా అవసరం ఉందన్నారు.మన రాష్ట్రంలో ప్రభుత్వం మద్యం దుకాణాలు నిర్వహిస్తున్న క్రమంలోఁ గతంలో కన్నా మద్యం అమ్మకాలు గణనీయంగా తగ్గాయన్నారు.గతంలో ఎన్నడులేని రీతిలో మద్యం అక్రమరవాణాదారులపై కఠినమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.నాటు సారా తయారీదారులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నామన్నారు.నాటుసారా అమ్మకం దారులు తిరిగి ఆ వైపు దృష్టిపెట్టకుండా, ప్రత్యామ్నయ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.మద్యాన్ని దశల వారిగా నియంత్రించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలను చేపట్టిందన్నారు.గంజాయి సాగు,రవాణాపై ఉక్కుపాదం మోపుతామన్నారు.మద్య నియంత్రణలో భాగంగానే ధరలు పెంచామన్నారు.మూడింట



ఒక వంతు దుకాణాలను మూసివేయించామన్నారు.బెలు ్ట దుకాణాలను పూర్తి మూసి వేయించా మన్నారు. గ్రామాల్లో అక్రమ మద ్యం,నాటు సారా అమ్మకాలను నియంత్రించే దిశలో మహిళా పోలీసులు కృషి చేస్తున్నారన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని అనుసరించి అధికారంలోకి రాగానే మద్య నిషేదాన్ని అమలు చేస్తున్నామన్నారు. మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారు.మద్యం ధరలు పెంచినందునే అనేక మంది తాగుడుకు దూరమయ్యారన్నారు.మద్యనిషేదాన్ని అమలు చేసే క్రమం తీసుకున్న చర్యల్లో భాగంగా మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూములను తీసివేసామన్నారు.దీని వలన లిక్కరు,బీరు అమ్మకాలు తగ్గాయన్నారు..ఇటువంటి సందర్భంలో అక్రమంగా రవాణా అవుతున్న మద్యాన్ని.మద్యం తయారీని అడ్డుకోవాలన్నారు.బాధ్యులపై కఠినమైన చర్యలను తీసుకోవాలన్నారు.ఇసుక విషయంలో అత్యంత పారదర్శకంగా అమ్మకాలు జరగాలన్నారు.ఇసుకనుఅధిక ధరలకు విక్రయిస్తే తీసుకునే చర్యలు కఠినంగా ఉండాలన్నారు,వర్షాలు తగ్గుముఖం పట్టగానే మరిన్నీ ఇసుక రీచ్‌లు,డీపోలు సంఖ్యను పెంచాలన్నారు.ఎస్ఈబీ కాల్‌సెంటర్ నంబరుపై బాగా ప్రచారం చేయాలన్నారు. అధిక రేట్లకు ఎవరైనా ఇసుకను విక్రయిస్తే వెంటనే వినియోగదారులు ఎస్ఈబీ కాల్‌సెంటరుకు కాల్ చేసే విధంగా ప్రచారం జరగాల్సి వుందన్నారు.ఈ నెంబరుకు వచ్చే కాల్స్‌పై అధికారులు తక్షణం స్పందించాన్నారు.ఇసుక రీచ్‌లు వున్న ప్రతి జిల్లా ్లలోను ఈ నెంబరు గురించి ప్రచారం జరగాలన్నారు.జిల్లా కలెక్టర్లు,ఎన్‌పోర్సుమెంట్ అధికారులు నిరంతరం ఈ రీచ్‌లపై దృష్టి పెట్టాలనా ్నరు,ఇందు కోసం ప్రత్యేకంగా నిర్దేశించిన ఎస్ఈబీ అధికారులు చురుగ్గా,అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.జిల్లాలో ఇసుకధరలకు సంబంధించి ఎప్పటికప్పుడు అడ్వర్టైజ్‌మెంట్లు ఇవ్వాలన్నారు.ఎ.ఇసుక అక్రమ రవాణా విషయంలో ఎంతమాత్రం సహించేది లేదన్నారు.రాష్ట్రంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఏ కాలేజీలోనైనా డ్రగ్స్‌కు సంబంధించిన ఉదాంతాలు కన్పిస్తే.అక్కడ ప్రత్యేక దృష్టిపెట్టా ్టలన్నారు.

# మహిళా రిజర్వేషన్ అమలులో ప్రధానికి చిత్తశుద్ధి లేదు

## కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** మహిళా రిజర్వేషన్ అమలు విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడికి చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మహిళా ఓటర్ల శాతమే ఎక్కువ ఉందని, అందుకే మహిళా లోకాన్ని మభ్యపెట్టేందుకు మోడి జిమ్మిక్కు చేస్తున్నారన్నారు. మహిళా లోక మోడిని ఎప్పటికీ క్షమించదన్నారు. మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన వాళ్ల మీద చర్యలు తీసుకోలేదని మోడీ డబుల్ ఇంజన్ సర్కార్ మహిళా లోకాన్ని ఉద్ధరిస్తది అనుకోవడం మూర్ఖత్వమే అవుతుందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పాసైనా అమలు చేసేందుకు జనాభా గణన అవసరం అన్నారు. ఈ విషయం తెలిసి కూడా జనాభా గణన చేపట్టకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు అనే పేరుతో కొత్త నాటకానికి మోడి తెరలేపారన్నారు.

2030లో చేపట్టే జనగణన ఆధారంగా మహిళా రిజర్వేషన్ అమలు చేసే ఉద్దేశ్యం ఉన్నప్పుడు ముందుగా జనగణన చేపట్టి ఉండాల్సిందన్నారు.

మోడీ మాయమాటలను ఎవరూ నమ్మరని, రాబోయే ఎన్నికల్లో మహిళాలోకం ఆగ్రహానికి మోడీ గురికాకతప్పదన్నారు.

# కేంద్రంలో మోడీ, తెలంగాణలో కెసిఆర్‌ది అవినీతి పాలన

## కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలతో బిజెపి, బిఆర్‌ఎస్‌కు వణుకు

## పంజాబ్ పిసిసి అధ్యక్షుడు అమరేందర్‌సింగ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కాళేశ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతల పథకంలో సిఎం కెసిఆర్ పెద్ద మొత్తంలో డబ్బులు దోచుకున్నారని పంజాబ్ పీసీసీ అధ్యక్షుడు అమరేందర్‌సింగ్ ఆరోపించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం టీపీసీసీ అధికార ప్రతినిధి పూజల హరికృష్ణ, పీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం, టీపీసీ చేనేత విభాగం చైర్మన్ గూడూరి శ్రీనివాస్(ఎస్టీడి) తదితరులతో కలిసి 28వ వార్డు ముర్షద్‌గడ్డలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, తెలంగాణలో సిఎం కెసిఆర్ అవినీతి పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఏర్పాటు చేసిన విషయం మరిచిపోవద్దన్నారు.

కాంగ్రెస్ విజయభేరీ సభలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలతో బిజెపి, బిఆర్ఎస్‌లో వణుకు ప్రారంభమైందన్నారు.



మీడియా మాట్లాడుతున్న పంజాబ్ పిసిసి అధ్యక్షుడు అమరేందర్‌సింగ్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడింది తప్ప ప్రజలకు ఒరిగిందేమిలేదన్నారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, చంద్రశేఖర్‌రెడ్డి, బొమ్మల యాదగిరి తది తరులు పాల్గొన్నారు.

**ప్రధాని మోడీ ప్రసంగంలో వక్రీకరణ: మాజీ మంత్రి పొన్నాల**

భారతదేశ నిర్మాణంలో కాంగ్రెస్ పాత్ర కీలకం అని, కానీ ప్రధానమంత్రి నరేంద్రమోడి తన ప్రసంగంలో పూర్తి వక్రీకరణ కనపడుతుందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి సెక్రటరీ కోట్ల శ్రీనివాస్ కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య తరువాత మరోకొత్త భవన్‌లోకి పార్లమెంటులోకి వెళ్లే సమయాన్ని ఒక చారిత్రక ఘట్టంగా చూశామన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా మోడి ప్రభుత్వ ఎంతో ప్రగతిని సాధించిందని చెప్పుకోవడం సరికాదన్నారు. ఏ అంశంపైనా అయినా నేను చర్చకు సిద్ధమన్నారు. 2014లో 6.77 వృద్ది రేటు ఉంటే ప్రస్తుతం 5.3శాతం ఉందన్నారు. దేశంలో చంద్రయాన్ కంటే ముందు ప్రయోగాలకు ముందు మంగల్‌యాన్ ప్రయోగం ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు.

# మహిళా బిల్లుపై కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ద్వంద్వ విధానాలు సరికాదు

## ● బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ద్వంద్వ విధానాలను మానుకోవాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ సూచించారు. ఈ మేరకు మంగళవారం ఒకన ప్రకటన విడుదల చేశారు. పార్టీలు రాబోయే ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కేటాయించి, ఆయా పార్టీలు తమ చిత్తశుద్దిని నిరూపించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం పట్ల సంతోషంగా ఉందన్నారు. నఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్రమోడికి దన్యవాదాలు తెలిపారు. మహిళా బిల్లు విషయంలో బిజెపికి ఉన్న చిత్తశుద్దికి ఇది నిదర్శనం అన్నారు. మహిళకు రిజర్వేషన్లు కల్పించాలనే ఆలోచన దాదాపు ఐదు దశాబ్దాల నాటిదన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరి కారణంగా మూడు దశాబ్దాలుగా బిల్లు ఆమోదానికి నోచుకోకపోవడం దారుణం అన్నారు. నరేంద్రమోడి ఆధ్వర్యంలో ఎన్‌డిఏ కూటమికి పార్లమెంటులో పూర్తిస్తాయిలో మెజారిటీ ఉన్నందున మహిళా బిల్లు ఆమోదం పొందడం ఖాయం అన్నారు. కాంగ్రెస్‌తో సహా విపక్షాలన్ని వ్యతిరేకించినా బిల్లును అడ్డుకోవడం అసాధ్యం అన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును వ్యతిరేకించి ఎంఐఎం పార్టీ మహిళా ద్రోహి పార్టీ చరిత్రలో మిగిలిపోతుందన్నారు.

# ఆరు హామీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్

## అలవికాని వాగ్దానాలతో అధికారం దక్కించుకోవాలని కుట్రలు

## బిజెపి, ప్రధాని మోడీపై రాహుల్‌గాంధీ విషప్రచారం: బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

## పిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళా నేతలు



**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో సహా ఇతర నాయకులు తెలంగాణాకు ఆరు గ్యారెంటీలు అంటూ ప్రకటించడం తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేయడంలో భాగమేనంటూ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. అలవికాని హామీలతో మోసం చేసి అధికారం దక్కించుకోవాలనే కుట్ర చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో భారత ఖ్యాతి విశ్వవ్యాప్తమవుతుంటే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి, జిహెచ్‌ఎంసి మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి, అధికార ప్రతినిధులు విఠల్, రాకేష్‌రెడ్డి, సంతప్ప, కార్యవర్గసభ్యులు రాజవర్ధన్‌రెడ్డి, సునీతారెడ్డిలతో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ బిజెపి వైషమ్యాలు సృష్టిస్తోందంటూ రాహుల్‌గాంధీ విమర్శలు చేశారన్నారు. మోడిపై విష ప్రచారం చేశారు.

జి-20 సమావేశాలతో ప్రపంచవ్యాప్తంగా భారతఖ్యాతిని చాటిని తీరును జీర్ణిఇంచుకోలేకనే కాంగ్రెస్ విషం చిమ్ముతోందన్నారు. దేశాన్ని అభివృద్ధివైపు నడిపిస్తూ, విశ్వగురువుగా నిలపాలనే మోడి కృషిని తట్టుకోలేపోతుందన్నారు. మతచిచ్చు, వైషమ్యాలు సృష్టించేది కాంగ్రెస్ పార్టీ అన్నారు.

సనాతన ధర్మానిది, నాలుగువేల సంవత్సరాల చరిత్ర అన్నార. అలాంటి సనాతన ధర్మాన్ని నాశనం చేయాలనే కుట్ర చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ అభివృద్ధికి ఆటంకాలు సృష్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. యుపిఏ పాలనలో ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల జాబితాలో భారత్ 11వ స్థానంలో ఇప్పుడు ఐదవ స్థానంలోకి ఎదగిదంటే కారణం నరేంద్రమోడి కృషి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార యావ తప్ప, దేశంపై ప్రేమ ఎంత ఎంత మాత్ర లేదన్నారు. తెలంగాణాకు ఆరుగ్యారెంటీలు అంటున్నారు. అవి అమలుకు నోచుకుని హామీలే అన్నారు. కర్ణాటకలో రూ.4000 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ర్శించారు. మీరు ఇచ్చిన హామీని ఎందుకు నిలబెట్టుకోలేదన్నారు. రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, చత్తీస్‌ఘడ్ లాంటి రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదన్నారు. గాంధీ పేరు పెట్టుకుని ఇన్నాళ్లు దేశాన్ని ఏలినా పేదరికాన్ని నిర్మూలించలేదన్నారు.

ముందుగా కాంగ్రెస్ మూడు గ్యారెంటీలు ఇవ్వాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నుంచి పార్టీ మారరని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే స్కాములు ఉండవని, తెలంగాణ చరిత్రను తప్పుదారి పట్టియ్యమని ఈ గ్యారెంటీలు ఇచ్చిన తరువాత మాట్లాడాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం అణచివేసింది. ప్రజలను మోసం చేసిందన్నారు. ఎమ్మెల్సీ కవిత రాస్తేను కేంద్రం మహిళా బిల్లు పెట్టినట్లు చెబుతుందని, కవిత వ్యవహారం చూస్తే నవ్వు వస్తుందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం తోడు దొంగలు అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తే రాష్ట్రానికి తగిన న్యాయం జరుగుతుందన్నారు. ఈ సారి బిజెపి అధికారం ఇవ్వాలన్నారు. దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు చూసి బిజెపిని గెలిపించాలన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## రేషన్ డిపోను తనిఖీలు చేసిన డిల్లీ బృందం



శృంగవరపుకోట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఎస్.కోటలోని పుణ్యగిరిలో రేషన్‌డిపోను డిల్లీ నుంచి వచ్చిన ఎస్ఎప్ఎస్ఎకు చెందిన నోడల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు నోడల్ అధికారి డాక్టర్ రామ్అవతార్ సింగ్ రరేషన్ లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులు సక్రమంగా అందుతున్నాయో లేదోనని ఆయన అడిగి తెలుసుకున్నారు. రేషన్ సరుకులు సక్రమంగా అందుతునాన్యని పలువురు లబ్దిదారులకు ఆయనకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నోడల్ అదికారి రామ్ అవతార్‌సింగ్ మాట్లాడుతూ రేషన్ సరుకులను లబ్దిదారులకు సకాలంలో సక్రమంగా అందుతున్నాయో లేదోనని ఆయన అడిగి తెలుసుకున్నారు. రేషన సరుకులు సక్రమంగా అందుతున్నాయని పలువురు లబ్దిదారులు ఆయనకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి రామ్ అవతార్ సింగ్ మాట్లాడుతూ రేషన్ సరుకులను లబ్దిదారులకు సకాలంలో సక్రమంగా పంపిణీ చేయాలని తెలిపారు. ఈ మేరకు రేషన్ డిపో పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పౌరసరఫరాల అధికారి ఎస్.వి.వి.ఎస్ మూర్తి నోడల్ సిబ్బంది రేషన డీలర్ బుగత వెంకటేశ్వరరావు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బైకులపై టీడీపీ నిరసన ర్యాలీ

గజపతినగరం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనలో భాగంగా నియోజకవర్గ ఇన్‌చార్జి కె.ఎ.నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం బొండపల్లి మండలం మాజీ జడ్పీటీసీ బండారు బాలాజీ నేతృత్వంలో గజపతినగరంలో బైకులపై నిరసన ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో భాగంగా తొలుత అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేఖం చేసి రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలపై వినతి పత్రం ఇచ్చి అనంతరం బైకు ర్యాలీగా బోడసింగిపేటలో ఉన్నటువంటి మహంకాలమ్మ అమ్మవారి గుడికి చేరుకుని కొబ్బరికాయలతో పూజలు చేసి చంద్రబాబునాయుడు నిరసరాధిగా బయటకి రావాలని కోరుకున్నారు. తరువాత గజపతినగరం పట్టణంలో పాదయాత్ర నిర్వహించి రిలే నిరాహరదీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బండారు బాలాజీ, మండల పార్టీ అద్యక్షుడు కోరాడ కృష్ణ, మాజీ ఎ.ఎం.సి ఛైర్మన్ బుద్దరాజు నరసింహవర్మ, పార్లమెంటు తెలుగుయువత అద్యఓఉడు వేమలి చైతన్యబాబు, పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రాపాక అచ్చంనాయుడు, రాష్ట్ర బీసీ సెల్ అదికారి ప్రతినిధి తాళ్లపూడి రమణ, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధికారి ప్రతినిధి బూర్లె ఆదినారాయణ, మండల ప్రదాన కార్యదర్శి లింగమూర్తి, బోదంకి రమణ, యూనిట్ ఇన్‌చార్జిలు బొడ్డు ఉమామహశ్వరరావు, వెన్ను రామునాయుడు, గేదెల మహేశ్వరరావు, బోకుడ శ్రీను, పి.శ్రీను, రాజినాయుడు, సిడగం శ్రీను, సర్పంచ్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అద్యక్షుడు, రాష్ట్రస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడపగడపలో డిప్యూటీ సీఎం వింసా నృత్యం

సాలూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



మండలంలో పెదపదం పంచాయతీ బాగువలస గ్రామంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం వైసిపి శ్రేణులు నిర్వమించగా రాష్ట్ర డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పాల్గొన్నారు. మంగళవారం ఉదయం ఆ గ్రామానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రికి స్థానిక ప్రజలు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు తమ సాంప్రదాయ నృత్యం దింసా చేస్తుండగా వారితో పాటు రాజన్నదొర నృత్యం చేసి అక్కడ ప్రజలలో జోష్‌ను నింపారు. అనంతరం గ్రామంలో ఉన్న వృద్దులను పలకరిస్తూ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఇంటి వద్దకు వెళ్ళి వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేవో అని ఆరా తీశారు. అంతే కాకుండా రాబోవు రోజులలో ప్రభుత్వం మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తుందని అందువల్ల సీఎం జగనో మ్‌న్‌రెడ్డిని మళ్ళీ ఆశీర్వదించాలని ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర కోరారు. వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ పద్మావతి, ఎ.ఎం.సి ఛైర్మన్ బంకురు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ పూజలు

గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో గణపతి పూజలను ప్రజలు భక్తిశ్రద్దలతో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాడవాడలా గణేష్ ఉత్సవాలను భక్తులు వైభోవోపేతంగా ప్రారంభించారు. హిందువులు ప్రథమ దేవుడుగా కొలిచే వినాయ పూజలను ముందుగా తమ గృహాల్లో నిర్వహించి అనంతరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపలాల్లో జరిగిన పూజల్లో ప్రజలు పాల్గొన్నారు. మండల కేంద్రమైన గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్‌పేట గ్రామాల్లో పెద్ద సంఖ్యలో గణేస్ మండపాలను ఏర్పాటు చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అలాగే మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో కూడా ఉపాధ్యాయులు, విద్యార్థులు గణపతి పూజలను నిర్వహించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడు మృతి



దత్తిరాజేరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని మర్రివలస జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదంలో తాడి నాగేంద్ర కుమార్ (25) గుర్తు తెలియని వాహనం ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదం సోమవారం రాత్రి సంఘటన చోటుచేసుకుంటుంది. విషయం తెలిసిన ఎస్.బూర్జవలస పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు మరడాం నుంచి మర్రివలస బంధువుల ఇంటికి వెళ్ళి తిరిగి వస్తుండగాఈ ప్రమాదం జరిగిందన్నారు. మృతుడికి తండ్రి సత్యనారాయణ, తల్లి తవుడమ్మ ఒక చెల్లి ఉన్నారు. తల్లి ఆశ కార్యకర్తగా పని చేస్తూ పిల్లలను కష్టపడి చదివించి అందోచ్చిన కొడుకు మరణించాడని విషయం తెలియగానే తల్లి బోరున కన్నీరు మున్నీరైంది. ఆమెను ఆపడం ఎవరి తరం కాలేదన్నారు. కుటుంబ సభ్యులు, గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. బూర్జవలస పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టంకి పంపించనున్నారు.

## అతుకుల గతుకుల రహదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్య

గరివిడి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



గరివిడి రైల్వే వంతెన దిగువ, రైల్వే స్టేషన్ వెళ్ళే రహదారి, గర్భాం, విజయనగరం వైపు పోయే రహదారుల్లో నిత్యం ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది. ఈ రహదారుల్లో వాహనాలు నిలిచి పోవడంతో ప్రజలకు, వాహన చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు నిత్యం అనేక వాహనాలు ఈ రహదారుల్లో రాకపోకలు సాగిస్తున్నారు. రాకపోక సమయంలో ఏ వాహనమైనా మరమ్మతులకు గురైతే వాహనాలు బారులు తీరి ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది. గర్భాం రోడ్డు అతుకుల గతులకు మయమైంది. ఈ రహదారిపై ప్రయాణం నరకమే. అలాగే విజయనగరం నుంచి గర్భాం వైపుపోయే వాహనాలు గర్భాం వైపు నుంచి గరివిడి వైపు వచ్చే వాహనాలు అతుకుల గతుకుల రహదారిలో పయనిస్తూ ఉన్నాయి. ఈ వాహణ రాకపోలు సమయంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అసలే ఇరుకైన రహదారుల్లో వాహనాలు రాకపోకలు ఆపై గతుకుల మయయమైన రహదారులతో వాహనాలు ప్రమాదాల అంచున పయనంచే దుస్థితి ట్రాఫిక్ నిరోధానికి చర్యలు శూన్యం రహదారి మరమ్మతులకు స్పందన కరువు, దీంతో ఈ ప్రాంత ప్రజలు అనేక అవస్థలతో పడి లేస్తూ రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## గరుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ : జిల్లా సమన్వయ కర్త

వేపాడ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



మండంలోని బక్కునాయుడుపేట వద్ద గల గురకుల పాఠశాలను జిల్లా సమన్వయకర్త టి. పద్మజ ఆకస్మిక తనిఖీ జరిపారు. టెన్త్, ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రతిభను పరిశీలించారు. విద్యార్థుల అందించే భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులతో పాటు సహపంక్తి భోజనాలు చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్‌లో ఉన్న ఆహార దినుసులను, నాణ్యతను పరిశీలించారు. సిబ్బందితో అకడమిక్ మీటింగ్ కండక్ట చేసి ఈసారి పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. పాఠశాలల్లో ఉన్న హాస్టల్, అకడమిక్ రికార్డులన్నీ పరిశీలించారు. ఈ కార్యమ్రంలో ప్రిన్సిపాల్ టి.ఎం ఫ్లోరెన్స్, వైస్ ప్రిన్సిపాల్ ఉషారాణి పాల్గొన్నారు.

## చంద్రబాబు కోసం ప్రాణాలర్పిస్తాం : రాష్ట్ర కార్యదర్శి గొంప

శృంగవరపుకోట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



చంద్రబాబు జైల్లో నుంచి వెంటనే విడుదల చేయాలని లేకపోతే ఆయన కోసం ప్రాణాలైనా అర్పిస్తామని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంపకృష్ణ తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టు రిమాండ్‌ను ఖండిస్తూ ఎస్.కోటలోని ఆకులడిపో వద్ద నిర్వహిస్తున్న నిరసనలు ప్రజాచైతన్య రిలేనిరాహారదీక్షలు కార్యక్రమాలు ఏడోరోజు మంగళవారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా గొంపకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబును అరెస్టు చేసే సైకో సీఎం జగన్ చాలా తప్పు చేశారని ఆయన బయటకు వచ్చిన తరువాత సైకో జగన్‌కు పుట్టతులు ఉండవన్నారు. చంద్రబాబు వయస్సులోనూ రాజకీయ అనుభవంలోనూ జగన్‌కు సగం వయస్సు కూడా లేదని అలాంటి వ్యక్తిని ఎటువంటి సాక్ష్యాధారాలు లేకుండా లనిపోని కేసులు పెట్టే అక్రమ అరెస్టులకు పాల్పడటం సిగ్గు చేటని సైకో సీఎం జగన్‌పై ఆయన మండిపడ్డారు. అనంతరం అక్కడ ఉన్న వినాయక ఆలయలో చంద్రబాబు జైల్లో నుంచి విడుదల కావాలని కోరుతూ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్, మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, కొత్తవలస మండల టీడీపీ అద్యక్షుడు గొరపల్లి రాము, వేపాడ మండల టీడీపీ అధ్యక్షుడు గొంప వెంకటరావు, ఎస్.కోట నియోజకవర్గ మహిళాధ్యక్షురాలు గుమ్మడి భారతి, నియోజకవర్గ అయిదు మండలాల టీడీపీ నేతలు, కార్యకర్తలు, తెలుగు యువత, తెలుగు మహిళా తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం సన్నిధిలో పెద్దఎత్తున దీపారాధన



గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా మండలంలోని భద్రగిరిలో గల శ్రీరామలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణేస్ మండపం ఆవరణలో సోమవారం గజపతి పూజల్లో బాగంగా మహిళలు 501 దీపాలను వెలిగించి దీపారాధన చేపట్టారు. ఈ దీపారాధనతో ఆలయం అంతా వెలుగులతో వీక్షకులకు కనుల విందును చేశాయి. ఈ దీపారాధన కార్యక్రమంలో ఎల్విన్‌పేట, గుమ్మలక్ష్మీపురం గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## గతం కంటే మిన్నగా పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు

విజయనగరం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి



ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవాలను అక్టోబర్ 30,31 తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, అధికారులను ఆదేశించారు. అమ్మవారి ఉత్సవాల నిర్వహణపై కలెక్టరేట్ ఆడిటోరియంలో వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమావేశాన్ని నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతియేటా పైడితల్లి అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని చెప్పారు. ఈ సారి కూడా గతంకంటే మిన్నగా ఉత్సవానిన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని, గతంలో చోటుచేసుకున్న చిన్న చినన లోపాలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. ఈ ఏడాది కూడా విజయనగరం ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. ఈ నెల 29న వివిధ రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఆలయకమిటీ ప్రతినిధులు, జీవితకాల సభ్యులతో సమవేశాన్ని ఏరాపటు చేసి, వారందరి అభిప్రాయాలు తెలుసుకుని ఉత్సవ నిర్వహణకు ఒక ప్రణాళికను తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. ఉత్సవాల నిర్వహణకు చుట్టుపక్కల జిల్లాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది భక్తులు తరలివస్తారని, వారందరినీ దృష్టిలో పెట్టుకుని తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి అధికారి అమ్మవారి ఉత్సవాన్ని త వ్యక్తిగతమైన కార్యక్రమంగా భావించాలని, సామాన్య భక్తుల సంతృప్తి లక్ష్యంగా ఏర్పాట్లు ఉండాలని మంత్రి కోరారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ ఈ ఏడాది కూడా ఇంతకుముందు కంటి వైభవంగా పైడితల్లి అమ్మవారి ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కోరారు. అమ్మవారి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే ఆలయం తూర్పువైపు షాపులను తొలగించడ జరిగిందని, ఉత్సవాలకు ముందు పశ్చిమవైపు కూడా తొలగిస్తామని చెప్పారు. గత ఏడాది సిరిమానోత్సవం కొద్దిగా ఆలస్యం అయ్యిందని, ఈ సారి అది కూడా జరగకుండా ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సిరిమానోత్సవం అనంతరం కోట వద్ద పులివేషాలపోటీ, రాజీవ్ స్టేడియంలో బాణాసంచా కాల్చడం జరుగుతుందని చెప్పారు. విఐపిల తాకిడి కారణంగా సామాన్య భక్తులు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. వీలైనంత వరకు సోమవారం నాటికి విఐపిల దర్శనాలు పూర్తి చేసుకుంటే, మంగళవారం నాడు ఇబ్బందులు ఉండవన్నారు. విఐపిలతో పాటు పెద్ద సంఖ్యలో వారి అనుచరులు ఆలయంలోకి ప్రవేశిస్తుండటంవల్ల భక్తుల దర్శనాలకు ఇబ్బంది కలుగుతోందని, దీనిని నియంత్రించాలని సూచించారు. ఈ ఏడాది కూడా విఐపి పాస్‌లను రద్దు చేయాలని, సామాన్య భక్తులు దర్శనానికి ఇబ్బంది పడకుండా చూడాలని కోలగట్ల కోరారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ విఐపిల దర్శనాల సమయంలో కూడా సామాన్య భక్తుల దర్శనాలు కొనసాగేలా చూడాలని కోరారు. దీనివల్ల సాధారణ భక్తులకు ఎటువంటి ఇబ్బంది వాటిల్లదని అన్నారు. సిరిమానును తీసుకొచ్చి, సిద్దం చేసి ప్రక్రియలో అన్నిశాఖల మధ్య సమన్వయం ఉండాలని, జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశం అనంతరం మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ ఉత్సవ ఏర్పాట్లను వివరించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపిక, ఎమ్మెల్యే ఇందుకూరి రఘురాజు, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయా యాదవ్, డిఆర్ఒ ఎస్.డి అనిత, పైడితల్లి అమ్మవారి ఆలయ ఈఓ సుధారాణి, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర బైకు యాత్ర

పార్వతీపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకే, ఈ నెల 20 నుంచి 29 వరకు జరిగే ఉత్తరాంధ్ర బైకు యాత్ర జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు అన్నారు. మంగళవారం ఎల్ఐసి, యూనియన్ బ్యాంకు తదితర చోట్ల స్టీల్‌ప్లాంట్నుఉ రక్షించుకోవడానికి గాను సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ నెల 24,25 తేదీన జరిగే బైకుయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉక్కు కర్మాగారం పై అనుసరిస్తున్న వైఖరిని వాడవాడలా ప్రజలకు తెలియజేసేందుకు సిద్దమవుతుందని అన్నారు. ఇలాంటి సందర్భంగలో తెలుగు రాష్ట్రాల ప్రజలు ముఖ్యమంత్రి ఉత్తరాంధ్ర వాసులు స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఇప్పటికే గట్టిగా నిలబడుతూ ఉక్కు కార్మికులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని, ఈ క్రమంలో ఉక్కు ఉద్యమం ఉద్రితిని పెంచేందుకు ఈ నెల 20వ తేదీ నుంచి 29 తేదీవరకు బైకు యాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ ప్రాంతంలో ఉపాధికి ఉపయోగపడే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ని అమ్మకానికి బీజేపీ పెడితే వామపక్షాలు తప్ప ఏ పార్టీలు పోరాడలేదని, వామపక్ష పార్టీలు గత 900 రోజులుకి పైగా పోరాటం జరుపుతోందన్నారు. కాబట్టి పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో ఈ నెల 24,25 తేదీల్లో జరిగే బైకుయాత్రను జయప్రదం చేయాలని, ప్లాంట్ నిర్వాహకు ఐదు వేల కోట్లు రూపాయలు నిధులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ పార్వతీపురం మన్యం జిల్లా నాయకులు యమ్మల మన్మధరావు, గొర్లి వెంకటరమణ, బి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాబుతోనే నేను కరత్రం ఆవిష్కరించిన నాగార్జున

గరివిడి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా సంక్షేమమే శ్వాసగా నిరంతరం పని చేసిన చంద్రబాబునాయుడుపై అక్రమ కేసు పెట్టి వైకాపా నేత, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అరెస్టు చేయించారని జిల్లా దేశం పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆరోపించారు. తెలుగుదేశం వాణిజ్య విభాగం రూపొందించిన బాబుతో నేను అన్న కరపత్రికను ఆవిష్కరించిన కిమిడి వైకాపా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మన బిడ్డలకు ఉద్యోగాలు కల్పించడం నేరమా అని ఆయన ప్రశ్నించారు. స్కిల్ డెవలప్‌మెంటులో అక్రమాలంటూ రెండేళ్ళ విచారణ చేసిన సిఐడి ఒక్కరూపాయి దారి మళ్ళినట్లు నిరూపించలేక పోయిందన్నారు. అంతకు ముందు రిలే నిరాహారదీక్ష శిబిరంలో ఎంతమంది తెలుగుదేశం మహిళా విభాగం ప్రతినిధులు దీక్ష చేపట్టారు. దీక్ష శిబిరంలో మహిళలతో కొద్ది సేపు దీక్షలో పాల్గొన్నారు. బాబుతోనే నేను కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో సుంకరి రమేష్, జి.శ్రీనివాసరావు, మహంతి రమణమూర్తి, వెంపడాపు రమణమూర్తి, పొట్నూరి త్రినాధరావు, సుకరి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టు కార్డు ద్వారా నిరసన



గజపతినగరం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

చంద్రబాబు అక్రమ నిరసనలో భాగంగా తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు మంగళవారం పోస్టు కార్డు ద్వారా నిరసన కార్యక్రమం చేపట్టారు. రాజమండ్రి కేంద్ర కారాగారం కార్యాలయానికి తమ నిరసన తెలియజేస్తూ పోస్టు కార్డులు పోస్ట్ చేశారు. అలాగే వినాయక చవితి సందర్భంగా తమ అధినేత చంద్రబాబుకు విఘ్నాలు తొలగించాలని వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర దేశవాప్యప్తంగా అన్ని వర్గాలు చంద్రబాబు అరెస్టును ఖండిస్తున్నామన్నారు. ఐటి ఉద్యోగులు బెంగుళూరు, హైదరాబాద్‌లలో నిరసన తెలియజేయడం చూస్తుంటే చంద్రబాబు ఐటి రంగానికి ఆనాడు చేసిన మేలు ఏ విధంగా ఉపయోగపడింది అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు రుంకాన అరుణ, లంక చిన్ననాయుడు, లంక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## హడలెత్తిస్తునన మెంటాడ రోడ్డు కురుకుపోయిన లారీ

గజపతినగరం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



కొన్ని నెలల క్రితం ఈ రోడ్డుపై ప్రయాణం హాయిగా ఉండేది ప్రస్తుతం ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనచోదకులు హడలెత్తిపోతున్నారు. గజపతినగరం నుంచి ఆంద్ర వరకు వెళ్ళే ఈ ఆర్.అండ్.బి రహదారి ఎంతో చక్కగా ఉండేది. ఎన్నో గ్రామాలకు ప్రదాన రహదారిగా పిలవబడే ఈ మెంటాడ రోడ్డు పరిస్త్ఇ ప్రస్తుతం అధ్వాన్నంగా తయారైంది. ఈ రోడ్డు ఈ దుస్థితికి ప్రదాన కారణం ఏమిటంటే మెంటాడ మీదుగా నిర్మిస్తున్న గ్రీనన్ ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణ పనులకు వివిధ సామాగ్రిని తీసుకెళ్ళే బారీ, అతి భారీ వాహనాలు రెండు, మూడు నెలలుగా నిత్యం ఈ రోడ్డుపై వెళ్లడంతో రోడ్డు ఒక్కసారిగా కృంగి పోతుంది. రోడ్డు బీటలు వారి తారు పెచ్చులుగా పైడి లేచి గుంతలుగా ఏర్పడింది గజపతినగరం హైవే నుంచి రైల్వే గేటు మధ్యలో రెండు అతిపెద్ద గుంతలు ప్రమాదకరంగా మారాయి. గ్రీన్‌ఫీల్డ్‌హైవేకి సామాగ్రి తీసుకెళుతున్న ఓ లారీ గ్రోమోర్ సమీపంలో గుంతలో కురుకుపోయింది. మధ్యాహ్నం 12 గటల ప్రాంతం నుంచి ఈ లారీ గుంతలో అలాగే ఉండటంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. అయితే సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో విషయం తెలుసుకున్న ఎస్.ఐ సి.హెచ్ గంగరాజు అక్కడికి చేరుకుని గుంతల పూడి వేతకు యుద్ద ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. దీంతో ఓ గంట తరువాత లారీల రాకపోకలకు అంతరాయం తొలగింది. ఈ రోడ్డు మెంటాడకు వెళ్ళే దారి పొడువున గుంతల మయం కావడంతో ప్రయాణానికి తీరవ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి, వారి వాహనాల రాకపోకలు నిలిపివేయాలని వాహన చోదకులు, గజపతినగరం, పురిటిపెంట ప్రజలు కోరుతున్నారు.

## జగన్ నిరుంకుశ పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



జగన్ నిరంకుశ పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందామని ప్రజలకు జనసేన నాయకుడు గురాన అయ్యలు పిలుపునిచ్చారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ నాయకులతో కలిసి విజయనగరం అన్ని వార్డుల్లో, గ్రామాల్లో చేపట్టిన నిరసన దీక్షలకు జనసేన తరపున తన సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు వైసిపి ప్రతీకార చర్యకు నిదర్శనమన్నారు. రాజ్యాంగాన్ని చట్టాలను ఉల్లంఘించే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పూర్తిగా అవినీతి బురదలో కూరుకుపోయారని ఆయన మిగతా అందరిపైన బురదజల్లుతున్నారని పేర్కొన్నారు. జగన్ వికృత చేష్టలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు. అవినీతి మరకలేని పవన్‌కల్యాన్‌పై నోటికి వచ్చినట్లు మాట్లాడితే తరిమి తరిమి కొడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. రాష్ట్ర ప్రజానీకానికి సొంత డబ్బు వెచ్చించి సేవ చేస్తున్న నాయకుడు ఒకే ఒక్కరు పవన్ కల్యాణ్ మాత్రమేనని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశ పెట్టాలన్న నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. ఈ బిల్లు చట్టసభల్లోను ఆమోదం పొందితే ఖచ్చితంగా రాజకీయంగా మహిళ సాధకారత సాధ్యమవుతుందన్నారు. విజయనగరం నియోజకవర్గం మహిళా ప్రజాప్రతినిధులకు కనీసం గౌరవం ఇవ్వకపోవడం సిగ్గు చేటన్నారు. కార్పొరేషన్‌లో బీసీ మేయర్‌కు ఇస్తున్న విలువ ఏమిటో ప్రజలందరూ గమనించాలని అయ్యలు పిలుపునిచ్చారు. అలాగే వైద్య కళాశాల ప్రారంభోత్సవ శిలాఫలకంపై స్థానిక టీడీపీ మహిళ కార్పొరేటర్ పేరు లేకపోవడం శోచనీయమన్నారు. విజయనగరం పట్టణంలో రోడ్డు విస్తరణకు న్యాయపరమైన చిక్కులు తొలగిపోయినా రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయకపోవడం దారుణమన్నారు. పైడిమాంబ జాతరకు రోడ్డు మరమ్మతులకు మున్సిపల్ కార్పొరేషన్ నుంచి నిధులు కేటాయించి తూతూ మంత్రంగా పనులు చేపట్టి దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వైకాపాపాలకుల మాటలకు చేతలకు పొంతన ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో డి.రామచంద్రరాజు, కాటం అశ్విని, మాత గాయత్రి, లక్ష్మీజ్యోతి, చక్రవర్తి, ఎల్.రవితేజ, పిడుగు సతీష్, రవీంద్ర, నారాయణరాజు, అడబాల వెంకటేష్, ఎం.పవన్‌కుమార్, వజ్రపు నవీన్‌కుమార్, పృద్వీబార్గవ్, అబిలాష్, సయ్యద్ బోకారీ, సాయి, దుర్గారావు, సురేష్, హేమంత్‌కుమార్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ రిజర్వేషన్ బిల్లు పట్ల జడ్పీఛైర్మన్ హర్షం

విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వివిధ కార్పొరేషన్ పదవులలో, సంస్థాగత పదవుల్లో మహిళలకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం నేడు దేశానికి ఆదర్శవంతంగా నిలిచిందని విజయగరం జిల్లా వైఎసా ్రర్‌పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) తెలిపారు. నేడు పార్లమెంటులో ప్రదానమంత్రి నరేంద్రమోడీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రవేశ పెట్టిన బిల్లు ఆమోదం పొందే నేపథ్యంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, మహిళా సాధికారకతకు ఎంతో కృషి చేస్తూ సంక్షేమ పథకాల్లో మహిళలకే పెద్దపీట వేసిన సీఎం జగనో ్మహన్‌రెడ్డి దన్యవాదాలు తెలిపారు.

## బొజ్జ గణపయ్యకు వాడవాడలా పూజలు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



వినాయక చవితి సందర్భంగా బొజ్జ గణపయ్యకు వాడవాడలా పూజలు నిర్వహించారు. ఈ ఏడాది గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాల మండపాల ఎఫెక్ట్ వినాయకచవితిపై పడడంతో ఎక్కడా భారీ మండపాల నిర్వహణ జరగలేదు. అన్ని చోట్ల చిన్నారులు వినాయక మండపాలను ఏర్పాటు చేశారు. పోలీసుల ఆంక్షల నేపథ్యంలో పెద్దఎత్తున వినాయక మండపాల నిర్వహణ చేపట్టలేదు. ఈ ఏడాది వినాయక ఉత్సవాల్లో వివిధ ఆకృతులు లేకుండా గణేశున్ని గణేషుడుగానే అర్చించడం విశేషం. ఎంపీపేటలో వెంకటేశ్వరస్వామి అవతారంలో వినాయకుడు, మరో భారీ వినాయకుడు ఆకట్టుకుంది. తేలుకుంచిలో రథంపై వినాయక విగ్రహం ఆకట్టుకుంది. తేలుకుంచిలో నిర్వహించిన డ్యాన్స్ పోటీల్లో నెలవంకకు చెందిన గ్రూపు మొదటి బహుమతి గెల్చుకుంది. తెలుగుదేశం పార్టీ రిలేనిరాహారదీక్ష శిబిరంలో కూడా వినాయక మండపం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించడం విశేషం. రత్తకన్న తోటవీధిలో అర్ధ విష్ణేశ్వర మహాగణపతి విగ్రహం ఆకట్టుకుంది.

## ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంఎల్ఓ సిహెచ్.సాయి సందీప్‌రెడ్డి కోరారు. రత్తకన్న సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్షపై సమావేశం నిర్వహించారు. ఈ నెల 30 నుంచి 45 రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ క్యాంపులు ఉంటాయని అన్నారు. ఆరోగ్యశ్రీలో 3257 చికిత్సలు కోసం వివరించి నేరుగా ఇంటి వద్దకే వెళ్లి వైద్య సేవలు అందేలా చూడాలని చెప్పారు. వలంటీరు, ఎఎన్ఎం, సహాచట ఆరోగ్య సమస్యలు తెలుసుకుని ర్యాపిడ్ టెస్ట్‌లు నిర్వహించాలని చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ కూడా శిబిరాలకు హాజరవుతారని మందులు కూడా అందజేస్తారని చెప్పారు. కౌన్సిలర్లు తాడి ఆదిరెడ్డి, చిడిపోతు జగన్, జెసిఎస్ కన్వీనర్ సాలిన ఢిల్లీ, సచివాలయం సిబ్బంది సునీత, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లుపడలో పిడుగుపాటు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



బెల్లుపడ ఈదుపురం రోడ్డులో పిడుగుపాటు సంభవించింది. ఉప్పాడ మోహనరావు అనే ఇంటి మేడపై పిడుగుపాటు సంభవించడంతో ఇంటిలో ఉన్న టివి, ఫ్రిజ్, ఇన్వెర్టర్, ఇతర విద్యుత్ పరికరాలు దగ్ధమయ్యాయి. ఇంటి బయట ఉన్న బైక్‌లు కూడా పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఎవరికి ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదు. మధ్యాహ్నం సమయంలో సుమారు గంట పాటు ఉరుములు, పిడుగులతో దద్దరిల్లిపోయింది. బెల్లుపడ విఆర్వో చాముండేశ్వరి సంఘటన స్థలాని న్ని పరిశీలించి తహశీల్దార్‌ఉ నివేదిక అందజేశారు.

## మిస్డ్ కాల్ ఇచ్చి చంద్రబాబుకు మద్దతుగా నిలవండి

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా 9261292612 నెంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చి సంఘీభావం తెలపాలని జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆశి లీలారాణి అన్నారు. బాబుతో నేను రిలే నిరాహారదీక్ష 7వ రోజులో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు ఇచ్చి మిస్డ్‌కాల్ ఇచ్చి మద్దతు పలకాలని కోరారు. 6వ రోజు శిబిరంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆధ్వర్యంలో బలరాంపురం కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు. వినాయక చవితి పూజలు నిర్వహించారు. 7వ రోజు శిబిరం మధ్యాహ్నంతో ముగించి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. దీక్షలో లోపింటి పద్మనాభం, కాళ్ల జయదేవ్, పుల్లట రాజు, సాలిన జగదీష్, జన్నెల సంతోష్‌యాదవ్, దక్కత విస్సు, అన్నపూర్ణ, మేరుగు నారాయణ, బుద్దాల అప్పారావు, సీపాన వెంకటరమణ, పురుషోత్తం, సాడి సహదేవరెడ్డి, బోర ప్రసాద్, సాడి ఢిల్లీ, తదితరులు పాల్గొన్నారు.

## జనాదరణ ఓర్వలేక తప్పుడు కేసులు

### టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు కూన

ఆమదాలవలస, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



రాష్ట్రంలో నాలుగేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలను మోసం చేస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి భయాందోళనకు గురి చేస్తున్నారని జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయం ఎదుట చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా నియోజకవర్గంలో ఉన్న మహిళలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఐటీవల ప్రజల సమస్యలు తెలుసుకొనేందుకు నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రకు జనాదరణ చూడలేక వైసీపీలో వణుకు పుట్టిందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కి అరెస్ట్‌లతో ముఖ్యమంత్రి జగన్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్న వైకాపాకు 2024లో ఎన్నికలే చివరి ఎన్నికలని అన్నారు. వైకాపా ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు చేసినా అంతిమంగా ధర్మమే గెలుస్తుందన్నారు. జైలులో కుటుంబ సభ్యులను ములాఖత్‌కు వైకాపా ప్రభుత్వం అడ్డంకులు సృష్టించడం దారుణమన్నారు. చంద్రబాబునాయుడుకు ప్రజా మద్దతు మెండుగా ఉందని కడిగిన ముత్యంలా కేసు నుంచి బయటకు వస్తారని అన్నారు. సుమారు వెయ్యి మంది మహిళలు నిరసన కార్యక్రమంలో కూర్చున్నారు. వీరికి నియోజకవర్గం జనసేన అధ్యక్షులు పేడాడ రామ్మోహనరావు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, కూన ప్రమీల, కూన సుధా, తమ్మినేని గీత, సుజాత, చంద్రశేఖర్, ఎన్ని శ్రీదేవి, బోయిన సునీత, కింజరాపు సుప్రియ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, మెండ దాసునాయుడు, మాదరపు వెంకటేష్, అన్నెపు భాస్కరరావు, గొండు రమణమూర్తి, వావర విజయలక్ష్మి,గుడ్ల రాజ్యలక్ష్మి, కూన అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురంకు సమస్యలు తెలిపిన గ్రామస్తులు

పాతపట్నం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



పాతపట్నం మండలం కొదూరు పంచాయతీ సూర్యనారాయణపురం గ్రామంలో ఉన్న రహదారి, నిరుద్యోగ యువతకు ఉపాధి సమస్యలను పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావుకు సూర్యనారాయణపురం గ్రామస్తులు తెలిపారు.

## ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

పాతపట్నం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



పాతపట్నంలో గల శ్రీనీలమణి దుర్గా అమ్మవారి దర్శనం కోసం బాబు కోసం మేము సైతం రిలే నిరాహారదీక్ష శిబిరం నుంచి సిఎం డౌన్ డౌన్, సైకో సిఎం గద్దె దిగాలి అంటూ నినాదాలతో ర్యాలీగా వెళ్తున్న పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి, సతీమణి, కొత్తూరు మాజీ జెడ్పీటీసీ కలమట ఇందిరమ్మ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ సతీమణి కలమట మాధురి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో బయలుదేరిన మహిళలను పోలీసులు అడ్డుకున్నారు.

## నేడు సంతబొమ్మాళి మండల సమావేశం

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రేమలీల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన బుధవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ సమావేశమందిరంలో జరుగనున్న సమావేశానికి సభ్యులు హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు. అలాగే మండలస్థాయి అధికారులంతా విధిగా పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఎంపీడీఓ సూచించారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు ఈ సమావేశానికి సభ్యులు కానివారు వస్తే అనుమతించబడదని ఎంపీడీఓ పేర్కొన్నారు.

## టీడీపీ పాదయాత్రకు మద్దతు పలికిన జనసేన నాయకులు

ఆమదాలవలస, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ ఖండిస్తూ మంగళవారం మిల్ జంక్షన్ నుంచి అరసవిల్లి దేవస్థానం వరకు పాదయాత్ర చేపట్టిన శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ ఇన్‌చార్జ్ కూన రవికుమార్ పిలుపు మేరకు జనసేన పార్టీ జిల్లా నాయకులు పేడాడ రామ్మోహన్‌రావు, గేదెల చైతన్య, భూపతి అర్జున్, గురుప్రసాద్, దున్నాన చిరంజీవి, యాబ రాజు, గోవింద్, సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పైడి మురళీమోహన్, ఆమదాలవలస నాయకులు కొంచాడ సూర్య, పైడి ధనుంజయ, వీరఘట్టపు బాలమురళి, తోట అప్పలరాజు, మురపాక రాజశేఖర్, గంగు కోటేష్, సాయి, శ్రీనివాస్, కరుణాసాగర్, పవన్, రాంబాబు, కోటేష్ పాల్గొన్నారు.

## జెటిఆర్ యువసేన పరామర్శ

మందస, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



సుమ్మాదేవి గ్రామంలో ప్రముఖ సామాజిక విద్యావేత్త, గ్రూప్ 1 విశ్రాంత అధికారి జుత్తు తాతారావు, ముఖ్య అనుచరులు రెయ్య భాస్కరరావు తండ్రి సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో రెయ్య అప్పలస్వామి (84) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న జెటిఆర్ యువసేన భాస్కరరావు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. విషయం తెలుసుకున్న తాతారావు హైదరాబాద్ నుంచి ఫోనులో భాస్కరరావు కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జెటిఆర్ యువసేన సభ్యులు నాగ మరియు మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

## పలు గణపతి మండపాలను సందర్శించిన మామిడి

కొత్తూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



కొత్తూరు పురవీధుల్లోని పలు గణపతి మండపాలను ఆంధ్రప్రదేశ్ తూర్పుకాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ సందర్శించినట్లు కొత్తూరు మండల మామిడి వర్గీయులు స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన వరసిద్ధి వినాయక నవరాత్రులలో భాగంగా వివిధ వినాయక మండపాలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారని ఆంధ్రప్రదేశ రాష్ట్ర తూర్పుకాపు కార్పోరేషన చైర్మన్ మామిడి శ్రీకాంత్ వర్గీయులు తెలియజేశారు. అనంతరం మామిడి తన వర్గం ప్రతినిధులతో పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని నేతలకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసినట్లు తెలిసింది. కార్యక్రమంలో మామిడి శ్రీకాంత్ వెంట హిరమండలం ఎఎంసి మాజీ అధ్యక్ష ప్రతినిధి ప్రముఖ వైకాపా గోగుల వరప్రసాదరావునాయుడు, పిన్నింటి రామారావునాయుడు, యడ్ల గోవిందరావు, కొత్తూరు పిఏసిఎస్ డైరెక్టర్ కుంచాల నూకరాజు, జిడ్డు రామకృష్ణ, లోతుగెడ్డ జనార్ధన్, కోడూరు జగదీశ్వరరావు,పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాతల జెడ్పీహెచ్‌లో విద్యార్థులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం

కొత్తూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మాతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ ఆప్తాలమిక్ వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా కంటి తనిఖీలు జరిగాయి. ఈ మేరకు మాతల జెడ్పీహెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వి.రమణ నేతృత్వంలో 156 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు చేపట్టినట్లు ప్రముఖ ఆప్తాలమిక్ వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య తెలిపారు. వీరిలో 9 మంది విద్యార్థులకు దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించామని వారికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా త్వరలో కళ్లద్దాలు పంపిణీ చేస్తామన్నారు. అలాగే 27 మంది విద్యార్థులకు సాధారణ కంటి జబ్బులు ఉన్నట్లు తనిఖీల్లో తేలిందన్నారు. వీరికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. అంతకంటే ముందు ఆప్తాలమిక్ వైద్యాధికారి డాక్టర్ ఇప్పిలి జానకిరామయ్య మాట్లాడుతూ విద్యార్థి దశలో కంటికి తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు అవగాహన చేయడంతో పాటు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఇప్పిలి జానకిరామయ్య, పాఠశాల సిబ్బంది, మురళిమాస్టారు, శంకరరావు మాస్టారు, పీఈటీ కృష్ణారావు మాస్టార్లతో పాటు ఆరోగ్య సిబ్బంది ఎంఎల్‌హెచ్‌పి కాంచన, ఎఎన్ఎం సరస్వతి, ఆశా కార్యకర్త, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## 400 రోజులు పూర్తి చేసుకున్న అభయం ఫుడ్ బ్యాంక్

టెక్కలి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



టెక్కలిలో అభాగ్యుల ఆకలి తీర్చడం కొరకు అభయం యువజన సేవా సంఘం వాళ్లు స్థాపించిన అభయం ఫుడ్ బ్యాంక్ మంగళవారం నాటికి 400 రోజులు పూర్తి చేసుకుంది.ఈ ఫుడ్ బ్యాంక్ నందు ప్రతిరోజు మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో సుమారు 50 నుంచి 60 మంది అన్నార్తులకు ఆకలి తీరుస్తూ ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ సందర్భంగా అభయం యువజన సేవా సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని దానాల్లో కంటే అన్నదానం గొప్పదని, టెక్కలిలో చాలా మంది అన్నదాతలు సామాజిక స్పృహతో ముందుకు రావడం వల్లే ఈ ఫుడ్ బ్యాంక్ నిర్విరామంగా కొనసాగుతుందన్నారు. తమ ఇంటిలో జరిగే పుట్టినరోజులు, పెళ్లిరోజు సమయాల్లో అన్నదానం చేయడానికి ముందుకు వస్తున్న అన్నదాతలకు అభయం యువజన సేవా సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నారు. ఎవరైనా అన్నదాతలు మీ పేరున అన్నదానం చేయాలనుకుంటే 9441116108 నెంబరుకు కాల్ చేసి మీ వివరాలు తెలియజేయవలెను. ఈ కార్యక్రమంలో అభయం సేవా సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు, సంఘ సభ్యులు ఎన్.సింహాచలం, రాజేష్‌పట్నాయక్, జలుమూరు శశిభూషణ్, ఎం.లక్ష్మీనారాయణ, అన్నదాత గొలుసు ప్రసాద్ పాల్గొన్నారు.

## నదిలో పడి యువకుడు మృతి

ఆమదాలవలస, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



మున్సిపాలిటీలో రెండవ వార్డు కృష్ణాపురం గ్రామానికి చెందిన కూన ప్రవీణ్‌కుమార్ (15) వంశధార నదిలో పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే కూన ప్రవీణ్ తన తల్లి ఉషారాణితో కలిసి కళింగపట్నం బీచ్‌కి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ప్రవీణ్ కాలకృత్యాలు తీర్చుకుని కాలువలో కడుక్కోవడానికి వెళ్లాడు. కాలువలో జారిపడి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని దొరకక గాలింపు చర్యలు చేపడుతున్నారు. ప్రవీణ్ వంజంగి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. తండ్రి ప్రసాదరావు ఇటీవల మృతి చెందాడు. ప్రవీణ్‌కు ఒక అన్న ఉన్నాడు. ఉషారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రవీణ్ వంశధారనదిలో మునిగి పోవడంతో కృష్ణాపురం గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి.

## కక్ష సాధింపుతోనే చంద్రబాబు అరెస్ట్

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కక్ష సాధింపుతోనే అక్రమంగా అరెస్ట్ చేశారని టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు మరియు హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ పూజారి శైలజా సత్యన్నారాయణ అన్నారు. ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహారదీక్షలు చేపడుతున్నారు. దాంట్లో భాగంగా మంగళవారం మహిళలు నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబునాయుడును నిర్దోషిగా విడుదల చేసినంత వరకు నిరాహారదీక్షలు శాంతియుతంగా కొనసాగుతాయన్నారు. ఒక్క ఆంధ్రాలోనే కాక దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న తెలుగు ప్రజలు, విదేశాల్లో ఉన్న తెలుగువారు చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను ఖండిస్తున్నారన్నారు. రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని సంఘీభావాలు తెలుపుతున్నారని ఆమె అన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వేలాది మంది నిరుద్యోగులు శిక్షణ పొంది ఉద్యోగాల్లో స్థిరపడ్డారని చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను వారంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నారన్నారు. అనంతరం దీక్షా శిబిరం ముందు మానవహారం ఏర్పాటు చేశారు. పలు నినాదాలు చేశారు. మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాల్లో టీడీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రతినిధి వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, టెక్కలి మాజీ ఎంపీపీ మట్ట సుందరమ్మ, దేవాది సింహాద్రి, వాన లక్ష్మి, బెండి అన్నపూర్ణ, మాజీ ఎంపీటీసీ మక్క లక్ష్మణరావు, కోరాడ పెదగోవింద, రాంకుమార్, చిన గోవింద, తంగుడు సునీల్, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## వరసిద్ధి వినాయకున్ని దర్శించుకున్న బోయిన సోదరులు

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



మేజర్‌పంచాయతీ కోటబొమ్మాళిలోని వైశ్యులవీధి శ్రీరామ మందిరంలో వినాయకున్ని సోమవారం బోయిన సోదరులు దర్శించుకున్నారు. ఈ మేరకు బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్‌ల దర్శన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా గణేష్ ఉత్సవాలు

బూర్జ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



వినాయకచవితి సందర్భంగా మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటిలో గణేష్ ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా యువత, పిల్లలు వీటిపై ప్రత్యేక దృష్టి సారించి వీధివీధికి గ్రామంలో వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. పురోహితులు వేద పండితులు మంత్రోశ్చరణతో అత్యంత వైభవంగా ఈ వేడుకలను నిర్వహించారు. వినాయక పండగ తొలి పండుగ కావడం వలన హిందూ సాంప్రదాయం ప్రకారం అనేక మంది భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కొన్ని గ్రామాల్లో ఒకరిని మించి ఒకరు విగ్రహం పెద్దదిగా ఉండాలని పోటాపోటీలతో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. భజనలతోపాటు అనేక గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.



# శ్రీకాకుళం వార్త

25 Glorious years

## ఇంటింటి కొళాయి పనులు వేగవంతం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి కొళాయి పనులు వేగవంతంగా జరిగి ఇంటింటికి త్రాగునీటిని అసెంబ్లీ ఎన్నికలు జరిగే లోపు త్రాగునీటిని ప్రజలకు అందించాలని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు డీఈఈ గవర మధుసూదన్, జేఈఈ ఎ.సాగర్‌లను ఆదేశించారు. మండలంలోని అవలంగి గ్రామం వద్ద మండలంలోని 39 గ్రామాలకు జలజీవన్ మిషన్ ద్వారా త్రాగునీటిని అందించే పనులకు గల మెటీరియల్‌ను ఎమ్మెల్యే శాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ హిరమండలం రిజర్వాయర్ నుంచి ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మంచి త్రాగునీరుని అందజేస్తున్నామని అన్నారు. పాతపట్నం నియోజకవర్గంలోని 5 మండలాలకు కూడా త్రాగునీరు అందజేయాలని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కోరడమైందని ఈ సందర్భంగా సిఎం జగనన్న నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఎన్నో ఏళ్ల త్రాగునీటి కల తీరిందని ఎమ్మెల్యే శాంతి అన్నారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ, వైస్ ఎంపీపీ ప్రతినిధి వంగపల్ల చిన్నారావు, మీసాల శంకరరావు, వెలమల బాలరాజు, సర్పంచ్ పి.పల్లవి, పి.మోహనరావు, పొట్నూరు సింహాచలం, టి.మురళీధర్, తదితర వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ ఇంజనీర్‌లు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్‌భవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

మందస, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



మండలంలో హరిపురం గ్రామంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో 21వ తేదీ గురువారం ఆయుష్మాన్ భవ కార్యక్రమం జరుగుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రకాష్‌వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు షుగర్, బిపి మరియు గర్భాశయ, వక్షోజ, నోటి క్యాన్సర్ మొదలగునవి స్కానింగ్ చేయబడుతుందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ సదావకాశాన్ని ఉద్దాన ప్రాంత ప్రజలతో పాటు హరిపురం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ప్రకాష్‌వర్మ తెలిపారు.

## అర్హత కలిగిన వారికి సంక్షేమ పథకాలు

జలుమూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని అంధవరం సచివాలయం పరిధిలో గంగన్నపేట, జోగులపేట గ్రామాల్లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా జరిగింది. గంగన్నపేటకు నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు, జోగులపేటకు సిఇసి సభ్యురాలు ధర్మాన పద్మప్రియ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. గంగన్నపేటలో సర్పంచ్ ప్రతినిధి రేగాన శ్యాం, జోగులపేటలో బోడా సోమేశ్వరరావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు, ధర్మాన పద్మప్రియ మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందరికీ అందుతున్నాయా లేదా అందలేదా అనే విషయాన్ని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఉన్న పలు సమస్యలను గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, పిఏసిఎస్ అధ్యక్షులు శ్యామలరావు, రాజప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, ధర్మాన జగన్, ఎంపీడీఓ ఎల్.వి.అప్పారావు, మండల ఇంజనీర్ శ్రీధర్, సర్పంచ్‌లు, ధర్మాన వెంకటరమణ, తాడేల త్రినాధరావు, వైసీపీ నాయకులు నడుపూరి గోవిందరావు, కొండయ్య సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్త లక్ష్మి పాల్గొన్నారు.

## నడగాంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు

జలుమూరు/నరసన్నపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



నరసన్నపేట మండలంలోని నడగాం గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభ నిర్విఘ్నం కురుమే దేవ సర్వ కార్యేసు సర్వదా అంటూ గణనాయకున్ని స్తుతిస్తూ సాంప్రదాయ బద్ధంగా ఆధ్యాత్మికత ఉట్టి పడేలా ఈ ఏడాది భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను నడగాం గ్రామంలో నిర్వహిస్తున్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంకాలం సమయాల్లో గణనాధుని మండపం వద్ద ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహిస్తున్నారు. గ్రామంలో మహిళలు, యువత పెద్దఎత్తున ఈ పూజల్లో పాల్గొంటున్నారని పూజారి గోవిందస్వామి, కమిటీ నిర్వాహకులు దొంపాక చిన్ని తెలిపారు. ఈ నవరాత్రి మహోత్సవ కార్యక్రమాల్లో పురజనులు అంతా పెద్దఎత్తున పాల్గొని వినాయకుని కృపకు పాత్రులు కావాలని నిర్వాహాక కమిటీ సభ్యులు, సర్పంచ్ ప్రతినిధి లుకలాపు రవికుమార్ పిలుపునిచ్చారు.

## అడుగడుగునా ఆదరణ... గడపగడపకులో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

వీరఘట్టం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



వీరఘట్టం మండలం వండువ సచివాయం పరిధిలో శృంగారాయపురం, పాపంపేట, వండువ, ఆడారు, డెప్పివలస, చెబియంవలస, గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శాసనసభ్యురాలు విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లకు ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. ఈ సందర్భంగా వారు గ్రామంలో వున్న ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు వున్న సమస్యలు గురించి, ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు గురించి ఆరా తీస్తూ గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు రకాల సమస్యలు గురించి అడిగి తెలుసుకుంటూ మందుకు సాగారు. ప్రభుత్వ అధికారులకు గ్రామాభివృద్ధి విషయంకు సంబంధించిన సమస్యలు పట్ల అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ్మోహన్‌రెడ్డి 2019లో జరిగిన ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని వారు వివరించారు. ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, ఎఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, వండువ సర్పంచ్ మిడతాన కళ్యాణి, నీలాం సత్యంనాయుడు, కర్రి లీలాప్రసాదరావు, ఆడారు సర్పంచ్ నీలాం సుధారాణి, పిఏసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు, పివిఆర్‌పురం, తూడి, దశుమంతపురం సర్పంచ్‌లు ఉదయాన జగన్మోహనరావు, కుద్దిగాన వెంకటరమణ, వావిలపల్లి ఉష, పిఏసిఎస్ డైరెక్టర్ భోగి మణి, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు, ప్రభుత్వ ఉన్నత అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా రైస్‌మిల్ అసోసియేషన్ ఎన్నిక.. అధ్యక్షునిగా వాసు హ్యాట్రిక్

శ్రీకాకుళం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



రైస్ మిల్లర్స్ అసోసియేషన్ శ్రీకాకుళం జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. అంపోలు వద్ద రైస్ మిల్లర్స్ భవనంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఎన్నికలకు అసోసియేషన్ శాశ్వత గౌరవ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, కింజరాపు ప్రసాద్‌లు పరిశీలకులుగా వ్యవహరించారు. గత ఏడాది ఉన్న కార్యవర్గాన్ని సభ్యులంతా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా రెడ్డి విజయశ్రీ వెంకటేశ్వరరావు (వాసు) హ్యాట్రిక్ విజయం సాధించారు. మొత్తం ఐదుసార్లు ఆయన జిల్లా రైస్‌మిల్లర్ అసోసియేషన్‌కు అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అసోసియేషన్‌కు ప్రస్తుతం ఆయన ప్రధాన కార్యదర్శిగా కూడా పని చేస్తున్నారు. మిగిలిన కార్యవర్గంలో కె.వి.గోపాల్ కార్యదర్శిగా, తాళాసు కృష్ణారావు కోశాధికారిగా, పాగోటి రాములు ఉపకోశాధికారిగా, లాడి రమేష్ పిఆర్వోగా ఎన్నికయ్యారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా ముద్దాడ సూర్యనారాయణ, అందవరపు ధనుంజయ్, శాసనపురి కుమారస్వామి, కర్రి రాంబాబు, టంకాల అర్జునబాబు ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా కోరాడ శంకరరావు, పిరియా విజయ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సిఎం అసోసియేషన్ శాశ్వత అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అభినందించారు. రైస్ మిల్లర్ల అభ్యున్నతికి, సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం ఎప్పటిలాగే సేవలు అందించాలని ఆయన అన్నారు. రానున్న రెండు నెలల్లో నూతన భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, బగ్గు లక్ష్మణరావు, తంగుడు నాగేశ్వరరావు, జోగిశెట్టి, జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




**BIG SAVINGS**

| WAGONR | ALTO K10 | S-PRESSO | DZIRE | SWIFT | CELERIO |
| --- | --- | --- | --- | --- | --- |
| ₹59 000* | ₹54 100* | ₹59 100* | ₹10 000* | ₹55 000* | ₹65 000* |

UPGRADE from 2 WHEELER to 4 WHEELER^

100%^ ON-ROAD FUNDING AVAILABLE

WAGONR ALTO K10 S-PRESSO BREZZA DZIRE SWIFT CELERIO

E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.

Black glass on the vehicle is due to lighting effect.

CONTACT YOUR NEAREST MARUTI SUZUKI DEALERS: NORTH ANDHRA: SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Applicable Terms and conditions available at Maruti Suzuki Arena authorized dealer. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 30th September 2023 or till stocks last. Offers applicable on selected models and selected cities. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purpose only. Offers shown above include Consumer Offer and Exchange Bonus. Prices mentioned are tentative and might vary basis applicable offers and registration cost. ^All loans and schemes are at the sole discretion of the Finance Partner.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.